your-quest-for-God-(Telugu).jpg - Gmail

cmyk

**57 భాషల్లో 30 లక్షల ప్రతులు ముద్రణలో వున్నాయి**



# దేవుని కొరకు నీ అన్వేషణ

డా. రిచర్డ్ ఎ. బెన్నెట్‌గారి జీవనం ఓ నగర ప్రణాళికునిగా ప్రారంభమైంది. రిచర్డ్ తన శిక్షణా సమయంలో జీవితాన్ని రూపాంతరం చెందించే రీతిలో దేవుని శక్తిని ఎదుర్కొన్నాడు. అటు తర్వాత అమెరికా దేశంలో బైబిల్‌పరమైన విద్యనభ్యసించడం కోసం అంతవరకు ఓ ఇంగ్లీషు కౌన్సిల్‌లో చేస్తున్న తన ఉద్యోగానికి రాజీనామా చేసాడు.

ఓ సామాన్యునిగా ప్రారంభించిన రిచర్డ్ బెన్నెట్ 1946 నుండి వాక్య నియమాలను ఆసక్తిగల శ్రోతలతో పంచుకుంటూ వచ్చాడు. ఆ 20 సంవత్సరాల కాలంలో ఐరోపా, ఆఫ్రికా, ఆసియా, మధ్య మరియు దక్షిణ అమెరికా దేశాలలో ట్రాన్స్ వరల్డ్ రేడియో, ఫార్ ఈస్ట్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌ల ద్వారా ఆయన స్వరం క్రమం తప్పక వినబడింది.

1958లో రిచర్డ్, డోరతీల వివాహమైనప్పటి నుండి వారిరువురు కలసి తమ దేవుణ్ణి సంతోషంగా సేవించారు. రిచర్డ్ పక్షంగా పరిచర్య చేస్తూనే డోరతీ తనంతట తానుగా ఎంతో ఘనమైన స్త్రీల పరిచర్య జరిగించింది.

ఈ మధ్యకాలంలోనే రిచర్డ్ డోరతీల కొన్నరెన్ను పరిచర్య మునుపెన్నడూ దర్శించని దేశాలకు, ప్రజలకు విస్తరించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలను వారు సందర్శించిన సమయంలో ఎంతో ఆధ్యాత్మిక ఆకలిదప్పులు కలిగియున్న స్థానిక జాతీయుల్ని కలుసుకోగలిగినందుకు వారెంతగానో ఆనందించారు. అయితే వారి ఆనందం ఎంతో కాలం నిలువలేదు. పేదరికం, ఆకలితో, సమస్తం పోగొట్టుకున్న స్థితిలో దయనీయంగా మారిన సాటి మనుష్యుల జీవితాలను చూచి దుఃఖించారు. ఆ ప్రజల పట్ల దేవుని ప్రేమ రిచర్డ్ డోరతీలను పురికొల్పి వారికోసం ఆత్మీయ, వస్తురూపక సహాయం అందించగలిగేలా చేసింది.

అయితే, కేవలం అభివృద్ధిచెందుతున్న దేశాలలో మాత్రమే కాకుండ పారిశ్రామిక దేశాలలో సహితం దేవునితో వ్యక్తిగత సంబంధము కలిగియుండాలన్న తృష్ణను తమ హృదయాలలో కలిగియున్న ప్రజలను కలిసికొని బెన్నెట్ కుటుంబం సంతోషించింది. ఎంతోమంది అలాంటి ప్రజలకు ఎన్నో ప్రశ్నలున్నాయి.

మరి జీవితంలో అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలకు నమ్మదగిన జవాబులున్నాయా? దేవుడే స్వయానా ఈ ప్రశ్నలకు జవాబులు దయచేసాడన్న నిశ్చయత రిచర్డ్ బెన్నెట్‌కుంది. అందుకే ఆయన దేవుని కొరకు నీ అన్వేషణ అనే పుస్తకాన్ని రాసాడు.

"20 సంవత్సరాలుగా నేను ప్రార్థించింది ఈ పుస్తకం కోసమే!"
జార్జ్ వర్వర్

Authentic

ISBN 81-7362-234-5
9 788173 622342 00250


Your Quest for God *(Telugu)*

cmyk

దేవుని కొరకు నీ అన్వేషణ

బెన్నెట్

# దేవుని కొరకు నీ అన్వేషణ



## రిచర్డ్ ఎ. బెన్నెట్

file:///Z|/CCIM/Books/Quest/India/Telugu/your-quest-for-God-(Telugu)_jpg%20-%20Gmail.htm[5/31/2012 10:25:23 AM]

# దేవుని కొరకు
# నీ అన్వేషణ

**Cross Currents International Ministries**

**www.ccim-media.com**

# దేవుని కొరకు
# నీ అన్వేషణ

రచయిత:
**రిచర్డ్ ఎ. బెన్నెట్**

అనువాదం:
సుభాషిని

Authentic™
HYDERABAD

***Devuni Koraku Nee Anveshana***

(Telugu)

Your Quest for God

by Richard A.Bennett

Copyright © 1985 by Cross Currents International Ministries
www.ccim-media.com

ISBN 978 -81 - 7362 - 234 -2

Revised second Telugu edition 2000
Four reprints 2002 - 2007 and 2011

Published, Printed and bound in India by
Authentic Media, Secunderabad 500 067
www.authenticindia.in

నా భార్య డారతి యొక్క ప్రోత్సాహము, ప్రేమ, త్యాగము
మరియు ప్రార్థనలు లేనిదే ఈ పుస్తకము వ్రాయబడి
యుండెడిది కాదు. పౌలు ఫీబి గురించి చెప్పిన విధముగా,
నేను కూడ  అలాగే ఈమెను గురించి చెప్పుచున్నాను.

# విషయ సూచిక

ముందు మాట 9
ఉపోద్ఘాతము 11

అధ్యాయము 1
వాస్తవముగా దేవుడు ఉన్నాడా? 17

అధ్యాయము 2
నీ ఆత్మీయ ఉపదేశకుడు నమ్మదగినవాడా? 27

అధ్యాయము 3
దేవుడు ఎలాంటి వాడై ఉన్నాడు? 43

అధ్యాయము 4
ప్రజలను నిజముగా విభజించునది ఏమిటి 55

అధ్యాయము 5
వాస్తవ సమస్య ఏమిటి? 71

అధ్యాయము 6
ఎందుచేత ప్రజలు బహుగా తప్పు దారిలో
నడిపింపబడుచున్నారు? 83

**అధ్యాయము 7**
దేవుడు నిజముగా నన్ను ప్రేమించుచున్నాడా? 97

**అధ్యాయము 8**
నేను జీవమును ఎక్కడ కనుగొనగలను? 125

**అధ్యాయము 9**
ఏ విధముగా నేను దేవుని కుటుంబ
భాగస్తునిగా అవుదును? 141

**అధ్యాయము 10**
తర్వాత ఏమిటి? 153

**నా విశ్వాస తీర్మాన ఒప్పందము** 165

# ముందు మాట

ఈ పుస్తకము "దేవుని కొరకు నీ అన్వేషణ" ను నేను రెండు కారణముల వలన హృదయ పూర్వకముగా సిఫారసు చేయుచున్నాను. మొదటగా, రచయిత నాకు తెలుసు! విశ్వాసములో అతడు నాకు ఒక కుమారుడు మరియు నా పిల్లలు సత్యములో నడచుచున్నారు అని వినుట కంటె వేరొక గొప్ప సంతోషము లేదు (3 యోహాను 4).

రెండవ కారణము ముఖ్య ఉద్దేశమైయున్నది. డా. రిచర్డ్ బెన్నెట్ గారు దేవునితో మానవుని సహవాసస్పష్టతను, సంక్షిప్తమును మరియు ఒప్పించుట అను మహనీయమైన పనిని మంత్రబద్ధముగా వ్రాసెను.

పరిశుద్ధ గంథము మనకు తెలియజేయునది ఏమనగా దేవుడు నిత్యత్వమును మానవుల హృదయములలో ఏర్పాటు చేసెను... ( ప్రసంగి 3:11). ఎందుకంటె మానవుడు నిత్యత్వము కొరకు సృష్టించబడినాడు. కనుక కాలము యొక్క విషయములు సంపూర్తిగా మరియు శాశ్వతముగా ఎప్పటికీ సంతృప్తి పరచలేవు. దేవుడు మాత్రమే నింపగల అంతములేని శూన్యత ఉన్నది. అగస్టీన్ సన్యాసి దానిని సంపూర్ణముగా ప్రకటించి చెప్పెను, "ఓ! దేవా, నీవు మమ్ములను నీ కోసము చేసినావు మరియు మా ప్రాణములు నీలో విశ్రాంతి పొందు వరకు నెమ్మది లేక ఉన్నవి". శాశ్వతమైన దేవునితో సజీవమైన మరియు వ్యక్తిగత సహవాసములో విశ్రాంతిని కనుగొనే వరకు ఈ పుస్తకము ఆ అన్వేషణను వెంబడించుటకు మనకు సహాయము చేయును.

దేవుని మహిమను మరియు తమ శాశ్వత క్షేమమును విశదపరచే వర్తమానమును అనుసరించుటకు మరియు లక్ష్యపెట్టుటకు ఈ పుటలను చదువుదురని నా మనఃపూర్వకమైన ప్రార్థన.

డా. స్టీపెన్ ఎఫ్. ఓల్ఫోర్డ్
మెంఫీస్, టెన్నెస్సీ.

# ఉపోద్ఘాతము

మా జీవితపు విస్తారమైన ప్రయాణములలో నా భార్య డారతి మరియు నేను జీవితపు బహిరంగ దారిలో మరియు చిన్న సందుత్రోవలలో చాల మంది స్నేహితులను కలిసాము. వారు అనేక భిన్న సంస్కృతిక, ఆర్థిక పరిస్థితులు మరియు విద్యారంగపు హెచ్చు తగ్గులు ఉన్నవారు.

మేము ఈ వ్యక్తులను తలంచని విధముగా కలవడమైనదని మేము నమ్ముట లేదు. మీ చేతులలోని ఈ చిన్న పుస్తకము కూడ అనుకొనని రీతిగా ఉన్నదని మేము విశ్వసించుటలేదు.

బహు సంవత్సరాలుగా, అనేకులైన మా స్నేహితుల సంభాషణ చాల ప్రధానముగా దేవుని కొరకు మా అన్వేషణ చుట్టు కేంద్రీ కృతమైనది. మేము కలసి పంచుకున్న కొన్ని అభిప్రాయములు ఈ పుస్తకములో పొందుపరచడమైనది.

మొదటగా "దేవుని కొరకు నీ అన్వేషణ" ప్రతికి కృతజ్ఞత తెలుపు వ్యక్తిగత ఉద్దేశము దరిమిలా రెండు పునఃర్విమర్శలు చేయబడినవి. డారతి మరియు నేను, మా 25 వ వివాహ సాంవత్సరీకము సమీపించు చుండగా దేవునికి, అతని మంచితనమునకు మా కృతజ్ఞతను వ్యక్తము చేయుటకు శ్రేష్టమైన మార్గము ఏమైతే ఉండవచ్చునని యోచించితిమి.

మేలైన ఈ మార్గములో 25,000 మంది ప్రజలకు శాంతి మరియు నిరీక్షణ తెచ్చు వర్తమానమును వ్రాసి, ముద్రించి మరియు ఇచ్చునదేనని

మా ఉద్దేశము. ఇది మా వివాహ జీవితపు ప్రతి సంవత్సరమునకు ఒక వెయ్యిగా ఉన్నది.

ఈ ప్రేమ యొక్క చిన్న ప్రయాస అయిన ఈ పుస్తకము ప్రపంచములో దాని మార్గమును శబ్దార్థప్రకారమైన సాహిత్యముగా కనుగొనబడునట్లుగా దేవుడు దీవించాడు. అనేక భిన్న దేశముల జనుల చేతుల లోనికి నేరుగా 25,000 ప్రతులన్నియు ఉంచబడినవి. "దేవుని కొరకు నీ అన్వేషణ"ను చదివిన ప్రతి ఫలముగా జీవితములో క్రొత్త ఉద్ధేశమును కనుగొన్న వారినుండి వచ్చు ఉత్తరములు అందుకొనుట మాకు బహు సంతోషము.

మేము ఈ పుస్తకమును వేరు భాషలలోనికి అనువాదము చేయుదుమని అసంఖ్యాక విన్నపములు వచ్చాయి. అందుకు ప్రపంచములోని ఖండముల అంతటను అనేకులకు "దేవుని కొరకు నీ అన్వేషణ" వారికి సహాయకారిగా ఉండునట్లుగా మేము మూలమునకు మొదటి పునఃర్విమర్శను ఉద్దేశించి, ప్రార్థనలో నిశ్చయించినాము. దాని ఫలితముగా వివిధ దూర ప్రాంతములలో 20 లక్షల ప్రతులు 30 భాషలలో ముద్రింపబడి మరియు పంచిపెట్టబడినాయి. మరియు ఇపుడు ఈ రెండవ పునఃర్విమర్శ అధిక విశేషములతో కూడి చదువు వారికి మరి ఎక్కువ సహాయము చేయునని కూడ ప్రార్థించుచున్నాము.

మొదటి రెండు అధ్యాయములు సమముగా ప్రతి చదువరికి సంబంధించినవి కావు. మొదటి అధ్యాయము దేవుని ఉనికిని ప్రశ్నించు ప్రజల కొరకు వ్రాయబడినది. ఐతే రెండవ అధ్యాయము ప్రతి దానిని ప్రశ్నించి, అభ్యసించు వారి ప్రత్యేకమైన ఇష్టమునకు సంబంధించినది. వాస్తవముగా ఇది అందరు చదువరులకు ఆవశ్యకమైనది. అది మా సొంత నమ్మకాలను మరియు వైఖరులను నిశ్చయించుటకు మీలో ప్రతి ఒక్కరినీ ప్రోత్సాహపరచును.

ఈ సిద్ధపరచు అధ్యాయములు మొత్తము విషయమునకు ప్రధానమైనవి, మిగిలిన వర్తమానము యొక్క విశ్వాసనీయతను స్థిరపరచుటకు సహాయము చేయును. మూడు నుండి పదవ అధ్యాయములు దేవుని కొరకు నీ అన్వేషణకు మూలమైన సత్యములు కలిగి ఉండి సహాయపడును. కనుక మేము సంతోషముగా ఈ క్రొత్త ప్రతిని దేవుడు శ్రేష్ఠమైనదిగా ఎంచి దీవించునట్లు ఆయన చేతులలో పెట్టుచున్నాము.

డారతి మరియు నేను ఇద్దరము, మాతో పంచుకున్న ప్రత్యేకమైన ఎంతో మంది జనులు, ఎవరైతె దేవుని గూర్చి వారి వ్యక్తిగత అనుభవమును, ప్రేమ, ప్రార్థనలు మరియు ప్రవీణత కొరకు మా కృతజ్ఞతను జ్ఞాపకార్థముగా వ్రాయాలని మా ఇద్దరి అభీష్టము. వారిని పేర్కొనుటకు చాల మంది ఉన్నారు. వారందరికి మేము "వందనములు" చెప్పుచున్నాము.

# దేవుని కొరకు
# నీ అన్వేషణ

భూమి యొక్క స్వీయచరిత్ర భూగర్భ శాస్త్రము.
కాని అది అన్ని స్వీయ చరిత్రల వలె తిరిగి
ఆరంభమునకు చేరదు.

*– సర్ చార్లెస్ లియెల్*

అధ్యాయము 1

# వాస్తవముగా దేవుడు ఉన్నాడా?

నీ జీవితములో ఎప్పుడైతే విషయములు బహు కష్టముగా అగపడునపుడు నీవు దేవుని యొక్క ప్రేమను సందేహించడమే కాదు గాని నీవు అతని మహా ఉనికిని కూడ ప్రశ్నించిన సందర్భములు ఉండవచ్చును.

పరిశుద్ధగ్రంథము ఆరంభములో దేవుని యొక్క ఉనికి స్పష్టముగా విశదపరచబడలేదు. అంతేకాక అది రుజువు చేయబడలేదు. అది కేవలము స్వయముగా నిర్ణయించుకోబడినది. పరిశుద్ధ గ్రంథపు మొట్టమొదటి వాక్యము, "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆదికాండము 1:1). అది స్పష్టమైన మరియు గంభీరమైన రెండింటి భక్తిపూర్వక వివరణము. అది దేవుడు ఉన్నాడని మరియు ఆయనే ప్రపంచము యొక్క సృష్టికర్త అని బయలుపరచుచున్నది.

చాల సంవత్సరముల క్రితము నా భార్య యూరప్‌లోని అత్యంత ఖ్యాతి గాంచిన మనస్తత్వ శాస్త్ర వైద్యశాలలోని ఒక దానిలో పెద్ద నర్సుగా

పని చేసినది. ఎవరైతే నాస్తికుడను అని వాదించు పెద్ద మనస్తత్వవైద్యుడు ఒకరోజు డారతి విశ్వాసవమును గూర్చి ఆమెను చిన్నబుచ్చి, వెక్కిరించాడు. "వైద్యుడా" అని ఆమె జవాబు ఇస్తూ, "నేను నిన్ను నీ స్థానములో ఒక అధికారిగా బహుగా గౌరవము ఇచ్చెదనని నీకు తెలుసు. నీవు ఒక గౌరవింపబడిన విశ్వవిద్యాలయ ఉపాధ్యాయునివి. మరియు వైద్య వృత్తిలో నీ పేరు ఘనముగా గౌరవింపబడుచున్నది. నీవు ఒక నాస్తికుడను అని మళ్ళీ వాదించుటకు ముందు నీవు మనస్తత్వశాస్త్ర పరిశోధనలో విశేషగుణ చిహ్నమైన సమాన ఉత్సాహముతో పరిశుద్ధ గ్రంథమును నీవు చదువుమని నేను సూచించుచున్నాను".

అపుడు ఆమె ఇటీవల దీర్ఘరోగ గది నుండి వివిధ రోగులు ఎవరైతే వారి జీవితములో దేవుని యొక్క శక్తి చేసిన అద్భుతమైన మార్పుల వల్ల విడుదల చేయబడిన అతని యొక్క పలు రోగులను గూర్చి జ్ఞాపకము చేసినది. నాటకీయముగా మార్చివేయబడి ఇదివరకే ఫలవంతమైన జీవితములను జీవించుచున్న వారిలో ఒకరు లేక ఇద్దరు పేర్లను ఆమె చెప్పగల్గినది. ఈ రోగులలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతముగా మరియు ప్రాముఖ్యముగా దేవుడిని ఎలా తెలుసుకున్నది డారతి ప్రఖ్యాతికెక్కిన మనస్తత్వ శాస్త్ర వైద్యునికి చెప్పినది. ఆ వైద్యుడు సూక్ష్మగ్రాహ్య బుద్ధితో తెలుసుకున్నదేమనగా ఈ రోగులు ఇదివరకే మిక్కిలి నూతనమైన మనస్తత్వశాస్త్ర వృత్తి పద్ధతులతో స్పందింపబడలేదు. ఒక నాస్తికుడుగా లేదా మనస్తత్వశాస్త్ర వైద్యునిగా కూడ మార్చివేయబడిన వారి జీవితముల అద్భుతములకు కారణము చెప్పలేదు.

ఆ వైద్యుడు దేవునిలో అతడు విశ్వాసము ఉంచుటలేదని చెప్పి, తన కోసము ప్రార్థించమని ఆమెను అడుగుటతో ఆ సంభాషణను ముగించెను. ఇదియు కాక అతడు, తన జీవితములో మొదటిసారిగా

పరిశుద్ధ గ్రంథమును నిర్మల మనస్సుతో చదువుటకు మొదలు పెట్టుదునని వాగ్ధానము చేసెను.

ఏడు వారములు జాగ్రత్తగా చదివిన తర్వాత ఆ మనస్తత్వ శాస్త్ర వైద్యుడు "ఇక బహాటముగా చెప్పుకొను నాస్తికుడను కాను" అని డారతి తో చెప్పెను. ఏమైనప్పటికీ ఇంకా అతనికి సమస్య ఉన్నది, దేవునితో యధార్థమైన ఒప్పందమునకు అతని జీవన విధానములో మార్పు అవసరము అని ఒప్పుకొనెను. "నా సమస్య ఇక ఎంతో కాలము బుద్ధికుశలతకు సంబంధించినది కాదు" అని అంగీకరించి, "కాని నేను ఒక నిజమైన విశ్వాసిగా అవుటకు దాని ద్వారా సంభవించు మార్పులను అంగీకరించుటకు ఇష్టము లేదని నేను గ్రహించుచున్నాను" అని చెప్పెను.

మా వైద్యుని కొరకు పది సంవత్సరములు ప్రార్థన చేసిన తర్వాత మేము స్వీకరించిన లేఖలో చివరికి అతడు క్రొత్తగా కనుగొన్న విశ్వాసము మరియు దేవునితో అతని వ్యక్తిగత ఒప్పందమును అతడు మాకు వ్రాసెను. మాకు అత్యానందము కల్గినది, కాని అది ఆశ్చర్యము కాదు ఎందుచేత అంటె, మాకు తెలుసు అది "వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17.)

దేవునిని తెలుసుకొనుటకు మనలో ప్రతి ఒక్కరికి సహాయకారిగా దేవుడు మనలో ఉన్న లోతైన అంతర మనఃసాక్షిలో అతని ఉనికిని ఉంచాడు.

కొంతమంది దేవునిలో విశ్వాసముంచక ఉండునట్లు కోరుకొనవచ్చు, కాని, ఎన్నటికినీ దేవుని యందు విశ్వాసము లేని వ్యక్తి ఎవరైనను ఈ భూగ్రహము మీద లేడు.

ఈ భౌతిక ప్రపంచములో దేవుడు తన సొంత ఉనికి యొక్క అనేక రుజువులను ఇచ్చాడు. మన 20 వ శతాబ్దపు విజ్ఞానశాస్త్రము విశ్వ రహస్యములను ఎంత లోతుగా చేరుతుంది అనగా ఈ సమస్తము అంతయును నమూనా చేయువాడు లేకుండానే ఈ స్థితికి వచ్చెనను అవివేకమునకు సంకేతము అయినది. నమూనా చేయువారి సాంకేతిక శాస్త్రజ్ఞుల మరియు గణిత శాస్త్రజ్ఞుల ఉమ్మడి నిర్మాణ ప్రతిభ లేకుండ ఒక విశ్వశకటము అకాశమందు ఎగిరి భూకక్ష్య మార్గమున తిరిగి మరియు నిరీక్షించిన క్షణము, ప్రదేశమును చేరునని ఏ ఒక్కరు ఎప్పటికినీ సూచించరు. ఆ ప్రకారమే సృష్టికర్తయైన దేవుని యొక్క ప్రణాళికా ఏర్పాటు మరియు నమూనా లేకుండ సూర్యాస్తమయాలు మరియు ఋతువులు, నక్షత్రమండలము మరియు పరమాణువులు, గురుత్వాకర్షణ శక్తి యొక్క బలము మరియు ప్రేమ యొక్క శక్తి ఎప్పటికీ ఉండవు.

క్రమమైన సంపూర్ణ సృష్టి బింగ్ బ్యాంగ్ సిద్ధాంతము నుండి వచ్చినది కాక అది సృష్టికర్త మీద నమ్మకమును కలుగజేయుచున్నది. విశ్వసించుటకు నిశ్చయముగా కోటి అంతల కంటె ఎక్కువ విశ్వాసము అవసరము. ఎందుకంటె మొదట ఒక నమూనా చేయువారు లేకుండ నమూనా ఉండదు.

దేవుని యొక్క ఉనికి లేదనిన ప్రభుత్వము కూడ అంతరిక్ష నావికుడిని ఆకాశములోకి పంపిన ప్రతిసారి అది నిజముగా విశ్వపు క్రమపద్ధతి ఉనికిలో నమ్మకమును నిశ్చయముగా తెలియజేయుచున్నది. ఈ సూత్ర నియమ – సహకారములతో మాత్రమే వారి అంతరిక్ష నావికులు క్షేమముగా భూమిని తిరిగి చేరగల్గిరి. ఎవరైతే ప్రకృతి నియమముల మీద ఆధారపడుతూ అదే నియమకర్త యొక్క ఉనికిని,

అత్యంత శ్రేష్టమైన ప్రణాళికాకర్త యొక్క ఉనికిని నిరాకరించుట – ఇది ఒక వింతగా కనబడుట లేదా?

పరమాణు బాంబు ప్రేలినపుడు ధ్వంసము చేయు వినాశకరమైన శక్తి విడుదల అగునని మన అందరికి తెలుసు. ఏమైనప్పటికీ, ప్రతి ఒక్క క్షణము సూర్యుడు విడుదల చేయు శక్తి యొక్క మొత్తము 5,000 లక్షల కోట్ల పరమాణు బాంబులకు అది సమానము అని లెక్కింపబడినది. మరియు ఇతర శక్తి ప్రసరింపజేయు నక్షత్రములతో సరిపోల్చినచో, మన సూర్యుడు ఎంతో పెద్దది కూడ కాదు. వాస్తవముగా విశ్వములో ఎన్ని నక్షత్రములు ఉన్నాయో మనకు ఇంకా తెలియదు. మనిషి యొక్క దృష్టి కొన్ని కోట్లు సంగ్రహించినప్పటికీ, ఈ నక్షత్రములు తెలియని విస్తారమైన బయటి అంచులవి మాత్రమే కావచ్చును. ఈ రోజు ఖగోళ శాస్త్రజ్ఞులు తెలుసుకున్నది ఏమనగా కొన్ని నక్షత్ర మండలములు విడుదల చేయు శక్తి మన సూర్యుడు విడుదల చేయుదానికంటె కోటానుకోట్ల రెట్లు ఎక్కువ! హద్దులు లేనిదిగా ఉన్న శక్తి, సృష్టికర్త లేకుండ అంతటి శక్తి ఎలా ఉన్నది?

రూఢిగా సృష్టి మనలను దేవుని నమూనాకు, దేవుని అనంతమైన శక్తికి మరియు దేవుని నియమములకు పరిచయం చేయుచున్నది.

ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధ చేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాషలేదు. మాటలు లేవు. వాటి స్వరము వినబడదు. వాటి కొలనూలు భూమియందంతట వ్యాపించి యున్నది. లోక దిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలు వెళ్ళుచున్నవి. వాటితో ఆయన సూర్యునికి గుడారము వేసెను (కీర్తనలు 19:1-4).

ఆయన అదృశ్యలక్షణములు అనగా ఆయన నిత్య శక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి. గనుక వారు నిరుత్తరులై యున్నారు ( రోమా 1:20).

అందువలన దేవుని ఉనికిని లేదనుట ఎవరికైనను ఎక్కడైనను క్షమాపణ లేదు.

దేవుడు సృష్టించిన విశాలత, నియమము, శక్తి మీద పర్యాలోచన చేసిన ఎంతోమంది జనులను బహు స్వల్పమైన మరియు అల్పమైన వారిగా తెలిసికొనవచ్చును.

ఇశ్రాయేలీయుల రాజైన దావీదు అదే పనిని కలిగి ఉండెను. మరియు ఈ విధముగా, స్పష్టముగా వ్యక్తము చేసెను.

"నీ చేతి పనియైన నీ ఆకాశములను నీవు కలుగుజేసిన చంద్ర నక్షత్రములను నేను చూడగా నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?" ( కీర్తనలు 8:3,4).

ఈ రోజు మన నక్షత్రముల జ్ఞానము బ్రహ్మాండమైన దూరదర్శినిలు మన విశ్వదృష్టిని 5 లక్షల వంతులు ఎక్కువ చేయుటకు మరియు వెలుపలి విశ్వములో ప్రయాణిస్తున్న ఉపగ్రహములు వాటి సంకేత చిత్రములను తిరిగి భూగ్రహమునకు పంపుటకు అధికముగా అభివృద్ధి చెందినవి. దాని ఫలితముగా మనము కూడ దావీదు వలె అదే ప్రశ్నను అడుగుటకు ప్రేరేపింపబడుచున్నాము. ఎవరైతే ఇది అంతయును సృష్టించిన దేవుడు అల్పమైన నాలో ఎలా శ్రద్ధ కలిగి ఉన్నాడు?

ఏమైనప్పటికీ అదృష్ట వశమున సూక్ష్మదర్శిని యొక్క వయస్సు కూడ దూరదర్శిని వయస్సు అంతే ఉన్నది. నేడు సూక్ష్మదర్శినిలో మాత్రమే చూడగలిగిన మిక్కిలి సూక్ష్మమైన ప్రపంచపు ప్రతిమ కూడ ఉన్నదని మనకు తెలుసు, మరియు అది ఎంత అద్భుతమైనది అంటె సుమారుగా వెలుపలి విశ్వము యొక్క విశాలత అంత ఉన్నది. ఈ మిక్కిలి సూక్ష్మమైన ప్రదేశ రహస్యములను వెల్లడి చేయుటకు వెలుగుకూడ నేర్పు లేనిదే. సాంప్రదాయక పరిశోధనా సూక్ష్మదర్శిని శాస్త్రజ్ఞుల కంటిని తప్పించుకొను వాటిని విద్యుత్స్వర్ణ సూక్ష్మదర్శిని చేత ఎన్నుకోబడును. ఇంతేకాక సౌందర్యము, మాదిరి చిత్రములు, సూత్రము మరియు శక్తిల అత్యంత సూక్ష్మమైన వివరణములు మూర్తీభవించిన ప్రపంచమును బహిరంగము చేయును.

ఆ ప్రకారముగా దేవుడు తన మనస్సునందు నీ వంటి అతి స్వల్పమైన వారిని కల్గి ఉండుటను నీవు ఎప్పుడైన ఆశ్చర్యపడిన, నిజమైన స్వల్పము సమస్త విశ్వము యొక్క భద్రతకు ఎంత ముఖ్యమైనదో కేంద్రక భౌతిక శాస్త్రవేత్త వివరణమును ఆలకించుడి. ఒక అంగుళ ఘనపరిమాణ మొత్తము బంధింపబడిన పదార్థ స్థితికి బదులుగా ఒక అంగుళములోని ఒక పరమాణువును ప్రోటానులు మరియు న్యూట్రానులుగా 1/12 వంతు వెయ్యికోట్లుగా మాత్రమే వేరుచేయబడిన ప్రపంచము విశ్వకేంద్రక ప్రేలుడుగా విడిపోయి పెద్ద ధ్వనితో ప్రేలిపోవును. అవును సృష్టికర్తయైన దేవునికి విశాలత ఎంత ముఖ్యమైనదో సూక్ష్మమైనది కూడ సుమారుగా అంతే ముఖ్యమైనది.

అది మరి స్థిరముగా తెలిసికొనుట ఎట్లనగా, ఎప్పుడైతే మనము "మనుష్యుని గుర్తు చేసుకొనుటకు వాడు ఏ పాటివాడు?" అనే ప్రశ్నను అడిగినపుడు మాత్రమే. ఒక మనుష్యుని విలువను నిర్ణయించునది అతని యొక్క పరిమాణము కాదు. దానికి ప్రతి కూలముగా, దేవునికి మన

వ్యక్తిగత విలువ కొన్ని ఇతరమైన వాస్తవ కారణములను బట్టి నిర్ధేశించడమైనది. మనము ఎందుకు దేవునికి విలువైన వారము. మరియు మనము అతని దృష్టిలో ఏ విధముగా ప్రియమైన వారము అని మనకు వెల్లడి చేసేను.

సృష్టి, దేవుని యొక్క నమూనా సూత్రము మరియు శక్తిని గూర్చి అదే మాటలాడునప్పటికీ, దేవుడు తనను బయలు పరచుకొనుటకు అనంతమైన ప్రేమ మరియు కరుణ కల్గిన దేవునిగా మరొక మార్గమును కోరుకొనెను, అనగా మన శ్రేష్ఠయోగ్యతను ఆశించును కాని మరి ఏమియు కోరడు. కాని నీవు అటువంటి దేవునిని కనుగొనాలంటె నీ ఆత్మీయ ఉపదేశకుడు సంపూర్ణముగా నమ్మదగినవాడై ఉండుట ఆవశ్యమయినది.

## తలంచుటకు స్వల్ప విరామము

1. నీవు ఒక పిడికెడు ఇనుపముక్కల పొడిని గాలిలోనికి విసరినచో అది క్రిందకు వచ్చినపుడు నీవు ఒక స్విర్జర్లాండు గడియారమును అందుకోవాలని ఎదురు చూస్తావా?
2. సృష్టికర్త – దేవుడు లేకుండ విశ్వము దాని అద్భుతమైన మరియు చిక్కుముడిగా నున్న నమూనా అంతయు అలవోకగా సంభవించెనా?
3. ఎవరైనా తనను నమూనా, నియమము మరియు శక్తి యొక్క దేవుడని సృష్టికర్త అయిన దేవునికి నిన్ను సృష్టి గుర్తించి చూపిన, సృష్టిని గురించి మరియు దాని ద్వారా దేవుని ప్రేమ మరియు కరుణను గ్రహించుటకు నిన్ను నడిపించుటకు తగినదా?

ఎవరైతే చీకటి గుహను ఒక టార్చిలైట్‌తో ప్రవేశించినచో
సులువుగా సంచరింప వచ్చును

**– ప్లాటో**

గుహ యొక్క ద్వారము వద్ద ప్రకృతి అస్పష్టమైన
వెలుగు; దేవుని యొక్క లేఖనములు దీపమై యున్నవి.

*ఎ. హెచ్. స్ట్రాంగ్*

అధ్యాయము 2

# నీ ఆత్మీయ ఉపదేశకుడు నమ్మదగిన వాడా?

కొంతకాలము క్రితము రాడారు అనే రేడియో సాధనపు తప్పుడు సంకేతముల కారణము వల్ల కూలిపోయిన విమానములో దుఃఖకరమైన మానవ జీవిత నష్టము భయము పుట్టించునట్లు జరిగిన విషయములు వార్తా పత్రికలలో వివరించబడినవి. ప్రజలు వారి నమ్మకమును "ఆత్మీయ రాడారు పద్ధతి" ఏదైనా వారి ఆత్మీయ విపత్తుకు మార్గము చూపుట యందు పెట్టిన ఏమి జరుగుతుందో సరిపోల్చినపుడు ఆ దుఃఖభరిత ప్రమాదము స్వల్పమైనదిగా వెలవెలబోవును.

నేడు ప్రపంచములో అనేక కలవరపర్చు మరియు పరస్పర విరుద్ధమైన అభిప్రాయములు ప్రపంచములో ఉన్నవి. ప్రతి దానిని దేవుని దగ్గరకు నడిపించే ఉపదేశకుడని వాదించుచు ఉన్నారు. ఏది నమ్మాలని నీవు ఎలా తెలుసుకోగలవు? దేవుని కొరకైన నీ అన్వేషణలో తప్పుడు అభిప్రాయము చేత నడిపింపబడుటకు నీవు ప్రయత్నించలేవు ఎందుకనగా ఇలా సాహసించి చేయు ఈ విషయము శాశ్వతమైనది.

బ్రిటను ప్రధాన మంత్రి డబ్ల్యు.ఇ. గ్లాడ్‌స్టోన్ ఇలా వ్రాసెను. "పరిశుద్ధ గ్రంథము ఆరంభము యొక్క విశేషగుణముతో ముద్ర వేయబడినది మరియు అది కొలువ శక్యము కాని దూరము దాని

పోటీచేయు ప్రత్యర్థులందరి నుండి ప్రత్యేకించబడినది". అమెరికా ఆధ్యక్షుడైన అబ్రహాము లింకన్ ఒకసారి ఇలా అన్నాడు, "పరిశుద్ధ గ్రంథము దేవుడు మానవునికి శాశ్వతముగా ఇచ్చిన సర్వశ్రేష్ఠమైన బహుమానము అని నేను నమ్ముచున్నాను."

ఎందరో గొప్ప చరిత్రకారులు దాని విచిత్రమైన ఏకత్వమును రూఢిగా సాక్ష్యమిచ్చినట్లుగా పరిశుద్ధగ్రంథము నిజముగా దాని సొంత లిఖిత గ్రంథము మీద స్థిరముగా నిలుచును.

దావీదు రాజు అతని యొక్క ఆత్మీయ ఉపదేశకుని గురించి స్పష్టమైన విశ్వాసము కలిగిఉన్నాడు.

అతడు: నీ వాక్యము నా పాదములకు దీపము, నా త్రోవకు వెలుగైయున్నది (కీర్తనలు 119:105) అని అన్నాడు.

ఈ దినము వరకు కూడ ప్రజలు పరిశుద్ధ గ్రంథము దేవుని వద్దకు నడిపించుటకు నమ్మకమైన మార్గము చూపు ఉపదేశకుడు అని కనుగొనుచున్నారు. దాని విశ్వాసనీయతను నాశనము చేయాలని ప్రయత్నించినప్పటికీ పరిశుద్ధగ్రంథము గతించిన రోజులలో ఎలా నిశ్చయముగా నిలబడినదో అదే విధముగా నేడు కూడ నిలబడుచున్నది. అది నిశ్చయముగా ప్రపంచ గ్రంథములలో అద్వితీయమైనది.

ఎందుకంటె పరిశుద్ధగ్రంథము విచిత్ర ఏకత్వమైనది. మరియు విశ్వాసనీయమైన యధార్థమని ప్రజలకు దాని గూర్చి అభయము అవసరమై ఉన్నది. దేవుడు దానిని "దేవుని యొక్క వాక్యము"గా ఉండులాగున నిజమని నిరూపించే అనేక ముద్రల చేత ముద్రించినాడు. లేఖనముల పుటలు లౌకిక చరిత్ర దస్తావేజులైన రెండింటి నుండి కూడ నీతిగా పరిశోధించి అడుగువారు గెలుపొందునట్టి రుజువుకు బలపరచు సత్యము ఏదనగా, ‘‘లేఖన భాగములన్నియు దేవుని చేత ప్రేరేపింపబడి వ్రాయబడినవి’’ (2 తిమోతి 3:16).

పరిశుద్ధగ్రంథము ఒకరి చేతనే వ్రాయబడినట్లైనచో దాని యొక్క సంగతులు క్రమమైన మరియు ముందుకు సాగిపోవు రీతిలో విశదపరచబడుట గ్రహించినపుడు మనము ఆశ్చర్యపోము. అయినప్పటికీ ఈ మహా పుస్తకము ఒక వ్యక్తి చేత మాత్రమే వ్రాయబడలేదు. అనేక శతాబ్దముల కాల ప్రమాణ పరిధిలలో భిన్న సంస్కృతి గల వ్యత్యాసమైన వివిధ రచయితల చేత వ్రాయబడెను. అయినను అది దేవుని గూర్చిన సత్యము అనుగుణ్యముగా, క్రమముగా మరియు ప్రత్యేకతను కలిగియున్నది. ఇది గొప్ప విశేషమే, గొప్ప విశేషము కంటె ఆశ్చర్యకరమైనది.

పురావస్తు శాస్త్రజ్ఞులైన తవ్వువారు కొనసాగించి భూసంబంధ క్రొత్త నిదర్శనములు పరిశుద్ధగ్రంథ లేఖన చరిత్రపు కచ్చితమును ఇంకను ధృవపరచుచున్నారు. ఒకప్పుడు కట్టు కథలు అని పరహాసము చేయబడిన సంగతులు ఇపుడు నవీన పురావస్తు శాస్త్రజ్ఞులు నిజమని నిరూపించి స్పష్టముగా చెప్పుచున్నారు.★

---

★ *ఉదాహరణకు, 1868 లో క్లైన్ అను పేరుగల ఒక జర్మనీ ప్రయాణికుడు పూరాతన దేశమైన మోయాబును దర్శించెను. ఇప్పుడు అది యోర్దాను అని పిలువబడుచున్నది. మోయాబు రాజైన యెషా రాసిన 34 వరుసలు గల శాసన రాతి కట్టడమును కనుగొనెను. ఇశ్రాయేలుకు వ్యతిరేకముగా పోరాటము జరిపిన దానికి జ్ఞాపకార్థముగా ఈ శాసనము వ్రాయబడెను. రెండవ రాజులు ఒకటవ అధ్యాయములో మరియు తిరిగి ఈ కట్టడము మీద ఒమ్రి మరియు అహబు అను ఇద్దరిని గురించి చెప్పబడెను. ఈ రెండు దృష్టాంతములలో ఈ ఇద్దరు ఇశ్రాయేలియ రాజులు యోయాబు వ్యతిరేకులని చెప్పబడుచున్నది. నూతనముగా కనుగొనబడిన ఎన్నో క్రొత్త విషయములు పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడిన కచ్చిత చరిత్రను నిర్ధారణ చేయుచున్నవి.*

**ప్రజలందరికి దేవుని వర్తమానము కల్గి ఉన్న దేవుని యొక్క పుస్తకము పరిశుద్ధ గ్రంథము.**

పరిశుద్ధ గ్రంథము దేవుని పుస్తకము, ఇది వాస్తవము అయినప్పటికీ కొందరు జనులు దానిని చదువుట నుండి ఇంకను త్రిప్పబడుచున్నారు. ఎందుకనగా ప్రపంచము రెండు గుంపులుగా విభజింపబడినదను సామాన్య భ్రమ. ఎవరైతే వాస్తవములను తెలిసికొన్న శాస్త్రజ్ఞులు, ఈ భ్రమలను చూడకుండ వారి కన్నులను మూసికొను నిజ విశ్వాసులు, నిజ శాస్త్రజ్ఞుడు నిజ విశ్వాసి కాకపోవుట ఒక చిక్కు. ఏమైనా నేడు ఎందరో గొప్ప శాస్త్రజ్ఞులు ఈ ఊహను కాదనుచున్నారు. పరిశుద్ధ గ్రంథము ఒక శాస్త్రానుసార పాఠ్య పుస్తకము కానప్పటికీ ఎక్కడెక్కడ అయితే అది ప్రస్తావించు స్థలములలో నిర్ధారింపబడిన శాస్త్రానుసార వాస్తవములచే ఎప్పుడూ అది అవమానింపబడలేదు. అంతేకాక, అది దాని ఉద్దేశము మరియు పద్ధతిలో పరిశుద్ధ గ్రంథము విజ్ఞానపు సరిహద్దులకంటె ఎంతో ముందుగా పోవుచున్నది.

ఉదాహరణకు విజ్ఞానము ఈ భూ గ్రహము మీద మనము ఎందుకు ఉన్నామో విశదపరచలేదు, ఇంకా అది భూమి మీద మన జీవితము ముగింపబడిన తర్వాత మనము ఎక్కడికి పోవుచున్నామో చెప్పలేదు. విజ్ఞానము జీవితము గురించి ఇదంతయు ఏమిటి అని లేదా ఒక వ్యక్తి యొక్క నిజ విలువను కూడ చెప్పలేదు. ఒక వ్యక్తి ఎంత తెలివిగల (లేదా సాధారణ) వాడైనా కావచ్చు, దేవుని గూర్చిన సత్యమును తెలిసికొనుటకు ప్రతి ఒక్కరికీ దైవీక సహాయము అవసరము. ఇది నిజము ఎందుకంటె ఫ్రెంచ్ తత్వజ్ఞుడు మరియు గణిత శాస్త్రజ్ఞుడు అయిన బ్లెయిజ్ పాస్కల్ ఇలా అన్నాడు. "కారణమునకు ఒక సరిహద్దు ఉందని, మనకు చూపించుట కారణము యొక్క అత్యంత ప్రధానమైన పరాక్రమ కార్యము". జీవితము యొక్క ముఖ్యమైన ప్రశ్నలకు, అవి దేవుని యొక్క పుస్తకమునకు కాకపోయినప్పటికీ నమ్మకమైన జవాబులు మనము ఎప్పటికీ పొందలేము.

పరిశుద్ధ గ్రంథము దేవుని యొక్క పుస్తకము అనుటకు మనము రెండు బలమైన కారణములైన ఆనవాలులను చూద్దాం.

## బైబిలు యొక్క ప్రవచన కచ్చితము

భవిష్యత్తు ఏమి కల్గి ఉందో అని మనలో చాలమందికి బహు కోరికగా ఉంటుంది. పరిశుద్ధ గ్రంథము ఎంతో ప్రధానమైన భవిష్యత్తును మరియు అబ్బురపరచే సంగతులను బయలుపరుస్తుంది. "అది బహు నిశ్చయము" అని నీవు ఎలా నమ్మగలవు?

ఈ ప్రశ్నకు జవాబుగా, నీవు ముందు తెలియని ఒక దేశములో నడచుచు పోవుచున్నావు అని ఊహించు. నీకు దారి చూపించునది నీ చేతిలోని ఒకే ఒక్క చిత్రపటము. నిన్నటి దినమున ఈ చిత్రపటము, అది ఎలా చూపిస్తే అలా సాగిపోవునట్లుగా నమ్మకమైనది అని అనుకున్నావు. అదే విధంగా నీకు ఒక నది మరియు ఒక గ్రామము కనుగొని అక్కడే నిన్న రాత్రి నిద్రించావు. ఈ రోజు నీవు క్రొత్తదారిన వెళ్ళుటకు నిర్ణయించుకోవాలి. నీ ముందు తెలియని సరిహద్దు ఉన్నది. నీ చిత్ర పటము చూపించిన విధముగా నీవు ఎడమ వైపునకు చెట్ల మధ్యగా వెళ్ళిన నీకు ఒక ప్రదేశములో ఉన్న పెద్ద సరస్సును చూడాలని ఇష్టపడుచున్నావు, అయితే నీవు ఏమి చేయుదువు? నేను అనుకున్నట్లుగా నీవు చిత్రపటములో చూపిన విధముగా ఎడమవైపునకు తిరుగుతావు. ఇలా చేయుటకు ప్రధాన కారణము తెలియని దేశములో నిన్ను నడిపించిన ఆ చిత్రపటము సరియైన దారి చూపించునది అని నిర్ధారింపబడినది అను నీ నమ్మకము. నీవు అక్కడికి చేరక ముందే అక్కడ నీవు ఏమి కనుగొందువో నీకు చెప్పబడినది మరియు అది సరియైనది!

పరిశుద్ధ గ్రంథము దేవుని వాక్యము అని నిర్ధారించుటకు అత్యంత ప్రాముఖ్యమైన రుజువు ఏమనగా పరిశుద్ధ గ్రంథము ప్రవచించు భవిష్యత్తు సంగతుల కచ్చితము. దాని పుటలలో ఎన్నో ప్రవచనములు ఈ రోజు దర్శనమునకు సరిపోవు వాటిని మనము చదువుచున్నాము. అది వందల సంవత్సరముల క్రితమే ప్రవచింపబడి జరుగుచున్నవని మనకు తెలుసు.

ఈ ప్రవచనముల ముఖ్య ఉద్దేశమును పొందుపరచుచున్నవి, భూ ప్రజలందరికి సంబందించి, ఇశ్రాయేలు మరియు మధ్య - తూర్పు ప్రాంతమును గూర్చి విశధీకరించిన ప్రతి విషయములు కూర్చబడినవి. మెస్సీయా (రక్షకుని) యొక్క రాకడకు సంబంధించి ప్రధానమైన ప్రవచనములు వందల సంఖ్యలో ఉన్నాయి. మెస్సీయా జననము, జీవితము మరియు మరణమును గూర్చిన నిశ్చయ వివరణ ఎంతో, మనము సమ్మతించు వాటిలో ఎన్నో ప్రవచనములు ఇపుడు చరిత్ర.

ఈ లేఖనవముల ఆధారవముగా భవిష్యత్తు తప్పక పరిశుద్ధ గ్రంథములో ప్రవచించిన రీతిగానే నమ్ముట యుక్తమైనది అని (మరియు సరియైనది) అంతేకాక ప్రతి సంవత్సరము పరిశుద్ధ గ్రంథ ప్రవచనముల కచ్చిత ఆధారములు ఇంకా మన కన్నుల ముందు విప్పబడును. నిజముగా పరిశుద్ధ గ్రంథము చదువుట అంటె రేపటి యొక్క వార్త పత్రికను చదువుచున్నట్లే.

డా. విల్‌బర్ స్మిత్ పరిశుద్ధ గ్రంథము యొక్క జీవిత కాల విద్యార్థిగా ఉండెను. అతడు పరిశుద్ధ గ్రంథ ప్రవచన కచ్చితములను విశధీకరించుటలో ఆనందవమును పొందెను. పాత నిబంధనలో మెస్సీయాను గూర్చి చెప్పబడిన ఎన్నో ప్రవచనములతో విభేదించు ఇతరులు ఎవరైతే సత్యమును కల్గి ఉన్నారు అని తెలియజేయు ఉపదేశములను గూర్చి విల్‌బర్ స్మిత్ ఇలా వివరిస్తున్నారు. "ఇస్లాము మతము, మొహమ్మదు రాకడను అనగా అతని పుట్టుకను గూర్చి వందల సంవత్సరములకు పూర్వము ప్రవచనములు కనపరచబడలేదు. లేదా ఏ మత స్థాపకుడు కూడ ప్రాచీన గ్రంథములలో ముందుగా వారి ప్రత్యక్షతను ప్రత్యేకముగా గుర్తించలేదు".

కొన్ని ప్రవచనములు అనబడే వాటి కచ్చితమునకు ఎంతో ప్రేరణ అవసరము లేదని మనము ఇపుడు తెలుసుకొనవలెను.

ఎన్నికల రోజు యొక్క ముఖాముఖిలు మరియు చారిత్రాత్మక సంగతులు, వార్తల మాద్యమము ఒక రికి తెలియని విధముగా చీట్లు వేసి నిశ్చయించి తెలిపే రహస్య ఎన్నికల సమాప్తి ముగియక ముందే ఎన్నికలలో గెలిచిన వానిని కంప్యూటర్ సహాయముతో ముందుగానే తెలియజేయుచున్నారు. వారికి లభ్యమైన గణంక సంఖ్యలు, వారు గెలిచిన వానిని ముందుగానే ప్రకటించినచో అక్కడ అసాధారణమైనది ఏమియు లేదు.

ఇప్పటి నుండి 20 లేక 25 సంవత్సరముల తర్వాత ఎన్నికలలో నిలబడు అభ్యర్థులు ఎవరో గుర్తించమని ఎవరైన ఒక వార్తా విలేఖరిని, ఎవరు గెలుస్తారో మరియు గెలుచువారి జనన ప్రదేశముల వివరములను, వారి భవిష్యత్తును, జీవన విధానములను, వారి మరణములను చుట్టుకొనియున్న పరిస్థితులను అతనిని అడుగుటకు ప్రయత్నించండి. ఇంకా కొనసాగించి ఆ విలేఖరిని ఇప్పటినుండి 1000 సంవత్సరముల తర్వాత మధ్య – తూర్పులో ఏమి జరుగునో నమ్మదగిన సమాచారమును గూర్చి అడగండి. ఆ సుదీర్ఘ కాలములో నాశనము చేయబడు నగరములను ప్రత్యేకముగా వివరించమని అతనిని అడగండి.

నీవు నిస్సందేహముగా అంగీకరించునది ఏమనగా, ఆ వార్తా విలేఖరి తెలియజేయు ప్రతిసారి ఆ ప్రవచనముల కచ్చితములో నమ్మలేని వ్యత్యాసము ఇంకా ఎక్కువ అయినది. నిత్యత్వమైన దేవుడు అతనికి భవిష్యత్తును గూర్చి చెప్పుట లేదు కాబట్టి అది అలా ఉన్నది. ఈ దృష్టాంతములో ఆది నుండి అంతము వరకు ఆ విలేఖరికి తెలిసి ఉండాలి అని మనము అపేక్షించుచున్నాము. పరిశుద్ధ గ్రంథములో మనము వార్తా విలేఖరికి సలహా ఇవ్వబడిన సంఘటనలతో పాటుగా ఇంకా ఎక్కువ కలవరమైన వివరణములు మరియు ఎంతో పెద్దదైన కాల ప్రమాణమును గూర్చిన సంగతులు ప్రవచింపబడినవి.

ఉదాహరణకు ప్రాచీన పట్టణ చరిత్రలో దేవుడు ఈ పట్టణమును గూర్చి ముందుగానే చెప్పబడినట్లు జరుగుట ఒక అద్భుత నెరవేర్పు.

మీరు ఇష్టపడిన, మొదటగా యెహెజ్కేలు 26 వ అధ్యాయము 3-21 వచనములలో వ్రాయబడిన ప్రవచనములను చదవండి, మరియు "ఎన్సైక్లోపేడియా బ్రిటానికా" లేక చరిత్రను గూర్చి వ్రాయబడిన వాటిని త్రిప్పిచూడుము. రెండింటిలో మీరు ఒకే కథను, మొదట ఒక ప్రవచనముగా మరియు రెండవది ఒక చరిత్రగా చదువుదురు.

ప్రవచనము: సంగతులు జరుగుటకు చాలా కాలము పూర్వము దేవుడు తూరు పట్టణము యొక్క సంక్షోభ భవిష్యత్తును గూర్చి ఇలా ప్రవచించెను.

ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా – *తూరు పట్టణమా, నేను నీకు విరోధినైతిని, సముద్రము దాని తరంగములను పొంగజేయు రీతిగా నేను అనేక జనములను నీ మీదకి రప్పించెదను. వారు వచ్చి తూరు యొక్క ప్రాకారములను కాల్చి దాని కోటలను పడగొట్టుదురు.* నేను దాని మీద నున్న మంటిని తుడిచి వేయుదును, దానిని వట్టి బండగా చేసెదను. వారు నీ ఐశ్వర్యమును దోచుకొందురు, నీ వర్తకమును అపహరింతురు. నీ ప్రాకారములను పడగొట్టుదురు, నీ విలాస మందిరములను పాడు చేయుదురు. నీ రాళ్లను నీ కలపను నీ మంటిని, నీళ్ళలో ముంచి వేయుదురు. నిన్ను వట్టి బండగా చేయుదును. వలలు పరచుకొనుటకు చోటగుదువు. నీవిక కట్టబడక యుందువు నేనే ఈ మాట ఇచ్చియున్నాను. ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.

చరిత్ర: మీరు చరిత్రాత్మకముగా వ్రాసిపెట్టిన వాటిని చదివిన పాత తూరు పట్టణమును నెబుకద్నేజరు నాశనము చేసినపుడు, అతడు గోడలను మరియు గోపురములను ముందుగానే చెప్పబడినట్లుగా పడగొట్టాడు. తర్వాత అలెగ్జాండరు యొక్క ఇంజనీర్లు ఆ ప్రాచీన తూరు పట్టణమును ప్రోగు చేసి శుభ్రపరచి, దానిని ఒక రాయి వలె వదలి వేసిరి.

వారు ఆ పట్టణము యొక్క చెత్తను సముద్రములో పడవేసినపుడు అది ప్రవచింపబడినట్లుగా ద్వీపకట్టుగా చేయబడెను. రాళ్ళు, చెక్క మరియు మట్టిని నీటిలోనికి పారవేసిరి. అవును, ఈ రోజు వరకు ఆ ప్రాచీన తూరు పట్టణ శకలములు సముద్రము యొక్క నీటి చేత పాతి పెట్టబడెను. దేవుడు అలా జరుగుతుంది అని చెప్పాడు మరియు అది అలాగే జరిగింది. నేడు మధ్య తూర్పులో తూరు అనబడే ప్రసిద్ధమైన పట్టణము ఉన్నప్పటికీ ఇది చివరిగా 1291 లో నాశనము చేయబడిన ప్రాచీన పట్టణము కాదు.

ప్రాచీన తూరు స్థలమును మీరు దర్శించిన యెడల ఇంకను మరి ఎక్కువగా ప్రవచనముల అద్భుత నెరవేర్పును చూచెదరు. అక్కడ మీరు ఒక చిన్న గ్రామములో కొన్ని చేపలు పట్టు వారి ఇళ్ళ సమూహములను చూచెదరు. చేపలు పట్టుటకు ఉపయోగించు పడవలు సముద్రము వైపు కొట్టుకొని పోవుటను మరియు చేపలు పట్టు వలలు వట్టి రాళ్ళ మీద ఆరబెట్టుటను చూడవచ్చు! ఎలా మానవ జ్ఞానము వృద్ధి పొందుచున్న ప్రాచీన వ్యాపార తూరు నగరపు పోలికలేని భవిష్యత్తును ముందుగా తెలియజేయును.

పీటరు స్టోనరు ప్రాచీన తూరు పట్టణమును గూర్చి ఏడు ప్రవచనములను చారిత్రాత్మక గ్రంథములతో పోల్చి చూచెను. యెహెజ్కేలు ప్రవచనముల నెరవేర్పు అనదగిన స్థితిని గణింతాంకములతో లెక్క పెట్టిన తర్వాత ఇలా వివరించెను:

యెహెజ్కేలు తూరు పట్టమమును తన దినములలో చూచి, మానవ జ్ఞానముతో ఈ ఏడు ప్రవచనములు చెప్పినచో అవి నెరవేర్చబడుటకు 7,50,00,000 సంవత్సరములలో ఒక అవకాశము ఉన్నది అని ఒక అంచనా. కాని అవి అన్నియు క్షణముల వివరణములతో నెరవేర్చబడినవి.

ఇప్పుడు మనము ఒక బిడ్డ జన్మమునకు సంబందించిన ఒక ప్రవచనమును మాత్రము చూద్దాము.

మత్తయి, ఉద్యోగమును చాలించిన ఒక ప్రభుత్వ సుంకముల అధికారి, యేసు పుట్టినపుడు నెరవేర్చబడిన ఎన్నో అవశ్యకమైన ప్రవచనముల నుండి నాలుగు మాత్రము జ్ఞాపకము చేయుచున్నాడు. వాటిలో ఒకటి, మత్తయి, అతని దినములలో రాజ్యపరిపాలన చేసిన అధికారులకు వ్యతిరేకముగా ఆక్షేపణల చేత భయపెట్టిన మీకా ప్రవక్తకు సంబంధము చూపెను. మీకా నివసించిన అతని దేశములో నిష్కళంకమైన అధికారము లేదు అందువల్ల అతని హృదయము పగిలిపోయినది. అయినప్పటికీ ఒక దినమున ఒక రాజ్యపాలకుడు పుట్టునని దేవుడు అతనికి చూపించినపుడు మీకా ఘనమైన భవిష్యత్తును చూచెను. అతడు ఇంకను రాబోవు ఆ నాయకుని సరియైన పుట్టుక స్థలమును సూచించెను.

''బెత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములలో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును. పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను.'' (మీకా 5:2).

ఇశ్రాయేలులో అవసరమైన పాలకుడు బెత్లెహేము ఎఫ్రాతాలో పుట్టునని దేవుడు ప్రత్యక్ష పరచెను.

మీకా ప్రవచించిన రీతిగానే అతని కుటుంబ సొంత పట్టణమైన నజరేతులో కాకుండ బెత్లెహేము ఎఫ్రాతాలో యేసు పుట్టెను. రోమా చక్రవర్తి ఆజ్ఞ ప్రకారము అక్కడ పుట్టెను. అది జనాభా లెక్కల కాలము మరియు అతని తల్లిదండ్రులు చక్రవర్తి ఆజ్ఞకు లోబడి, ఆ ప్రకారముగా బెత్లెహేమునకు వెళ్ళుటకు వారి ఇంటిని వదలిపెట్టిరి. నిశ్చయముగా ఏ ఒక్కరు కూడ పాలకుడు అనేక యూదయ పట్టణములలో ఒకటి మాత్రము అయిన చిన్న బెత్లెహేము నుండి వచ్చునని నిరీక్షించరు. అతని పుట్టుకకు ప్రతికూలముగా అత్యాశ్చర్యమైన వ్యత్యాసములు ఉన్నాయి. అయినను మీకా ప్రవచించినట్లుగానే జరిగినది. మరియు యేసు యొక్క జీవితమును గూర్చిన అలాంటి వందల అద్భుత

ప్రవచనములలో ఇది ఒకటి మాత్రమే. దేవుడు ప్రకటించుదానిని మనం గమనిద్దాము.

''నా ఆలోచన నిలుచుననియు నా చిత్తమంతయు నెరవేర్చు కొనెదనియు చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగుబోవు వాటిని తెలియజేయు చున్నాను. పూర్వకాలము నుండి నేనే యింక జరుగని వాటిని తెలియజేయుచున్నాను'' (యెషయా 46:10).

పూర్వకాలము జరిగిన సంగతులను నేను చాల కాలము క్రిందట తెలియజేసితిని ఆ సమాచారము నా నోట నుండి బయలుదేరెను. నేను వాటిని ప్రకటించితిని. నేను ఆకస్మికముగా వాటిని చేయుగా అవి సంభవించెను. నా విగ్రహము ఈ కార్యములను జరిగించెననియు నేను చెక్కిన ప్రతిమ నేను పోసిన పోత విగ్రహము దీని నియమించెననియు నీవు చెప్పకుండునట్లు పూర్వకాలముననే ఆ సమాచారము నీకు తెలియజేసితిని. అది జరుగక మునుపే దానిని నీకు ప్రకటించితిని (యెషయా 48:3,5).

దేవుని చేత ఇవ్వబడిన ఈ ప్రవచనములు పరిశుద్ధ గ్రంథములో లిఖింపబడి మరియు 100 శాతము కచ్చితము అని చరిత్ర చేత నిర్ధారణ చేయబడినవి.

## పరిశుద్ధ గ్రంథము శక్తివంతమైన అధికారం కలది.

పరిశుద్ధ గ్రంథము దేవుని యొక్క వాక్యము అనుటకు అది ఉపయోగించిన అధికారము రెండవ శక్తివంతమైన ఆధారము. సామాజికముగా, సాంస్కృతికముగా మరియు వ్యక్తిగతముగా పరిశుద్ధ గ్రంథ వర్తమానము నమ్మి బోధింపబడు ఎప్పుడైనను మరియు ఎక్కడైనను మానవాళిని గౌరవించినది.

ఈ పుస్తకము యొక్క మొదటి పునర్విమర్శ ముద్రణకు పోవుటకు ముందు ఒక క్రొత్త స్నేహితుడు మా యింటిని దర్శించెను. మేము కలసి చేతితో వ్రాసినట్టి ప్రతిని పరిశీలన చేసితిమి. అతడు మనోభావమును వెంటనే ప్రదర్శించకపోయినప్పటికీ, మేము ఏడవ అధ్యాయమును చదివినపుడు కన్నీళ్ళపర్యంతము అయ్యెను. ఎవరి ప్రేమను గూర్చి

అయితే మేము చదువుచున్నామో ఆ దేవుని స్తుతించుటకు మరియు తల వంచి ప్రార్థించుటకు రెండు మార్లు మేము ఆపితిమి. మా అయోగ్య జీవితములో అతని సహనము, కనికరము మరియు ప్రతి ప్రేమ చిహ్నముల కొరకు మేము కలసి దేవునికి వందనములు చెల్లించితిమి. జీవించుచున్న దేవుని స్పందించు ఆవశ్యకమైన సన్నిధిని గ్రహించినపుడు మేము సంతోషముతో నింపబడితిమి.

నా స్నేహితునికి ఆ దినము ప్రత్యేకముగా గుర్తుంచుకొనదగినది. సరిగ్గా ఒక సంవత్సరమునకు ముందు మేము ఇపుడు కూడి ఉన్నట్లుగా నివసించుటకు అనుకూలము కాని పూర్తిగా విరుద్ధమైన ఒక ప్రత్యేక భోగ గదిలో అతడు ఒంటరిగా కూర్చొని ఉండెను.

ఆ సమయములో అతని చుట్టు ఉన్న అందము అతనికి సంతోషము ఇవ్వలేదు. అతడు నివసించుటకు నిజమైన ఇష్టములేని నిరాశ అతనిలో ఉండెను. అతని వ్యక్తిగత సంతోష అన్వేషణ కొరకు అతడు జంతు ఉద్వేగములు తన మానవ జీవితములో అనుభవించెను. మత్తు పదార్థములైన కోకైన్ అలవాటు అతనికి అదృష్టమైనది. సారాయి వంటి మత్తు పదార్థములు అతని దిన చర్యలో ఒక భాగము అయినవి. కొన్ని సంవత్సరములుగా అతడు యూరప్ మరియు ప్రపంచంలోని ధనవంతులలో ధనవంతులైన వారితో సంబంధము పెట్టుకొనెను. కాని ఆ రోజు రాత్రి అతడు ఒంటరివాడు, తన ఒంటరితనములో అతడు ఆలోచించినట్లుగా బెదురు కల్గించు భయంకరమైన ప్రపంచ పరిస్థితి అతని మనస్సులో ఇంకా నిరాశ కల్గించినది. అతనికి తప్పించుకొను ఏ మార్గము కనబడలేదు.

ఉద్రేక పట్టుదలతో అతని చేతి తుపాకీని నింపి కణతలకు గురిపెట్టి ట్రిగ్గరు నొక్కెను. మరచిపోయిన స్థితి నుండి " 1/8 వంతు అంగుళము" మాత్రమే అని "అపుడు నా బాధ ఎప్పటికి అంతము అవును" ఆలోచించుచుండెను. సెకండులోని ఒక భాగములో (నా స్నేహితునికి ఎలా జరిగిందో తెలియదు) దూరదర్శిని కార్యక్రమము మారినది. భవిష్యత్తు యొక్క నిరీక్షణను గూర్చిన పరిశుద్ధ గ్రంథ వర్తమానము అతడు వినుచున్నట్లు గ్రహించెను. సంపూర్ణ ఒంటరితనమునందు

మద్యరాత్రి సమీపించినపుడు అతడు నేలమీదపడి జీవించుచున్న దేవుని క్షమాపణ, కనికరములను కోరెను.

నా స్నేహితుని జీవితమును దేవుని శక్తి సంపూర్ణముగా మార్చివేసినది. ఆ కారణము చేత నేను క్లుప్తముగా వివరించిన కొద్దిపోలికలు నా యెదుట నున్న మనిషి కలిగి ఉండెను. అతని పుట్టుకకు ముందు అతని తల్లిదండ్రులు అతని కోసము ప్రార్ధించారు. ఒక యువకునిగా అతడు పరిశుద్ధ గ్రంథమును చదివినప్పటికీ దాని వర్తమానమును నిజముగా తీసుకొనుటకు అతడు తిరస్కరించెను. అతని ఐశ్వర్య అవసరముల ప్రపంచములో అతడు దేవునికి వ్యతిరేకముగా తిరుగబడి నమ్మలేని నైతిక విచ్చలవిడిలో నడుచుకొనెను.

అతడు తుదకు దేవుని కనుగొన్న ఆ జ్ఞాపకముంచుకొనదగిన రాత్రి నా స్నేహితుడు ఒక అందమైన పుస్తకమును తీసుకొని వచ్చెను. అది తెల్లని ఖాళీ పేజీలను కలిగి ఉండెను. ఆ దినము నుండి అతని జీవితములో ముఖ్యమైన సంఘటనలను లిఖించ ఉద్దేశించెను. అయినా ఆ బహుకాలము మరియు వ్యర్ధమైన సంవత్సరముల జీవితములో ఒక యోగ్యమైన ప్రవేశము మాత్రమే వ్రాయబడినది.

విషయమేమనగా నా స్నేహితుడు ఆ సంవత్సరములన్నిటిలో జీవించుచున్న దేవునికి తన వెనుక భాగము అయిన వెన్నును త్రిప్పి, క్రొత్త మరియు అసంతృప్తియైన అబద్ధ ఆత్మీయ ప్రమాణమును చేసెను. అది దినసరి జాతకము మరియు అదే తలంపులతో ఉండే రాక్ సంగీతము మరియు అలాంటి సంగీత కచేరీలలో ఇష్టము మొదలయ్యెను. అతడు త్వరగా రహస్యపు గుంపుల విద్యలలో చిక్కుకొనెను. తర్వాత యోగాతో అతని ఆకర్షణ అపాయకర హిందూ తత్వశాస్త్ర ధ్యానం మరియు తుదకు తూర్పు దేశముల మాయ రహస్యములలో చిక్కుకొనెను. అతని ఆ గోదుమ రంగు తోలు పుస్తకములో యోగ్యమైన ఒక అనుభవ ప్రవేశము ఆ సంవత్సరములలో లేనేలేదు. దేవునిని సంధించిన ఆ జ్ఞాపకార్ధమైన రోజు వరకు దాని పేజీలు శూన్యత్వబాధతో తెల్లగానే మిగిలిపోయినది.

ఆ రాత్రి నా స్నేహితుడు తన మొట్ట మొదటి ప్రవేశమును వ్రాసి పెట్టెను. అతడు వ్రాసిన దానిని చదివే సంతోషము నాకు కల్గినది. ప్రేమించే దేవుని చేత రక్షింపబడిన ఒక కోరికగల మనుష్యుని యొక్క పవిత్రమైన మరియు ఆత్మీయ వృత్తాంతము. నిజముగా అది అందమైనది. మహా కరుణతో దేవుడు మారని సత్యము మరియు అద్భుత ప్రేమచేత అతని ఆత్మీయ గ్రుడ్డి తనమును తీసివేసి, మరణము, నిరాశ నుండి అతనిని విడిపించెను.

దానికి కారణం పరిశుద్ధ గ్రంథము అని పిలువబడే పుస్తకములో దేవుడు తనను తాను ప్రత్యక్ష పరచుకొనినట్లు నా స్నేహితుని యొక్క గ్రుడ్డితనము వంటి మనిషి యొక్క ఆత్మీయ కలవరము. నమ్మదగిన ఆత్మీయ ఉపదేశకుడైన పరిశుద్ధగ్రంథము నుండి నీవు త్రిప్పబడినట్లయితే నిన్ను నీవు భ్రమపరచుకొని మరియు తప్పులో మూసికొందువు. కాని దేవుని కొరకు నీ అన్వేషణను బోధింపబడే మనస్సుతో పరిశుద్ధ గ్రంథము వైపు త్రిప్పినచో అది నీకు అవసరమై ఉన్న ఆత్మీయ వెలుగు మరియు వెళ్ళు దిశ కలిగి ఉన్నట్లు నీవు గ్రహింతువు.

దేవుడు తెలియజేసినట్లుగా దేవుని యొక్క వాక్యము ద్వారా మాత్రమే మనము దేవుని గూర్చిన స్వచ్ఛమైన గ్రహింపును పొందుదుము. ఈ పుస్తకములో లోకమునకు వెలుగైన దేవుని యొక్క వాక్య సత్యమునకు మనము పరిచయం చేయబడ్డాము.

దేవా నీ వాక్యము నివసించును

మరియు మా పాద అడుగులను నడిపించును

ఎవరైతే ఆ సత్యమును నమ్ముదురో వెలుగును మరియు
సంతోషమును పొందుదురు.

## తలంచుటకు స్వల్ప విరామము.

1. ఏ విధమైన వ్రాత ప్రతులు లేదా పవిత్రముగా వ్రాయబడిన వాటితో పరిశుద్ధగ్రంథ భవిష్యత్తు సంఘటనలు ముందుగానే చెప్పబడు కచ్చితముతో పోల్చబడునవి ఉన్నాయా?
2. పరిశుద్ధగ్రంథ వర్తమానమును వినుట ద్వారా తమ జీవితములు మార్చబడిన జనులను నీవు వ్యక్తిగతముగా ఎదుగుదువా?
3. పరిశుద్ధ గ్రంథపు విశేష ఏకత్వము ఉన్న బోధనలను నీవు ఎప్పుడైనా తగ్గించితివా మరియు వాటిని ఆయా సమయములలో నిష్కపటమనస్సుతో చదువుట అశ్రద్ధ చేసితివా?

మమ్ములను పరలోక మరియు భూలోక సమస్యలు
కలసి ఒక్కసారిగా ఎదుర్కొన్న దేవుడు ఉన్నాడని, అతడు
ఎలా ఉంటాడని మరియు మనము నీతి మంతులుగా
అతని గూర్చి ఏమి చేయాలి అనే వీటికి దేవుని
సమస్యలతో పోల్చదగినది ఏదియు లేదు.

*- ఎ. డబ్ల్యు టోజర్*

అధ్యాయము 3

# దేవుడు ఎలాంటి వాడై ఉన్నాడు?

జీవితములో కొన్ని మార్లు అనేకమంది "దేవుడు ఎలాంటి వాడై ఉన్నాడు" అని అడిగి ఉండవచ్చును. దేవుడు ఈ ప్రశ్నకు జవాబును ఇచ్చినప్పటికీ మరి కొందరు దేవుడు తనను గూర్చి పరిశుద్ధ గ్రంథము ఏమి చెప్పెనో చదువుటకు బదులుగా ముఖ్యముగా వారు చింత మరియు వారి ఊహలపై ఆధారపడుదురు.

ఈ ప్రజలు పరిశుద్ధగ్రంథ వివరణను నిశ్చయముగా మార్చివేయుదురు. అయితే దేవుడు ఇలా చెప్పెను. "దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" (ఆదికాండము 1:26) కాని వారు "మన పోలికలో దేవుని సృష్టించుదాము" అని అందురు. "వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు, పక్షుల యొక్కయు, చతుష్పాద జంతువుల యొక్కయు, పురుగుల యొక్కయు, ప్రతిమ స్వరూపముగా మార్చిరి" ( రోమా 1:23). మనుష్యుని చేత కల్పింపబడిన ప్రతి "దేవుడు" కేవలము శక్తిలేని వారు కొన్నిసార్లు వింతయైనవారు.

ఒక వ్యక్తి ఎంత తెలివి గలవాడైనప్పటికీ లోక జ్ఞానము చేత జీవించుచున్న దేవునిని ఎప్పటికీ కనుగొనలేడు. "దేవుని

జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానము చేత దేవునిని ఎరుగకుండిన...'' (I కొరంథీ 1:21). మానవ తెలివి చేత దేవునిగా ఉండుటకు అతడు చాల స్వల్పమైనవాడు. ఇదియే కాక, దేవునిని కనుగొనుటకు మానవ తెలివి అవసరమే కాని అంతగా ఎక్కువ తెలివిలేని సామాన్యులు వారి దేవుని కొరకైన అన్వేషణలో నష్టపోవుదురు. ఇది సరియైనది కాదు.

దానికి విరుద్ధముగా ఆత్మీయ జ్ఞానము అందరికి అందుబాటులో ఉంది. అది ఒక ఆఫ్రికా దేశపు 'అనామక స్త్రీ' కి ఎంత అందుబాటులో ఉందో దానికి సరిసమానమైన 'విశ్వ విద్యాలయ అధ్యాపకునికి' కూడ ఉన్నది. ఎందుకంటె ఆత్మీయ జ్ఞానము విద్యా సంస్థలకు సంబంధించిన పద్ధతిలో పొందునది కాదు. దేవుని కొరకైన అన్వేషణలో వారికి దేవుని సహాయము అవసరమైయున్నదని వినయముగా తెలిసికొను ప్రజలందరికి అది అందుబాటులో ఉన్నది. "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయ చేయువాడు" (యాకోబు 1:5) ఈ విధమైన జ్ఞానము లోకానికి సంబందించినది కాదు కాని పరలోకమునకు సంబంధించినది. "అది లోకాధికారులలో ఎవనికి తెలియదు అది వారికి తెలిసియుండిన యెడల మహిమా స్వరూపియగు ప్రభువును సిలువ వేయక పోయియుందురు. దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండు ఆత్మను పొందియున్నాము" (I కొరంథీ 2:8,12).

పరిశుద్ధ గ్రంథము మత సంబంధమైన వ్యాసము మాత్రమే కాదు. ప్రాథమికముగా అది ఎలా దేవుడు తన గురించి మనుష్యునికి ప్రత్యక్ష పరచుకొన్నదానిగా వ్రాయబడినది. అతడు ఎవరని మరియు అతడు నీ జీవితములో ఏమి చేయవలెనని కోరుచున్నాడని నీకు దేవుడు మాత్రమే ఇవ్వగల ఆత్మీయ జ్ఞానమును నీవు గ్రహించవలసిన అవసరము ఉన్నది.

నీవు ఒకవేళ అతనిని అడిగిన యెడల అతడు తన్నుతాను నీకు తన పరిశుద్ధ వాక్యము ద్వారా చూపించును.

మా ప్రయాణములో మేము కొందరు అనుకున్నట్లు అసహజ స్థలములు అయినా మరియు వేర్వేరు ప్రజలలో లోతైన ఆత్మీయ అవగాహన మరియు పరిజ్ఞానమును కనుగొన్నాము. ఉదాహరణకు, ఒకరోజు దేవుని విషయములను గూర్చిన వారి విశ్వాసమును పంచుకొనుట మరియు ఇంకను ఎక్కువగా నేర్చుకొను శ్రద్ధ ఉన్న ఆఫ్రికా యౌవన బాలురు అయిన కొందరి గుంపులను కెన్యాదేశ పొదలలో కలుసుకొంటిమి.

భూమద్య రేఖాయుత సూర్యుడు పెద్దదైన, తీరకలేని రోజుకు ముగింపును తెస్తూ తొందరగా క్షితిజము క్రిందకి వెళ్ళిపోయెను. స్వల్ప విరామమునకు నేను ధూళిమయమైన కెన్యా దారి ప్రక్కనున్న ఒక రాయిపై కూర్చొగా నాకు పొదలలో ఒక కదలిక వినబడినది. ఆఫ్రికా బాలుని పెద్ద నల్లని కళ్లతో ప్రతిబింబించిన పూర్ణ చంద్రము అస్పష్ట కిరణమును చూచుటకు నేను తిరిగితిని. ఆ పదేళ్ళ బాలుడు వెంటనే నా ప్రక్కన వచ్చి రాయిపై కూర్చుండెను. మేము తొందరలోనే మంచి స్నేహితులము అయితిమి. ఎక్కడినుండియో ఇంకొందరు బాలురు వినపడే మా కంఠ ధ్వనిని విని మేము దేనిని గూర్చి మాట్లాడు కొనుచున్నామో వినుటకు వచ్చిరి. పరిశుద్ధగ్రంథము యొక్క వారి జ్ఞానము నన్ను ఎంతో ముచ్చట గొలిపినది.

"దేవుడు ఎందుకు మోషేకు తన ముఖమును చూచుటకు అనుమతి ఇవ్వలేదు?" అని నా చిన్న స్నేహితుడు అడిగాడు.

అలాంటి ప్రశ్న చేత ఆకర్షింపబడి, దేవుని ఎదుట మోషే చేసిన ప్రార్థన చిన్న జోయెల్‌కు జ్ఞాపకము ఉన్నదా అని అడుగుచూ నేను దానికి ప్రత్యుత్తరము ఇచ్చితిని. దేవుడు అతనితో ఇలా చెప్పెను. "నేను నా చెయ్యి తీసిన తరువాత నా వెనుక పార్శ్వమును చూచెదవు కాని నా ముఖము నీకు కనబడదని మోషేతో చెప్పెను'' (నిర్గమ 33:23).

అతడు చూడలేకపోయెను. "తర్వాత నన్ను మీకు జ్ఞాపకము చేయనివ్వు" అని నేను కొనసాగించి మోషే ప్రార్థనను గుర్తు చేసితిని "అతడు దయచేసి నీ మహిమను నాకు చూపుమనగా" (నిర్గమ 33:18). వేరు విధముగా మోషే దేవునిని నిశ్చయముగా అతడు ఎలా ఉన్నాడో తనకు చూపించమని అడిగెను. ఏమైనా ఈ విన్నపము ఒక సమస్యను తెచ్చినది అని దేవునికి తెలుసు. ఎందుకంటె మోషే ఊహించు లేక గ్రహించు దానికంటె దేవుని మహిమ గొప్పది. దేవుడు హెచ్చరించినట్లుగా దేవుని ప్రకాశించు మహిమ పరిశుద్ధత, తేజస్సు హరింపజేయు శక్తిగలవి. "మరియు ఆయన – నీవు నా ముఖము చూడజాలవు, ఏ నరుడును నన్ను చూచి బ్రదుకడనెను" (నిర్గమ 33:20).

దేవుని మహిమను చూచుట ఎంత ఉద్వేగ భరితమైనదో మోషే తెలుసుకొనలేదు. ఏమైనప్పటికీ దేవుడు మనుష్యుని తన వద్దకు తెచ్చుకొన కోరిక కల్గి స్వయముగా తనే ప్రత్యక్షపరచుకొను దేవుడు కనుక ప్రవక్తయైన మోషే భరించగల్గినంత దేవుడు తనను చూపించెను. ఒకవేళ దేవుడు తనను ఎక్కువగా కనపర్చుకున్నచో మోషే దేవుని సన్నిధి యొక్క ప్రకాశము చేత సంపూర్ణముగా నాశనము చేయబడి ఉండేవాడు. దేవుడు మోషేను దాటిపోవునపుడు అతని నుండి తన పూర్ణ మహిమను దాచిపెట్టెను. అయినా కూడ దేవుడు మోషేకు ఆశ్రయము కల్పించవలసి వచ్చినది. "నా మహిమ నిన్ను దాటి వెళ్ళువరకు నా చేతితో నిన్ను కప్పెదను" (నిర్గమ 33:22).

భూమధ్యరేఖ వద్ద నివసించుచున్న నా యౌవన స్నేహితులు రక్షణ కవచము లేకుండ వారి కన్నులతో మిట్ట మధ్యాహ్న సూర్యుని ప్రకాశ వెలుగును తేరి చూడలేమని తెలుసు. చీకటి రాత్రిలో వెలుగు వలన పురుగులు ఆకర్షింపబడునని కూడ వారికి తెలుసు. ఆ వెలుగు ఆధారమునకు పురుగులు ఇంకా దగ్గరగా వచ్చినపుడు ఏమి జరుగును అని అడిగినపుడు, వారి ముక్తకంఠ జవాబు ఏమనగా "అవి

చంపబడును." వెలుగునకు ఎక్కువగా ఆకర్షింపబడిన కలుగు అపాయమును వారు స్పష్టముగా ఎరుగుదురు.

వారి ప్రశ్నకు జవాబును గ్రహించుటకు సహాయపడు మరొక దృష్టాంతమును ఆలోచించుటకు ప్రయత్నించితిని. పుట్టిన వారి చిన్న తమ్ముళ్ళు, చెల్లాయిలు పొత్తిగుడ్డలతో దట్టముగా చుట్టబడి భద్రపరచు తల్లి హృదయ ప్రేమ మరియు సున్నిత జాగ్రత్త నా క్రొత్త యౌవన స్నేహితులందరికీ తెలుసు. అపుడు నేను దేవుడు భూమిచుట్టు చుట్టిన పొత్తి గుడ్డను "నేను మేఘమును దానికి వస్త్రముగాను గాఢాంధ కారమును దానికి పొత్తిగుడ్డగాను వేసి... యోబు 38:9" గూర్చి చెప్పితిని.

(శాస్త్రజ్ఞులు దీనినే ఓజోన్ పొర అందురు. ఆక్సీజను (ప్రాణవాయువు) సూర్యుని అతినీల లోహిత కిరణములను ఈ అపాయకరమైన వాటిని శుభ్రపరచు మృదువైన దుప్పటివంటి రూపము. సూర్యుడు లేకుండ నిశ్చయముగా భూగ్రహము మీద జీవనము లేదు, కాని సూర్యుని నుండి వచ్చు అధిక శక్తి మరియు దాని కాన్సరు కారకముల నుండి దేవుడు ఈ సున్నిత జాగ్రత్త చేత ఆశ్రయము కల్పించెను.)

నేను సామాన్య పదములతో అది మనలను భయంకరముగా కాల్చబడు గాయములనుండి కాపాడునని వివరించుటకు ప్రయత్నించగా నా చిన్న స్నేహితులకు ప్రత్యేకముగా కనబడిన ఈ దేవుని పొత్తిగుడ్డ పై శ్రద్ధ కలిగెను. నేను చెప్పినదంతయు వారికి అర్థము అయినదో లేదో నాకు తెలియదు కాని వారి చిన్న హృదయాలు దేవుని ప్రేమ మరియు అతని మహిమకు సున్నితముగా ప్రతిస్పందించాయి. మరియు మాకు అమూల్యమైన ప్రార్థన సమయము కల్గినది. వారికి వ్యక్తిగత సాక్ష్యములో తెలిసినది ఏమనగా దేవుడు మోషేకు దేవుని కొరకైన అన్వేషణలో ఇచ్చిన సంరక్షణ వారికి కూడ కలదని సంతోషించిరి.

దేవుడు ఎలాంటి వాడై ఉన్నాడు అనే సంపూర్ణ గ్రహింపునకు దేవుడు మనకు అతని పేర్లను తెలిపెను.

పరిశుద్ధ గ్రంథములో ఎల్లపుడు పేర్లు ప్రత్యేకముగా ఎంచబడినవి. ఎందుకంటే వాటి అర్థము, పేరు కల్గిన వారి గుణము యొక్క నిశ్చిత విషయములు ప్రతిఫలింపజేయును. దేవునికి సంబంధించి ఉపయోగించిన ప్రతి పేరు కూడ ప్రత్యేక అర్థమును కలిగి, అతని దైవత్వ వ్యక్తిత్వమునకు సమములేని వైఖరిని తెలియజేయును.

పాత నిబంధనలో దేవుని కొరకు మూడు ప్రాథమిక పేర్లు ఉపయోగించబడినవి. యావే, ఎలోహిమ్ మరియు అదోనయ్. ప్రతి ఒక్కటి, ప్రత్యేకమైన విశేషము కల్గిఉన్నది. ఎలోహిమ్ మొదటగా ఉపయోగించిన పేరు మరియు రెండు వేలసార్లు చెప్పబడినది. యావే అతి ముఖ్యమైన పేరు అయితే ఎలోహిమ్ అయిన అతని పేరును గూర్చిన విశేషము, ప్రాముఖ్యత నిశ్చయముగా ఉంది. అదేమనగా దేవుడు మనం పొగొట్టుకోకూడదు అని కోరుచున్నాడు. ఇది ఏమై ఉంటుంది?

ఆంగ్ల భాషలో ఒకటిని గూర్చి మాట్లాడుటకు ఏకవచనమును ఉపయోగించి, ఒకటికంటె ఎక్కువను గూర్చి మాట్లాడుటకు బహువచనమును ఉపయోగిస్తాము. కాని హెబ్రీ భాషలో మరి అధికముగా సరియైనది, ఎందుకంటె అది రెండింటికి సంబంధించిన ద్వివచనమును మరియు రెండింటి కంటె ఎక్కువకు సంబంధించిన బహువచనమును ఉపయోగించును. ద్వి, బహువచనము (రెండు, మూడు లేదా అంతకంటె ఎక్కువ) లకు మధ్య బేధము పరిశుద్ధ గ్రంథములో దేవుని గూర్చి మొదటగా ఉపయోగించిన పేరు ఎంతో విశేషము కలది. ఏలోహిమ్ బహువచనములో ఉంది.

అయితే దేవుని గూర్చి పరిశుద్ధ గ్రంథము వివరణలో ఇంకొక స్పష్టమైన దానిని చెప్పుచున్నది. "ఇశ్రాయేలూ వినుము మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా" (ద్వితియోప 6:4).

పరిశుద్ధ గ్రంథములోని మొట్టమొదటి వచనములో దేవుడు మనుష్యునికి తన ప్రత్యక్షత, మనకు ముగ్గురు ఒకరిలో ఉన్న మరియు

ఒక్కరు ముగ్గురులో ఉన్న తలంపులో దేవుని గూర్చి పరిచయం చేయబడినది. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆదికాండము 1:1). ఈ త్రిత్వ ఏకత్వములు కొన్ని మార్లు త్రిత్వముగా పిలువబడుచున్నాయి.

దేవుడు ఈ త్రిత్వ-ఏకత్వముల మొదటి సూచనకు మనము మరికొన్ని వాక్యములు చదివిన తర్వాత దేవుడు మానవుని సృజించిన వృత్తాంతమునకు వచ్చెదము. దేవుని యొక్క త్రిత్వ-ఏకత్వ తలంపు నిశ్చయమైన విధముగా బలపరచబడినది. అపుడు "దేవుడు - మన స్వరూపమందు మనపోలిక చొప్పున నరులను చేయుదము" (ఆదికాండము 1:26). 'మేము' మరియు 'మన' అను రెండు పదములు ఆంగ్లములో బహువచనములు అనిన ఎవరు తప్పు పట్టరు. కాని దాని తర్వాతి వాక్యము చదివిన దేవుడు, తన... స్త్రీనిగాను పురుషునిగాను సృజించెను", తిరిగి 'తన' అను ఒకే ఒక వ్యక్తి మాత్రమే అని స్పష్టపరచుచున్నది. అయితే మనము 'ఒకటి' మరియు 'ఒకటి కంటె ఎక్కువ'ను గ్రహించాము, కాని ఇప్పటివరకు ఎలోహిమ్‌గా పరిచయం చేయబడిన ప్రతి విషయము దేవునికి సంబంధించిది.

ఇలాంటి దేవుని గూర్చి గ్రహించుట లోక జ్ఞాన సామర్థ్యమునకు మించినది. "దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము" (I కొరంథీ 2:12) అందుకే దేవుడు దానిని ఇచ్చెను. దేవుడు ఎలా ఉన్నాడు అను చిహ్నాములతో మొదలు పెట్టి, క్రమముగా అతడు తన రహస్య త్రిత్వ-ఏకత్వమును మరియు నిత్యమైన మహిమను ప్రత్యక్షపరచెను. ముగ్గురిలో ఒకరు మరియు ఒక్కరిలో ముగ్గురు, ఈ దేవుని దృగ్విషయమును గ్రహించిన తర్వాత నీ కొరకు దేవుని ప్రేమ యొక్క ఎత్తు, లోతు, మరియు వెడల్పు, పొడవులలో కొంతను అభినందించుటకు నీకు సహాయము చేయును.

అవును దేవుని యొక్క ప్రేమ గొప్పతనములో కొంతనైన మనము గ్రహించునట్లు సహాయమును దేవుడు మిగిలిన పరిశుద్ధగ్రంథము అంతట క్రమముగా తనను ప్రత్యక్షపరచుకొనెను. మనము తండ్రియైన దేవునికి, కుమారుడైన దేవునికి, పరిశుద్ధాత్మ దేవునికి పరిచయము చేయబడితిమి. అయితే దేవుడు తను మాత్రమే నిరంతరము ఒకే దేవుడిని అని తెలియజేసెను. మన మానవ మేధస్సుతో అలాంటి దృగ్విషయపు అంచులను మాత్రమే గ్రహించగలము. ఎందుకనగా జీవించుచున్న సత్యమైన దేవునిని కనుగొనుటకు పైకి చేరుకొనుట మనుష్యులకు అసాధ్యము. దేవుడు తనే చొరవ తీసుకొని తనను మానవునికి పరిచయము చేసుకొనెను.

మోషే కళ్ళనుండి దేవుని మహిమ, పరిశుద్ధత యొక్క సంపూర్ణ ప్రత్యక్షత మరుగు చేయబడినది. ఎలా అయినా, కుమారుడైన దేవుని వ్యక్తిలో ఎలోహిమ్ మనిషి భరించగలిగినంత మాత్రమే తనను మనుష్యునికి ప్రత్యక్ష పరచుకొనెను. అందుకే మనము క్రొత్త నిబంధనలో చదివిన, "అంధకారములోనుండి వెలుగు ప్రకాశించునుగాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించు చున్నాము'' (2కొరంథీ 4:6).

యోహాను యేసుక్రీస్తు ముఖములోనికి తేరి చూచినపుడు అతడు ఇలా ప్రకటించెను."ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను, తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14).

ఆ తర్వాత యోహాను దేవునితో తన వ్యక్తిగత సంబంధమును గూర్చి వ్రాస్తు, అతడు యేసుతో నివసించి ఆయన యొక్క మనుష్యత్వములో ఏలోహిమ్‌ను కలిసికొనిన కారణమును బట్టి మాత్రమే ఈ విషయమును చెప్పెను. నిజముగా మోషే దేవుని, ఈ సృష్టి యొక్క దేవుని, నిత్యత్వము యొక్క దేవునితో ముఖాముఖి సంబంధము చేత అతడు స్పష్టము చేసెను.

ఈ అవశ్యకరమైన సమావేశము వినిపించునది, కనిపించునది మరియు స్పర్శనీయమైనది. "జీవ వాక్యమును గూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, యేయేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము" (I యోహాను 1:1).

యోహాను సువార్త ఎవరో ఒకరిని ఉద్ధేశించి రాసిన వేదాంతము కాదు. ఇది జీవించుచున్న దేవునితో ముఖాముఖి సంధియైన అతని వ్యక్తిగత సాక్ష్యము.

ఇది అంతయు నేడు నాకు ఏ విధముగా సహాయము చేయును? అని నీవు అడగవచ్చు, యోహాను ఈ ప్రశ్నకు వెంటనే సమాధాన మిచ్చుచున్నాడు. "మన సంతోషము పరిపూర్ణమవుటకై మేమీ సంగతులను వ్రాయుచున్నాము" (I యోహాను 1:4). మరియు ఆ ప్రకారమే నీ చేతులలో ఉన్న ఈ పుస్తకమును నీవు ఇపుడు చదువుచున్నావు. ఎందుకనగా ఒక స్నేహితుడు నీవు కూడ సంపూర్ణ సంతోషముగా జీవించుచున్న దేవునితో కలుసుకోవాలని మిక్కిలిగా ఆశించుచున్నాడు. "మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని వినిన దానిని మీకును తెలియజేయు చున్నాము. మన సహవాసమైతె తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది. మన సంతోషము పరిపూర్ణమవుటకై మేమీ సంగతులను వ్రాయచున్నాము" (I యోహాను 1:3,4). అందుకే యోహాను ఇలా వివరించుచున్నాడు.

అవును, ఒక చీకటి రాత్రి వెలుగును ఆకర్షించినట్లుగా దేవుని మహిమ యొక్క వెలుగు అతని వద్దకు మనుష్యులను ఇంకను లాగుచున్నది. దేవుడు ఎలాంటి వాడై ఉన్నాడో ఈ రోజు తెలుసుకొనుట నీకు కోరికగా ఉన్నచో నీవు కూడ మోషేవలె "నీ యొక్క మహిమను నాకు చూపించుము" అని ప్రార్థించుము.

## తలంచుటకు స్వల్ప విరామము

1. దేవుని కొరకు నీ అన్వేషణలో నీవు పరిశుద్ధ గ్రంథమును ఆలోచనగా పరికించి చదివితివా?
2. నీవు పరిశుద్ధగ్రంథమును చదువుచుండగా నీవు దేవునిని తనను నీకు ప్రత్యక్షపరచుకొనుమని అడిగితివా?

   ఒక సహాయకర ప్రార్థన: "ఓ దేవా, ఈ విశ్వమును సృష్టించి మరియు నన్ను ప్రేమించుచున్న దేవునివి నీవు అయినచో దయచేసి నిన్ను నాకు ప్రత్యక్షపరచుకొనుము మరియు వాగ్ధానము చేయబడిన మెస్సీయా (రక్షకుడు), నీ కుమారుడైన యేసుక్రీస్తును నాకు చూపించుము"
3. నీవు గ్రహించవలసినది ఏమనగా దేవునిని నీవు నిజముగా ఆరాధించుచున్నచో అతడు తప్పక ఇలా ఉండాలి: ‘అతడిని మానవ పరిశోధన చేత కనుగొనే నీ సామర్థ్యము కంటెను గొప్పగా ఉండాలి, అతనిని నీ మానవ మేధస్సుతో సంపూర్ణముగా గ్రహించు నీ సామర్థ్యము కంటె ఇంకా గొప్పదైన శక్తిని కల్గి ఉండాలి’ అని తెలుసుకున్నావా?

‘నేను మానవ సహజ గుణమును ఎంతో కొంత గ్రహించానని తలంచుచున్నాను. ప్రాచీన వీరులు అందరు మనుష్యులు అని నేను చెప్పుచున్నాను, మరియు నేను ఒక మనిషిని. కాని యేసుక్రీస్తు వంటివారు ఒక్కరును లేరు, అతడు మనుష్యుని కంటె అధికమైనవాడు’

– **నెపోలియన్**

అధ్యాయము 4

# ప్రజలను నిజముగా విభజించునది ఏమిటి?

నేటి యొక్క ప్రపంచము ఒక విశ్వ గ్రామముగా వర్ణించ బడుచున్నది. అయితే అది పరస్పర విరుద్ధమైన ప్రజల వంటి పొరుగు వారితో నింపబడుచున్నది కనుక ఈ విశ్వగ్రామము నివసించుటకు క్రమముగా అపాయకరమైన స్థలము అగుచున్నది.

ఉపరిభాగము మీద అది మానవాళిని రాజకీయముగా, ఆర్థికముగా, గృహసంబంధము మరియు పారిశ్రామికమైన వివిధ సమస్యల పరిస్థితులవలయముచేత విభజింపబడుచున్నట్లుగా కన్పించుచున్నది. ఈ సమస్యల పరిస్థితులు ప్రజలను పెరుగుచున్న నిరాశతో నలుగగొట్టుచున్నది, అయినప్పటికీ ఒకటి మాత్రము ఎల్లపుడు గొప్పదైన, కాని తక్కువగా గుర్తింపబడిగలిగి, మనస్సు విరిగిపోవుటకు కారణము అది మన ప్రపంచములో ఉండుటయే.

మొదటగా మనము ప్రజలమధ్య విభజనకు స్పష్టమైన కారణములను క్లుప్తముగా విచారించిన పిదప ప్రధాన కారణము పైన దృష్టి నిలుపుదుము.

## స్పష్టమైన కారణములు

రాజకీయముగా: రాజకీయ నాయకులు ఒకరినొకరు భయము మరియు సందేహములతో ఎదుర్కొందురు. సమాధానపరచలేని విషయములను ఎదుర్కొన్నపుడు, వారి దేశ భవిష్యత్తు రక్షణను సైన్యము వహించి అభయమిచ్చునని వారు నిరీక్షించుదురు.

అంతలో బాధ్యత గల పౌరులు శాంతిని మరియు రసాయనిక నిరాయుధీకరణకు అనుకూలముగా తమ కంఠస్వరమును ఎత్తుదురు. దీనికి వ్యతిరేకముగా, ఇవ్వదగిన శాంతి సమావేశములలో కొన్నింటిని మనము దూరదర్శినిలో చూచినవారు సాక్ష్యమిచ్చునది ఏమనగా పాల్గొనువారు కొన్నిమార్లు యుద్ధమునకు దారితీయు ఉద్రేకమును వారి ప్రవర్తనలో చూపుదురు.

ఆర్థికముగా: వర్షాభావము, కరువు, ఆకలి మరియు భూకంపం వంటి సహజ విపత్తులు ముఖ్యముగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచములో ఎల్లప్పుడునూ పెరుగుచున్న సమస్య. ఈ విపత్తులు ధనిక మరియు బీద దేశముల మధ్య గొప్ప ఆర్థిక వ్యత్యాసమును కల్గించి బాధను అధికము చేయును. సహాయంచేయ ప్రయత్నించిన అనేక ప్రజల త్యాగము మరియు మంచితనమునకు బదులుగా అనేక సార్లు ధనికులు ఇంకను ధనికులుగా మరియు బీదవారు ఇంకా బీదవారుగా అవుట ఒక దుఃఖకర పరిస్థితి.

గృహ సంబంధమైనది: నేడు పెళ్ళి–విడాకులు మరియు కుటుంబ జీవితపు తెగదెంపులు వంతులు వంతులుగా అంటువ్యాధుల వలె సర్వత్రా వ్యాపించుట బహిరంగ రహస్యము. లెట్ సోలే కన్నీళ్ళు నిండిన కళ్ళతో ఇట్లు అనెను. "నా ఇల్లు పడిపోయినది" నేను అతడు తన నాలుగు గోడల ఆఫ్రికా గుడిసె నాశనము చేయబడినదనే అర్థములో అన్నాడు అని అనుకున్నాను, కాని త్వరలోనే తెలుసుకున్నది ఏమనగా అతడు తన భార్య తనను విడిచి పోయినది అని నాతో సున్నితమైన రీతిలో చెప్పుట ఆ పడిపోయినది అను దానికి అర్థము అని వ్యక్తము అయినది. ఈ

రోజు అనేక గృహములు నాశనము చేయబడుచున్నాయి. (ఏమైనా తర్వాత అధ్యాయములో మనము చూడబోవుచున్నట్లు, ఎవరైతె తమ పెళ్ళిని స్థిరమైన కలయికగా చేసుకోవాలని కోరుకునే ఏ జంటకు అయినా దేవుని యొక్క ప్రేమ లభ్యము అవుచున్నది.

**పారిశ్రామికముగా**: పని చేయు స్థలములలో అసంతృప్తి మరియు ఒత్తిడిని గూర్చి వినుట మనకు అలవాటు అయినది. బ్రిటనులో 1985 వ సంవత్సర ఆరంభములో దుఃఖకరమైన పారిశ్రామిక ఘర్షణ ముగింపునకు తేబడినది. సమ్మెలు మరియు హింసాత్మక వీధి పోరాటములు ముగిసినప్పటికీ శ్రామిక కార్యనిర్వహణ సంబంధములు మరియు పారిశ్రామిక వర్గములలోనే దీర్ఘ కాలము నుండి ఉన్న కోపము మరియు పగ అలాగే కొనసాగి ఒక పచ్చి పుండువలె ఉన్నది. శ్రామిక కార్యనిర్వహణా అభిప్రాయ భేదముల ఫలమైన ఈ పరిస్థితికి 1904 లో ఇలాంటి పారిశ్రామిక కలవరము వేల్సులోని బొగ్గు గనులలోని దానికిని ఎంత వ్యత్యాసము. సొంత అనుభవముతో జాన్ పారీ ఈ సంఘటనలను చెప్పెను.

జాన్‌ను నేను మొట్టమొదట కలిసినప్పుడు అతడు గనులను త్రవ్వు ఉద్యోగమును చాలించిన 91 సంవత్సరముల వాడు. చాల కాలము నుండి ఉన్న "గనులను త్రవ్వువారి వ్యాధి" అను ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుచున్న సంపూర్ణ గ్రుడ్డివాడు. దక్షిణ వేల్సులోని అతని వినయమైన గనులను త్రవ్వువాని ఇంటిని నేను, నా భార్య సాధ్యమయి నప్పుడంతయును దర్శించితిమి. హృదయపూర్వక నవ్వుతో మరియు సంతోష ఉల్లాసముతో 1904 మరియు 1905 లో వేల్సు ఉజ్జీవ సమయములో పశ్చత్తాపము, దేవుని శక్తి కదలికతో ఏమి జరిగినదో వివరించి చెప్పుటకు జాన్ ఉద్వేగపడెను. ఆ సమయములో గనులు త్రవ్వువారు మరియు వారి యజమానులు జీవించుచున్న దేవునిని కలసికొనిరి. తక్షణ ఫలితముగా వారు యధార్థమైన ఐకమత్యము, పరస్పర నమ్మకం మరియు గౌరవమును కనుగొనిరి. 1905 మరియు 1985 మధ్య ఎంత బేధము.

జాన్ ఆ రోజులను తలపోయుచు సంతోషముతో మాట్లాడెను. అకస్మాత్తుగా మత్తు పధార్ధముల అవసరము లేని కారణమును బట్టి "సారాయి గృహములు" వ్యాపారములో నష్టపోయిన గణంకములను గుర్తు చేసెను. అతడు తన పనివారు ఏకముగా దేవుని స్తుతించుచూ, కీర్తించుచూ ఇంకా లోతైన సంతోష అనుభవములోనికి వెళ్ళుటను కూడ గుర్తు చేసెను. అతడు "ప్రజలు ఇంకా నన్ను చూచుటకు వస్తూ మరియు ఉజ్జీవము ఎక్కడ ఉండెను అని అడుగుటను" తలంచుకొని చిన్నగా నవ్వెను. "అది ఇప్పుడు ఇక్కడ ఉన్నట్లుగా అంతరంగములో ఉన్నది అని నేను చెప్పుచున్నాను" అని తన హృదయుమును తడుతూ జవాబునిచ్చెను.

## యదార్ధమైన ప్రధాన విభేదము

ఈ విభేదములు ఎంత లోతువైనప్పటికీ మానవాళిని భయపెట్టు స్థిరమైన రీతిలో మరొకటి బహుగా విభజించును. అనేక దేశముల ప్రశాంతను ప్రస్తుతము భయపెట్టు ఇది ఎంతో అపాయకరమైనది. ప్రజలు చివరకు వారి దేవుని గూర్చిన కలవర తలంపును బట్టి జనప్రియమగు చుండుట నీవు గ్రహించుము.

మానవాళికి తన ప్రత్యక్షతలో దేవుడు తన దైవత్వ ఉనికిని గూర్చిన సత్యములో ఎప్పుడూ రాజీపడలేదు. యేసుక్రీస్తు పుట్టుకకు ముందు అతడు నిజముగా ఉన్నట్లు ప్రజలు తనను తెలుసుకొనుటకు సహాయము చేయునట్లు ఒక గొప్ప వెలుగును పంపును అని దేవుడు వాగ్దానం చేసాడు. "చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు. మరణచ్ఛాయగల దేశనివాసుల మీద వెలుగు ప్రకాశించును" (యెషయా 9:2). ఈ వెలుగును గుర్తించుట ఎలా అని దేవుడు వివరములను కూడ ఇచ్చెను. "ఏలయనగా మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్యభారము ఉండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త,

బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు" ( యెషయా 9:6).

దేవుడు ఒక బాలుడు పుట్టబోవుచున్నట్లు మాత్రమే చెప్పినచో ఈ వివరణము గూర్చి నిస్సందేహముగా ప్రాముఖ్య అంతరార్థము ఏమియు లేదు. పిల్లలు జన్మించుట ఎల్లపుడునూ సాధారణ విషయమే. కుమారుడు ఇవ్వబడే వాగ్ధానమునకు సంబందించిన విషయము కాకపోయిన యెడల ఒక బాలుడు జన్మించుననే ఈ లిఖితమైనది సాధారణమై ఉండెడిది. ఏమైతే ఒకప్పుడు ప్రవచనమై ఉండెనో అది ఇపుడు చరిత్ర, ఎందుకంటె దేవుడు ఏమైతే జరుగునని చెప్పెనో అదే జరిగినది. భూమి మీద ఒక బాలుడు జన్మించెను. పరలోకము నుండి ఒక కుమారుడు ఇవ్వబడెను.

బహుమాన కుమారుడైన బాలుడు జన్మించినప్పుడు చీకటిలో తడుముకొనుచున్న ప్రజల కొరకు దేవుడు వెలుగును పంపెను. మన కన్నుల నుండి దేవునిని మరుగుపరచే చీకటిని మరియు సందేహమును నేడును ఆ వెలుగు ఇంకా పారద్రోలుచూ ఉన్నది.

దేవుని ఏకైక కుమారుని జన్మము మరియు ఇతరులైన అందరి నుండి అతనిని వేరుపర్చుటకు దేవుడు తన కుమారుని పుట్టుక అద్భుతమైన చిహ్నము చేత వాస్తవ నిరూపణ చేసి ప్రత్యేకపర్చెను. "కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అను పేరు పెట్టును" ( యెషయా 7:14).

ఇమ్మానుయేలు "దేవుడు మనకు తోడు" అను అతని పేరే ఎంతోఆశ్చర్యకరమైనది. మరియు ఈ పేరు ద్వారా ఏమైతే పరిశుద్ధ గ్రంథములో తెలుపబడినదో అది లిఖించబడినట్లుగా మంచి వర్తమానము ఎలా ఇతర మతములన్నిటి బోధనల నుండి ప్రత్యేకము అని మనము మెచ్చుకొని అభినందించుటకు మొదలు పెట్టుదుము.

అట్లుండగా తప్పుడు మతములు మానవుడు ఎలా పైనున్న దేవునిని చేరగలడని చూపించుటకు ప్రయత్నము చేయును. దేవుని యొక్క లేఖనములైన పరిశుద్ధ గ్రంథములో దేవుడు ఎలా క్రింద మానవుని చేరినాడు అని చూపించును.

పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడినట్లుగా, దేవుడు తన విశాల శిరస్సును గ్రహము మీద స్థాపించి చూచినపుడు ఒక కన్యక గర్భము ధరించి ఉండెను. మరియు ఆ రోజు విశ్వపు సృష్టికర్త కాలగతులలో భాగముగా అవుటకు సమ్మతించుట ఇపుడు చరిత్ర యొక్క ముఖ్య విషయము. "ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై – దావీదు కుమారుడవైన యేసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది" (మత్తయి 1:20). మరియు యేసు పుట్టి యౌవనుడుగా పెరిగిన తర్వాత విరుద్ధమైన సందేహకుల సమక్షములో తన దైవత్వమును ఇంకను ఈ విధముగా బయలుపరచెను." నేనును తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను (యోహాను 10:30).

అపొల్లో XV(15) యొక్క జిమ్ ఇర్విన్ అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు ఇలా వ్రాశాడు. "మనుష్యుడు చంద్రుని మీద నడచుటకంటె దేవుడు భూమి మీద నడచుట ఎంతో ప్రాముఖ్యమైనది" నిశ్చయముగా దేవుడు నిత్యత్వము నుండి కాలములోనికి అడుగులు వేసిన ఆ అద్భుత క్షణము మనుష్యుడు ఆకాశములో సాధించిన ఏ పరాక్రమ కార్యముతో సరిపోల్చబడలేదు.

ఒక బాలుడు జన్మించును మరియు ఒక కుమారుడు ఇవ్వ బడును అను ప్రవచనము తర్వాత ఈ ప్రత్యేకమైన వ్యక్తి యొక్క ప్రవచనముల ఆరంభము మరి ఎక్కువగా వివరింపబడిన దానిని అనుసరించును ''ఏలయనగా మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహింప బడెను. ఆయన భుజము మీద రాజ్యభారముండును.

ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు ( యెషయా 9:6). "ఇది మొదలుకొని మితి లేకుండ దానికి వృద్ధియు, క్షేమము కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును. న్యాయము వలనను నీతి వలనను రాజ్యమును స్థిరపరచుటకు అతడు సింహాసనాసీనుడై రాజ్యపాలన చేయును. సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తి కలిగి దీనిని నెరవేర్చును" ( యెషయా 9:7). నిశ్చయముగా ఒకరు విజయవంతమైన ప్రపంచ పాలకుడు కావాలంటె ఇలాంటి భయభక్తుల కలయిక అయిన శక్తి, ఉద్దేశము కోరదగినవి. ఈ ప్రస్తుత ప్రపంచములో కూడ మనము ఎవరైతే సరియైన దానిని చేయుటకు జ్ఞానము కల్గి ఉండుట మాత్రమే కాక, దానిని చేయుటకు కూడ శక్తి ఉన్న నాయకుల కొరకు వెదుకుచున్నాము. ఏ చర్య తీసుకొని ఉండవలసిందో కొందరు నాయకులకు తెలిసి ఉండవచ్చు కాని చరిత్రలో ఏ నాయకుడు శాశ్వతమైన శాంతి స్థితిని స్థాపించుటకు శక్తిని, జ్ఞానమును కల్గి ఉండలేదు.

ఈ ప్రపంచమునకు స్థిరమైన శాంతిని తెచ్చుటకు సమాధాన కర్త జ్ఞానము మరియు శక్తి, రెండింటిని కల్గి ఉన్నాడు. భూగ్రహమును పరిపాలించుటకు యేసు ఒకరోజు తిరిగి వచ్చును. ఆ రోజు ఆరంభము అయినపుడు ప్రతి ఆయుధ కర్మాగారము మూసివేయబడును. ప్రేలు ప్రతి కేంద్రక బాంబు నిరుపయోగము చేయబడును. ప్రతి సరిహద్దు సంరక్షుడు మరియు సైనికుడు క్షేమముగా ఇంటికి పంపివేయబడును.

మనుష్యుడు మానవాళిని ఎంతో మిక్కిలి నిరాశతో పాలించిగలడో ఇదివరకే నిరూపించినాడు. సమాధాన కర్తయైన అతని విశ్వవ్యాప్తి రాజ్యపు యొక్క రాజదండ అధికార క్షణము కొరకు అందరికిని శాంతి మరియు న్యాయము కొరకు వేచి యుండవలెను. అపుడు మనుష్యులు, "వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను, తమ యీటెలను

మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు, జనము మదికి జనము ఖడ్గమెత్తక యుండును, యుద్ధము చేయ నేర్చుకొనుట ఇక మానివేయును. ఆ ప్రశాంత దినమున "ఏలయనగా సముద్రము జలములతో నిండి యున్నట్టు భూమి యెహోవా మహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును." (హబక్కూకు 2:14). నిత్యత్వము యొక్క దేవుని సంతృప్తిపరచుటకు చరిత్రకు మరొక ముగింపు లేదు.

యేసుప్రభువు దర్శకత్వము క్రింద ఉండే ఆ విశ్వశాంత దినమునకు ముందు లోతైన మరియు వాస్తవమైన విభజన ప్రజలలో స్పష్టముగా కనబడును. వచ్చే ఆ పోరాటము యేసుక్రీస్తు వ్యక్తి చుట్టు కేంద్రీకృతమై ఉండును. అందువలన నీవు అతడు ఎవరు, అతడు ఎందుకు వచ్చాడు మరియు అతడు ఇక్కడ ఉన్నప్పుడు నీకోసం ఏమి చేసాడు అనే నిశ్చయ గ్రహింపు కలిగి ఉండుట చాల ప్రాముఖ్యము.

ఆదికాండము మరియు యోహాను సువార్త పుస్తకములు ఒకే విధముగా ఆరంభమగును. ఆదికాండములో మనము ఈ విధముగా చదువగలము: "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆదికాండము 1:1). యోహాను సువార్తలో మనము ఈ రీతిగా చదువువచ్చు: "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను" (యోహాను 1:1). ఏలోహిమ్‌గా పిలువబడే దేవుడు యోహాను సువార్తలో వాక్యముగా ఆరోపింపబడెను. ఏలోహిమ్ వాక్యమై ఉన్నాడు మరియు తన సొంత సృష్టి మద్య నడచుటకు శరీరముతో తనను కప్పుకొనెను.

వాక్యము శరీరమై మన మద్య నివసించెను. ఈ భక్తి పూర్వక వివరణ దాని సంపూర్ణ గ్రంథములో ఈ విధముగా చదవబడుచున్నది: "ఆదియందు వాక్యముండెను వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను.

కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయన లోకములో ఉండెను, లోకమాయన మూలముగా కలిగెను. గాని లోకమాయనను తెలిసికొనలేదు. ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను. ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:1-3, 10-12,14).

అనేక శతాబ్దములకు పూర్వము మోషేవలె మరియు అన్ని కాలముల ప్రజలవలె శిష్యుడైన ఫిలిప్పు కూడ దేవుడు ఎలాంటి వాడై ఉన్నాడని తెలుసుకొనుటకు ఆశపడెను.

ఫిలిప్పు యేసుతో ప్రత్యేక విన్నపము చేస్తూ అతడు ఇలా అనెను: "అప్పుడు ఫిలిప్పు – ప్రభువా, తండ్రిని మాకు కనబరచుము, మా కంతే చాలునని ఆయనతో చెప్పగా" (యోహాను 14:8). ఆశ్చరవము కలుగునట్లుగా యేసు ఇలా జవాబిచ్చెను: "యేసు ఫిలిప్పూ, నేనింత కాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనపరచుమని యేల చెప్పుచున్నావు?" (యోహాను 14:9) ఇలాంటి ఆశ్చర్యకరమైన జవాబు యేసే దేవుడై ఉంటె తప్ప అతనిని తెలివిలేని వానివలె లేక మోసపుచ్చువానిగా చేయును. మొదటి ఇద్దరిలో ఏ ఒక్కరు కూడ తీవ్రముగా అతనిపై నేరము మోపలేరు. ఒకవేళ అతడు దేవుడై ఉండక పోయినచో అతడు ప్రపంచము ఎప్పటికైనా తెలుసుకొను అతి పెద్ద వంచకుడు అగును. అందుచేత మనము యేసును చూచినప్పుడు దేవునిని చూచినట్లుగా అంగీకరించాలి.

ఈ ముఖ్యాంశము వద్ద యేసు ఎవరు – అను ప్రకటన ప్రజలు సహజీవనము నుండి విభజింపబడుట మొదలుపెట్టుచున్నారు. ఒక అర్థములో యేసు ఇలా చెప్పుట ఎంతమాత్రము ఆశ్చర్యమైనది కాదు – "నేనును తండ్రియును ఏకమై యున్నామని వారితో చెప్పెను" (యోహాను 10:30), కొందరు దేవుని కొరకైన తమ అన్వేషణకు జవాబును అతనిలో కనుగొనిరి. మరికొందరు దేవుడు తనను తాను ఈవిధముగా తగ్గించుకొను సాధ్యమైన గ్రహింపు లేని వారు విరోధముగా ప్రతి స్పందించిరి. యేసు కొందరిని ఆకర్షించాడు కాని మరికొందరి మనస్సును విరిచివేసెను. అతనిని వెంబడించిన వారు కొందరు ఉన్నప్పటికీ ఇంకొందరు అతని మరణమునకు కుట్రపన్నిరి.

యేసు తన జీవిత కాలములో కూడ ప్రజలను విభజించెను. అతడు స్పష్టముగా ఇలా వివరించెను. "నా పక్షమున నుండనివాడు నాకు విరోధి" (మత్తయి 12:30).

ఏమైనప్పటికీ మొట్టమొదటి ప్రతిస్పందన స్థిరమైన ప్రత్యుత్తరము కానవసరము లేదు.

ఎవరైతే యేసు విరోధిగా ఉన్న ఒక మనుష్యుడు అతనిని వెంబడించువానిగా త్రిప్పబడుటను మనము విచారించుదము. ఒక యూదా మత బోధకుడు అయిన సౌలు తన తొలి దినములలో యేసు యొక్క అనుచరులను హింసించుట మరియు వారి మరణమునకు కూడ సమ్మతించునంతగా వారిని ద్వేషించెను. కాని మారు మనస్సు పొందిన తర్వాత అతడు తన మిగిలిన సంవత్సరములన్నియును యేసును తన ప్రభువుగా మరియు యజమానిగా గౌరవించుటకు వినియోగించెను. తుదకు అతడు క్రీస్తు యెడల అతని భక్తి వలన గొప్ప వేదనను సంతోషముగా అనుభవించెను. ఈ భిన్నాభిప్రాయము ఏమి చేసినది?

పౌలు దమస్కుకు ప్రయాణము చేయుచున్నప్పుడు, అతడు "గొప్ప వెలుగును" చూచెను. ఆ వెలుగు అతడు తాత్కాలికముగా గ్రుడ్డివాడు అవునంతటి ప్రకాశవంతమైనది. ఏమైనా పౌలు అంతరంగిక జ్ఞానమువల్ల అతడు దేవుని సమక్షములో ఉన్నట్లు తెలిసికొనెను.

యోహోవాకు గ్రీకు పదమును ఉపయోగిస్తూ ఇలా అడిగెను. "ప్రభువా, నీవెవడవు" దేవుడు ఇలా జవాబిచ్చెను: "నేను నీవు హింసించుచున్న యేసును" (అపొస్తులుల కార్యములు 9:5). ఆ రోజు అతడు యెహోవా మరియు యేసు ఒకరే అని తెలుసుకున్నాడు.

ఈ ప్రత్యక్షత పౌలును యేసు యొక్క విరోధిగా ఉండుట నుండి అపొస్తలుడైన పౌలునకు మార్చినది. ఆ రోజు నుండి అతడు తన జీవితమును యేసు ప్రభువునకు సంపూర్ణముగా సమర్పించుకొనెను. అతడు తన విశ్వాసము కొరకు బాధ పడినప్పటికీ, దేవుడు భూగ్రహమును దర్శించెను అను మంచి వార్తను వ్యాపింపజేయుటకు తన మిగిలిన జీవితమును వినియోగించెను. పౌలు యొక్క జీవితములో యేసు క్రీస్తు సత్యము అతనిని అన్ని కాలములలో అతి గొప్ప వాడైన మత ప్రచారకునిగా మార్చివేసినది. అతని పత్రికలు అన్నియును ప్రభువైన యేసుక్రీస్తుచేత మరియు అతని కొరకే సమస్తము సృష్టింపబడినవి అనే దృఢనమ్మకముతో నింపబడినవి. "ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను" (కొలస్సీ 1:16).

మనము చూచినట్లుగా పరిశుద్ధ గ్రంథము నజరేతువాడైన యేసును మొర్మనులు, యెహోవా సాక్షులు మరియు అనేకులు నమ్ముచున్నట్లు దేవుని యొక్క ఒక కుమారుడు మాత్రమే కాక కుమారుడైన దేవుడు అని ప్రకటించుచున్నది. లేక ఇస్లాము

బోధించునట్లు అతడు దేవుని యొక్క ఒక ప్రవక్త మాత్రము కానేకాదు. తప్పుడు బోధనలతో కలిసికొను అలాంటి గుంపులలో అనేకులు ఒక ప్రయత్నముగా దేవుడు ఇచ్చిన తన యొక్క ప్రత్యక్షతను నిరాకరించుటకు ఎన్నుకొనుచున్నారు. ఇదే "సర్వాంగీకారము"గా పిలువబడుచున్నది. ఇది వెబ్‌స్టర్ నిఘంటువులో "వేరైన నమ్మకములను కలుపుటకు ప్రయత్నము" అని నిర్వచింపబడినది.

ఉదాహరణకు హిందువులు యేసును వారి అనేక ఇతర దేవుళ్ళతో కేవలము వాటి గూటిలో ప్రక్కగా అతనిని కూడ చేర్చుట ద్వారా ఒప్పుకొందురు. నిజమైన మరియు జీవించుచున్న దేవుడైన ఏలియా యొక్క దేవుడు బయలు యొక్క అన్య దేవతా విగ్రహములను ఎదుర్కొన్నప్పుడు మనము సరిగా జ్ఞాపకము చేసికొన్నచో అతని యెదుట వారి ముఖములు సాగిల పడినట్లుగా వారిని అతడు క్రింద పడగొట్టెను. అదే విధముగా మానవుడు చేసిన, రూపింపబడిన ప్రతి దేవుడును ప్రభువైన యేసు క్రీస్తు ఎదుట పడిపోవలసిందే. ఎందుకనగా అతడు తండ్రితో మరియు పరిశుద్ధాత్మతో శాశ్వతముగా ఉన్న కుమారుడైన దేవుడు.

ఒకసారి మనము యేసుక్రీస్తు దేవుడని గ్రహించిన పిమ్మట అతని కన్యత్వపు జన్మములో, అతని అనేక అద్భుత కార్యములలో, అతని మరణ పునరుత్థానములలో, పరలోకమునకు అతని ఆరోహణములో మరియు శక్తి మరియు మహిమతో భూమికి అతని శీఘ్రరాకడలో విశ్వసించుటకు మనకు ఎలాంటి కష్టము లేదు. ఎందుకనగా యేసు క్రీస్తు "నిజమైన దేవుడు" విశ్వమును దాని అన్ని సిద్ధాంతములు మరియు జీవన రక్షిత వ్యవస్థల సృష్టికర్త తన ప్రేమ మరియు విమోచనముల సొంత ఉద్దేశముల కొరకు అతడు తనే సృష్టించిన ప్రతి సిద్ధాంతములో అతిశయించును.

నజరేయుడైన యేసు వ్యక్తి చుట్టు ప్రపంచము విభజింపబడినది. ప్రత్యేకింపబడిన గుంపులు ఒకదాని నుండి మరొకటి కలిగియున్నవి, కలిగిలేనివిగా వేరు చేయబడినవి. రాజకీయముగా బలమైన మరియు రాజకీయముగా బలహీనమైన లేక దేశములు వేరైన భావములలో కూడ కల్గి ఉండవు. దేవుడు ఈ భూమిని దర్శించినపుడు సంభవించిన వాస్తవముగా ఉన్న విభజన మానవ జాతిని విభజించే ఇతర అన్ని వివాదాంశముల కంటె మరి ఎక్కువగా మూలాధారమైనది.

ఈ నిర్వచనీయమైన వివరణ వాస్తవములను బహు నాటకీయముగా రాసినవి కాదు. ఎందుకంటె ప్రభువైన యేసు తనే ఇలా అన్నాడు. "దేవుడు మీ తండ్రియైన యెడల మీరు నన్ను ప్రేమింతురు. నేను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చియున్నాను, నా అంతట నేనే వచ్చియుండలేదు, ఆయన నన్ను పంపెను. మీరేల నా మాటలు గ్రహింపకున్నారు? మీరు నా బోధ విననేరకుండుట వలననే గదా? మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆది నుండి వాడు నరహంత కుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాదు; వాని యందు సత్యమేలేదు. వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు." ( యోహాను 8:42:44.)

ఎలా విశ్వాసుల కుటుంబమునకు తండ్రి దేవుడై ఉన్నాడో అదే విధముగా అవిశ్వాసుల కుటుంబమునకు తండ్రిగా దుష్టుడైన సాతాను ఉండుట గ్రహించినపుడు అది ఆశ్చర్యకరముగా ఉన్నదా? ప్రతి ఒక్కరు దేవుని బిడ్డ కాడు. దేవుని కుటుంబములో లేదా సాతాను కుటుంబములో ఉండుట నీకు మరియు నాకు ఉన్న శాశ్వత మార్గాలుగా ఉన్నాయి.

దేవుని గూర్చిన నీ విశ్వాసము ఎంత నిజమైనప్పటికీ నీవు ఇంకా నిజమైన తప్పుగా ఉండవచ్చును. ఒక వ్యక్తి సత్యమైనవాడు అయిన అతడు ఎమైతే విశ్వసించునో అది ముఖ్యమైనది కాదు అని చెప్పుట అది ఒక అబద్ధము. అదే విధముగా నీవు విషమును అది మందు అని నిజముగా విశ్వసిస్తూ తినవచ్చును. అయినా కాని నీవు తప్పక మరణిస్తావు!

యధార్థముగా మానవ జాతి రెండు కుటుంబములుగా విభజింపబడినది. ప్రతి వ్యక్తి ఈ రెండు కుటుంబములలో ఏదైన ఒకటి లేదా రెండవ దానికి సంబంధించి యుండును. దేవుని యొక్క కుటుంబము లేదా దుష్టుడైన సాతాను యొుక్క కుటుంబవు. నీవు ఏ కుటుంబమునకు సంబంధించుదువు అని తెలుసుకొనుట బహు ప్రాముఖ్యమైనది. మరియు దేవుని యొక్క కుటుంబములో సభ్యుడు అగుటకు మొదటి మెట్టు దేవుడు ఎవరై ఉన్నాడు మరియు అతడు తన కుమారుడైన యేసును మనకు ఇచ్చుటకు ఏమి చేసాడు అని గ్రహించుట.

యేసు అనే పేరునకు "యావే రక్షణ అయి ఉన్నాడు" అని అర్థము. అందుకే దూత యోసేపుతో ఇలా చెప్పెను. "...తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అని పేరు పెట్టుదువనెను (మత్తయి 1:21).

## తంచుటకు స్వల్ప విరామము

1. నీవు నిజముగా ఉన్నంతవరకు దేవుని గూర్చిన నీ విశ్వాసము ఏమైనా గాని అది వాస్తవముగా ముఖ్యమైనదా?
2. ముగింపునందు ప్రజల మధ్య విభజనకు కారణము ఏమై ఉన్నది? అది రాజకీయమైనదా, ఆర్థికమైనదా, గృహ సంబధమైనదా లేక పారిశ్రామికమైనదా లేదా అది ఆత్మీయమైనదా మరియు శాశ్వతమైనదా?
3. ప్రభువైన యేసు వివరించిన రెండు కుటుంబములలో ఏ ఒక్క దానికి సంబంధించి ఉండాలని నీవు కొరుకొను చున్నావు?

నైతిక చెడుతనము యొక్క లోతైన అనుభవములో అధికమైన 'కాబోలు'ల కంటెను 'ఎమైనా'లో దేవుని యొక్క రక్షించే జ్ఞానము స్థిరముగా ఉండును.

*– డా॥ అర్నాల్డ్: రగ్బి బహిరంగ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు.*

అధ్యాయము 5

# వాస్తవ సమస్య ఏమిటి?

20 వ శతాబ్దపు ఆరంభములో అనేకమంది ఈ ప్రపంచ భవిష్యత్తును గూర్చి బహు ఆశతో కనిపెట్టుకొని ఉండేవారు. వారు శాంతి మరియు అభివృద్ధిల సువర్ణయుగములోనికి ప్రవేశింపబోతున్నట్లు నమ్మేవారు. అనేకులు ఈ క్రొత్త యుగపు ఆశీర్వాదములను ప్రతి దేశములో నిరాశ, వ్యాధి మరియు తీవ్రమైన దారిద్ర్యము కలుగజేసిన వర్ణింపలేని బాధ ఉన్న దేశములలో కూడ చూడవచ్చునని తలంచారు. కాని 1914 లో యూరప్ అంతటను యుద్ధపు హెచ్చరికలు ధ్వనించాయి.

మరియు ఈ నాడు ఈ శతాబ్దపు వింతైన శాస్త్రీయ ఆవిష్కరణలకు మనము సాక్ష్యమిచ్చినప్పటికీ ఒక సంతోషకరమైన రేపటి దినమును గూర్చి ప్రజలు ఎంతోకాలము మాట్లాడుటకు ఇష్టపడుట లేదు. దానికి బదులుగా లక్షల మంది ప్రపంచపు అతి అపాయకరమైన సామర్థ్యముగల కేంద్రక అస్త్రముల ఆయుధశాలను గూర్చి చింతించుచున్నారు. అంతర్జాతీయ మరియు జాతీయ రెండింటి సమస్యల యొక్క చిక్కుముడి అనేక ఆలోచన గల మేధాసంపత్తి కల్గినవారు మనము మానవ చరిత్రలోనే బహు సంధిగ్ధమైన మరియు

దాగియున్న అపాయము సంభవింపబోవు సంవత్సరములలో జీవించుచున్నాము అని నిష్కర్షగా వివరించుచున్నారు. ప్రస్తుత ప్రపంచములో ప్రజల యొక్క వ్యతిరేక ప్రవర్తనము ఇది వరకే మనము గమనించాము. నాగరికతగల సమాజము యొక్క ప్రతి ప్రోగు కూడ అపాయము క్రింద ఉన్నది. ఏమి తప్పు జరిగినది?

ఈ ప్రశ్నకు జవాబు ఇచ్చు ప్రయత్నములో ప్రపంచ ప్రసిద్ధ నాయకులు సమావేశమవుచున్నారు మరియు సంభాషించుచున్నారు. వారు విషయములను వెల్లడి చేయుచు మరియు ఒకరి యొక్క సిద్ధాంత, కర్తవ్య నిర్వహణలు మరియొకరు వినుచుండగా ప్రపంచము ఒక సంధిగ్ధ స్థితినుండి మరియొక సంధిగ్ధ స్థితికి మారుచున్నది. శక్తి మరియు ధనం యొక్క పెట్టుబడి మొత్తమును లక్ష్య పెట్టకయే ప్రపంచపు నడక దిశను మార్చుటకు సామర్థ్యము ఎవరికినీ లేదని కనబడుచున్నది. ఖ్యాతికెక్కిన రాజనీతి నిపుణులు మరియు రాజకీయ నాయకులు, ఘనత పొందిన శాస్త్రజ్ఞులు మరియు పండితులు, వివేకము కల్గిన వర్తకులు మరియు ప్రపంచ వడ్డీ వ్యాపారులు, గౌరవనీయులైన వైద్యులు మరియు సమాజ సంబంధ సాంఘిక శాస్త్రజ్ఞులు అందరు వారి ప్రత్యేక నిపుణతను పంచి సహాయ పడుచున్నారు. అయినప్పటికీ ఏ జవాబు కనుగొనబడలేదు.

మరియు ఈ నిపుణులందరి నుండి అరుదైన మనుష్యుని యొక్క నిజమైన సమస్య ఏమిటి అని దేవుడు ప్రకటించుచున్నాడు అని ఎప్పుడైన వెదకి గుర్తించారా. ఒక పరిష్కారము కనుగొనుటకు ముందు ప్రాథమిక సమస్యను గుర్తించుట ప్రధానమైనది. మన నిజమైన సమస్యను మనము తెలుసుకొనునట్లు దేవుడు మాత్రమే చేయగలడు మరియు ఈ విషయము వద్ద అనేక పర్యాయములు మనము ఎవరైతే నిజముగా దేవుని కొరకై అన్వేషించు వారు మరియు ఎవరైతె మత సంబంధ పరిశోధక బుద్ధి మాత్రమే కలిగిన వారి మధ్య వ్యత్యాసమును గుర్తిస్తాము.

దేవుడు "మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము" అని ఆదికాండము 1:26 లో చెప్పారు. ఏ విధముగా మనుష్యుడు దేవుని పోలికలో సృష్టింపబడ్డాడు? అని నీవు అడగవచ్చు. నిశ్చయముగా భౌతిక పోలికలో కాదు. ఎందుకంటె ప్రభువైన యేసు, యోహాను 4:24లో "దేవుడు ఆత్మ" అని చెప్పాడు. మనకు ఉన్నట్లు దేవునికి చేతులు, కాళ్ళు మరియు కళ్ళు లేవు. దేవుడు "సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వము గలవాడై యున్నాడు" (తిమోతి 6:16). కనబడని ఒక మనుష్యుడు ఎప్పుడునూ ఉండలేదు. అందువలన ప్రజలు వారు శరీరములలో వారు నివసించుదాని గూర్చి కంటె మరెక్కువ విలువైన ఒకానొక సంగతి ఉన్నది! మరియు ఆ నిజమైన వ్యక్తి శరీరమును విడిచిపెట్టినప్పటికీ జీవించుచునే ఉండును. దేవుని పోలికగా, సృష్టింపబడిన ఆ వ్యక్తి ఇతడే.

దేవుని మనస్సు రాగద్వేశములను మరియు చిత్తమును కల్గి ఉన్నదని పరిశుద్ధ గ్రంథము ప్రత్యక్ష పరచుచున్నది. మనుష్యుడు దేవుని పోలికగా మూడు విషయములలో సృష్టింపబడ్డాడు. ఎందుచేతననగా అతడు దేవుడు అయినప్పటికీ అతని తెలివి, రాగద్వేషములు మరియు సంకల్ప శక్తి అనంతమైనవి. అనగా ఏ హద్దు, వింత లేనిది, అతని స్వభావము అలాంటిది. దానికి విరుద్ధముగా మనుష్యుడు హద్దు ఉన్నవాడు, వివేకవంతుడైన ఐన్‌స్టీన్ కూడ పరిమితమైన మేథస్సు కలిగి ఉండెను. ఏ మనుష్యుడు కూడ సమస్తము తెలిసినవాడు కాదు, ఏ మనుష్యుడు హద్దులేకుండ ప్రేమించలేడు మరియు నిశ్చయముగా విశ్వములో మనుష్యుని యొక్క చిత్తము సార్వభౌమాధికారి కాదు. అతని విధికి అతడు యజమాని కాడు లేదా అతని యొక్క గమ్యమునకు అతడు నాయకుడు కాదు. మరొకవైపు మనుష్యుని యొక్క వ్యక్తిత్వము అతడు దేవునితో సహవాసము కలిగి మరియు అతనిని

తెలుసుకొనునట్లుగా ఆత్మీయ సామర్థ్యము కలిగి ఉన్నాడు. అందువలననే పరిశుద్ధగ్రంథము మనుష్యుడు "ఆత్మయు, జీవమును, శరీరమును" అని I థెస్సలోనిక 5:23లో స్పష్టము చేయుచున్నాడు.

మనుష్యుడు తన ఆత్మద్వారా అతని సృష్టికర్తతో అన్యోన్య సహవాసము కలిగి ఉండునట్లు దేవుడు ఇచ్చిన సామర్థ్యము కలిగి ఉన్నాడు. మనుష్యుని యొక్క వ్యక్తిత్వము (లేక మనస్సు లేక ఆలోచించుటకు, కోరుకొనుటకు మరియు ప్రేమించుటకు తన సామర్థ్యము) తన శరీరము ద్వారా భౌతిక ప్రపంచమునకు సంబంధము కల్గి ఉన్నది.

పరిశుద్ధ గ్రంథ లిఖిత శ్రేష్టప్రాధాన్యతల స్థానములు మొదట ఆత్మ, రెండవదిగా జీవము లేక ప్రాణము, మరియు మూడవదిగా శరీరము అని మనము గుర్తించినంతకాలము సమస్తమును క్షేమమే.

కాని ఏదో తప్పు జరిగినది, దాని ఫలితముగా అనేక ప్రజలకు క్రమము మార్చివేయబడినది. శరీర ప్రాధాన్యత మొదటిగా, జీవములేక ప్రాణము ప్రాధాన్యత రెండవది మరియు ఆత్మ ప్రాధాన్యత మాడవది అయినది. దురదృష్టముగా ఈ ప్రస్తుత ప్రపంచములో అనేక ప్రజల ఆలోచనా విధానమును, వారి నిర్ణయాలను మరియు వారి ప్రేమలను వారి యొక్క భౌతిక, శరీర సంబంధమైన మరియు ఇంద్రియ సుఖసంబంధ ఆశలు అధికారము చేయుచున్నవి. అట్లుండగా వారి ఆత్మీయ సామర్థ్యము చలించని నిద్రావస్తలో మరియు మరణించిన స్థితిలో పడి ఉన్నది. అయితే దేవుడు సృష్టించిన ఆ వ్యక్తి కట్టుబాట్లు మరియు ఆత్మీయ జీవితమును పునఃర్మించుటకు అతనిని అనుమతించుటకు బదులుగా అతడు అధికారమును తగ్గించిన వాడుగా లేక తప్పుడు మార్గములో నడిపింపబడిన ప్రజలైన వీరికి వారి సృష్టికర్తయైన దేవునికి ఎలాంటి సంబంధ సహవాసము లేనంత దూరముగా త్రోసివేయబడెను.

ఎవరికైతే దేవుడు దూరముగా మరియు అవాస్తవముగా ఉన్నాడో ఆ వ్యక్తి నిశ్చయముగా ఆత్మలో మరణించిన వాడు. దానికి విరుద్ధముగా ఎవరైతే దేవునితో సహవాసమును ఆనందముగా అనుభవించుచున్నాడో ఆ వ్యక్తి నిజముగా మరియు సంపూర్ణముగా జీవించుచున్నాడు. "అయినను దేవుడు కరణా సంపన్నుడై యుండి, మనము మన అపరాధముల చేత చచ్చిన వారమై యుండినపుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను బ్రతికించెను" (ఎఫెస్సీ 2:4,5).

ఈ ప్రపంచపు సమస్యలు అన్నియు మనుష్యుని యొక్క చిత్తముతో ప్రారంభము అయినవి. దేవుడు ప్రజలను ఏవైతే మరొకరి చిత్తముతో తప్ప కదలలేని బొమ్మల వలె సృష్టించలేదు. బొమ్మలు చేయు ప్రతి కదలిక బొమ్మలను ఆడించువాడు దారమును లాగుటద్వారా నియంత్రించును. దానికి విరుద్ధముగా దేవుడు మనము కోరు కున్నట్లుగా ప్రవర్తించుటకు మనకు స్వచిత్తమును ఇచ్చెను. కాని ఆ బహుమతి అయిన చిత్తముతో మనము చేయు నిర్ణయములకు కూడ నైతికముగా మనమే భాద్యులము అవుదుము. (పరిశుద్ధ గ్రంథ సత్యములను అలక్ష్యము చేయు అనేక మానసిక వైద్యుల నుండి నీవు దీనిని అరుదుగా విందువు).

మనుష్యుడు సృష్టింపబడిన తర్వాత దుఃఖకరమైన క్రమములో మొదటి సంగతి మానవ జాతిలో జరిగినది. ఏదేను తోటలోని వృక్షముల మద్య రెండు ప్రత్యేకమైన వృక్షములు ఉండెను. ఒకటి ''జీవవృక్షము మరొకటి మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము" (ఆదికాండము 2:9) గా పిలువబడెను. ఆదాము, హవ్వలు మంచి చెడుల తెలివినిచ్చు వృక్షము నుండి తప్ప మిగతా అన్ని చెట్ల నుండి మీరు తినవచ్చును అని దేవుని చేత చెప్పబడిరి. విధేయత మరియు అవిధేయత మద్య కోరుకొను ఎన్నికయైన ఇట్టి అవకాశమును వారికి ఇచ్చుట చేత దేవుడు

మనుష్యుని పురుషునిగా మరియు స్త్రీగా స్వచిత్తముతో సృష్టించెను అను దానిని స్పష్టపరచెను. వారు దేవునికి లోబడుట లేక లోబడకపోవుటను కోరుకొనుట అది వారికే విడిచిపెట్టబడినది. ఇది వారి సొంత వ్యక్తిగతమైన నిర్ణయము.

దేవుడు మానవాళికి బహుశ్రేష్టమైన దానికి వ్యతిరేకముగా ఆదాము, హవ్వలు తిరుగుబాటు చేసిరి. వీరి యొక్క అవిధేయత నిర్ణయము అతనికి వర్ణించలేని వేదనను, సమస్త మానవాళికి బాధను తెచ్చునని కూడ దేవునికి కాలమునకు పూర్వమే తెలుసు కాని, అతని సృష్టికొరకు తన ప్రేమలో మరియు ఎవరైతె సరియైన ఎన్నికను చేయుదురో వారికి తర్వాత లభించెడు మహిమను తెలుసుకొని దేవుడు ప్రతి వ్యక్తికి ఎంచుకొను స్వేచ్ఛను ఇచ్చెను.

అబద్ధికుడైన సాతాను ఆదాము మరియు హవ్వలను శోధించి తప్పు దానిని ఎన్నుకొనుటకు అతని భోదించి సమ్మతింపజేయు చొరవను శోధించుటకు ఉపయోగించెను. వారు దానిని తినినచో వారు దేవునివలె అవుదురని సలహా ఇచ్చుట చేత అతడు నిషేధింపబడిన ఫలమును ఆకర్షించునట్లు చేసెను. (సాతాను ఇంకను మనుష్యుడు తన సొంత దేవునిగా ఉండగలడని సలహానిచ్చుచున్నాడు. కాని దేవుడు దేవునిగా ఉన్నట్లుగానే మరియు దేవుని కంటె తక్కువగా ఎప్పుడునూ ఉండలేదు. అలాగే మనుష్యుడు మనుష్యునిగానే ఉండును. మరియు మనుష్యుని కంటె ఎప్పటికీ ఎక్కువ కాలేడు.) ఎలా అయినా, సాతాను ఆదాము, హవ్వలను దేవుని యొక్క చిత్తమునకు వ్యతిరేకముగా వారి చిత్తమును ప్రయోగించునట్లు దుర్బోధ చేసెను. దాని ఫలితముగా ప్రజలయొక్క ప్రతి క్రొత్తతరము సృష్టికర్తతో ఆవశ్యకమైన, వ్యక్తిగత మరియు అన్యోన్యమైన సహవాసమునుండి పూర్తిగా వేరుచేయబడినారు. ఎందుకంటె అందరునూ ఆదాము యొక్క వారసులుగా ఉన్నారు. మరియు "ఇట్లుండగా ఒక మనిష్యుని ద్వారా పాపమును పాపము

ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికినీ సంప్రాప్తమాయెను." (రోమా 5:12).

సృష్టి యొక్క ఆరంభములో మానవుని యొక్క తప్పొడు ఎన్నిక ఫలితమే ప్రపంచములో ఉన్న ప్రతి శ్మాశానము, ప్రతి ఆసుపత్రి, ప్రతి సైన్యము మరియు ప్రతి కారాగారము. మానవజాతిలో దేన్నయితె మనము పాపము అని పిలుచుచున్న ఈ ప్రాణాంతకమైన ఉపద్రవము సమస్త మానవాళిని కబళించివేసే పుట్టుకతో వచ్చే వ్యాధి. పాపము దేవునితో మానవుని యొక్క నిజమైన సహవాసమును నిష్టూర పరచడమే కాక అది అతనిని తన సహ మనుష్యుని నుండి కూడ వేరు చేసినది.

నేనును మరియు నీవును పుట్టుకతోనే పాపులము మాత్రమే కాక మనము క్రియల చేతకూడ పాపులమే.

మన పుట్టుకకు సంబంధించినంత వరకు కీర్తనాకారుడు మన అందరితో అతడు "నేను పాపములో పుట్టిన వాడను, పాపములోనే నా తల్లి నన్ను గర్భము ధరించెను" (కీర్తన 51:5) మాట్లాడు చున్నాడు. కాని ఆ పాపపు వారసత్వ స్థితి మనమందరము చేసిన పాపకార్యముల కొరకు ఒక క్షమాపణ ఇవ్వదు. మనము ఇంకను అలాగే ఉన్నామని పరిశుద్ధ గ్రంథము తెలియజేయు చున్నది. "మీరు వాటిని చేయుచు వాయు మండల సంబంధ అధిపతిని అనగా అవిధేయులైన వారిని ఇపుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలసి మన మందరమును శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి" (ఎఫెస్సీ 2:23).

అవును మనము మన సొంత అవిధేయత వలన దేవుని యెదుట మనము నేరస్తులమై ఉన్నాము. స్నేహితుని లేదా ఒక తల్లి లేక తండ్రిని గాని ఏ ఒక్కరిని కూడ నిందించలేము. ఒక భార్యను లేక ఒక మనము వచ్చిన పూర్వపు చరిత్ర మరియు మనము నివసించుచున్న పరిసరములను కూడ తప్పు పట్టలేము. నీ సొంత పాపమునకు నీవే భాద్యునివి. అలాగే నేనుకూడ నా పాపమునకు నేనే బాధ్యుడను.

ప్రజలమధ్య మనము చూస్తున్నట్లు బహుగా శతృత్వము మరియు విభజనకు నిజమైన కారణము మన అందరి యొక్క సాధారణముగా వేరు చేయునట్టి పాపము. పాపము నాస్తికుడిని విశ్వాసికి మరియు అరబ్బీయుడిని యూదునికి ముడి వేయును.

పాపము అభివృద్ధి చెందుతున్న ప్రపంచపు ప్రజలను పారిశ్రామిక ప్రపంచపు ప్రజలకు ముడివేయును. పాపము సామ్యవాదిని పెట్టుబడిధారియైన ధనికునికి, పోలీసును నేరస్తునికి, మరియు స్త్రీ స్వతంత్ర్యవాదిని పురుషుడైన సైనికునికి ముడి వేయుము. ప్రజలు వ్యభిచారులైనా లేక ప్రసంగీకులైనా, వారు విలాసపు పైశిఖరభాగములో లేక కటిక దారిద్ర్యము లోతులో నివసిస్తున్నా, వారు విద్యావంతులైనా లేదా నిరక్ష్యరాసులైనా "ఏ భేదమును లేదు అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా 3:23). మరియు మనుష్యుల మధ్య ఉన్న తీవ్రమైన అన్ని అభిప్రాయ బేదములకు మూల కారణము పాపమే.

కాని యేసు పాపుల యొక్క నిరీక్షణ అయి ఉన్నాడు. అయితే "నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు." (మత్తయి 9:1) లో అన్నాడు. నీవు మరియు నేను కొద్ది లేక గొప్ప దూరము వల్ల దేవుని పరిశుద్ధత యొక్క లక్షణమును పొగొట్టుకొన్నాము. పాపము అనే పదమునకు సాధారణ అర్థము "లక్షణమును పొగొట్టుకొనుట" మన అంతట మనమే దానిని సరిచేయుటకు ఏమియు చేయలేము. మనము దేవునితో సమాధానమును మంచిగా ఉండుట

లేదా మంచి చేయుట ద్వారా కనుగొనగలము అని అనుకొనుట వ్యర్థమైన నిరీక్షణ. అది "క్రియలవలన కలిగినది కాదు, గనుక ఎవడును అతిశయపడ వీలులేదు" (ఎఫెస్సీ 2:9). అయి ఉన్నది. అందుకే రక్షణను గూర్చి మాట్లాడునపుడు యేసు ఇలా అనెను. "కనికరమునే కోరుచున్నాను గాని బలిని కోరను" (మత్తయి 9:13).

దేవుని కనికరనిజమైన గ్రహింపు ప్రజల వ్యక్తిగత పాపపు అపాయము చేత పట్టుబడిన వారికి గెలుపొందునట్టి విముక్తిని తెచ్చును.

ఎందుకంటె దేవుడు "కరుణా సంపన్నుడై యున్నాడు" (ఎఫెస్సీ 2:4) అతడు కోరునదంతయు ఏమనగా నీవు అతని ఉచిత బహుమతిగా రక్షణను పొందవలెననియే. "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే" (ఎఫెస్సీ 2:8) అది దేవుని బహుమతి. దేవుని యొక్క పరిశుద్ధ సముఖములోనికి ఒక పాపి ప్రవేశించుట కొరకు తలుపును తెరుచుటకు యేసు తనే సర్వోన్నతమైన సమర్పణను చెల్లించెను.

ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవుని యొక్క కనికరము సమృద్ధియైన జీవితము ఇపుడు ధారాళముగా లభించునట్లు చేసినది. కాని అతడు నీకు స్వచిత్తామును ఇచ్చినందువల్ల దేవుడు ఆ జీవితములో నీవు పాలుపంచుకొనుటకు బలవంతము చేయడు. దేవుని కానుక అయిన అతని ఉచిత బహుమతికి నీవు ఎలా ప్రత్యుత్తరము ఇచ్చుదువో అదే ఒక గొప్ప అత్యవసరమైన విషయము. దేవుడు "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూల సమయం. ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరంథీ 6:2) లో చెప్పుచున్నాడు. 'ఇపుడు' ఎపుడో భవిష్యత్తులో నీ జీవితమును బాగుపరచుకొనుటకు నీ అంతట నీవు ప్రయత్నించిన తర్వాత కాదు. యేసు "నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు" (మత్తయి 9:12)లో చెప్పిన దానిని జ్ఞాపకము చేసికొనుము.

పాపపు సమస్య అయిన నీ వాస్తవ సమస్యను గూర్చి యదార్థముగా ఉండుట దాని పరిష్కారము వైపు నీ మొదటి అడుగు. ఎలాంటి పరిస్థితిలో లేదా ప్రదేశములో నీవు ఉన్నప్పటికీ యేసు యొక్క హస్తములు ఈ రోజు నిన్ను స్వీకరించుటకు చాచబడి ఉన్నాయి. అతడు నీ నుండి వినుటకు కోరునదంతయు కూడ "దేవా, పాపినైన నన్ను కరుణించుము" (లూకా19:13) లో ఉన్నట్లు ఉన్న ఇదే.

## తలంచుటకు స్వల్ప విరామము

1. సమాజములో దుఃఖకరమైన అధర్మము ఉన్నదని నీవు తెలుసుకున్నావా?
2. నీవు అనారోగ్యముగా ఉన్నపుడు మీ వైద్యుడు నీకు మందులను ఇచ్చుటకు ముందు నీ ఆరోగ్యమును సరిగ్గా గుర్తించుట అవసరమా?
3. పరిశుద్ధ గ్రంథము నీ సమస్యను ఎలా గుర్తిస్తుంది? నీ సమస్యకు పరిష్కారమును నిర్ణయిస్తుందా?

పట్టణములో ఇంద్రజాలము చేయుచున్న ఒకనొక సైమన్
అను మనుష్యుడు ఉండెను. మరియు గొప్పవాడిని అని
వాదించుచు సమరయ ప్రజలను ఆశ్చర్యపరచుచుండెను.
"దేవుని యొుక్క గొప్ప శక్తి అని పిలువ బడుచున్న
మనుష్యుడు ఇతడే" అని చెప్పుచున్న అతనిని చిన్నవారి
నుండి పెద్దవారి వరకు వారు అందరును
అతని యందు శ్రద్ధ కలిగి వినుచుండిరి.

*– డా. లూక్*

అధ్యాయము 6

# ఎందుచేత ప్రజలు బహుగా తప్పుదారిలో నడిపింపబడుచున్నారు?

శత్రు బాంబులను నిరంతరము మోసికొను పోవుచున్న వాహనముల బ్రిటీషు దీవుల ప్రాంతములలో నేను ఒక బాలునిగా నివసించాను. అది యుద్ధకాలము, పారిశ్రామిక మధ్యప్రాంతములు మరియు దక్షిణ ఇంగ్లాండులోని వారి లక్ష్యములైన ప్రాంతములకు, బాంబుల వాహనములకు ఇది మార్గము. నా స్నేహితులు మరియు నేను మా సొంత యుద్ధ విమానముల గర్జనలకు మరియు నిశ్చలమైన శత్రు శత్రుఘ్నిలకు గల భేధమును గ్రహించాము. శత్రు విమానముల ప్రకాశించు జ్యోతులను మేము ఆకాశములో చూచినపుడు బహుగా ఉద్రేకపడినాము. భూతలము మీద నుండి 'అక్–అక్' అనే తుపాకుల లేక గాలిలో భయంకర యుద్ధము కొన్నిసార్లు శత్రుఘ్ని పేలిపోవుటకు దారితీయును అని మాకు తెలిసినది.

శత్రు విమానము యొక్క ప్రేలుడులో విమాన సిబ్బందిలో కొందరు సురక్షిత ప్రాంతములకు గాలి తిత్తులు (పారాచుట్)ల ద్వారా దిగుట సాధ్యమగును. చనిపోక మిగిలిన వారు వారి మార్గమును కనుగొనుట ద్వారా తప్పించుకొనుటకు ఆ విధముగా మరియు ఒక వేళ మరొక

బాంబుల సరకుతో తిరిగి వచ్చుట కష్టము చేయుటకు అధికారులు రోడ్లు కలియు మార్గములలో గురుతు - స్తంభములను ధ్వంసము చేయుదురు. అలా రోడ్ల కూడలి వద్ద వాస్తవమైన గుర్తు స్తంభములు ఉండవు.

పట్టణపు బయట ఉట్టెన్ ఉడ్స్‌లో ఒక అతిస్వల్పమైన కూడలి వద్ద చిన్న దారిచూపు గురుతు స్తంభము అలాగే ఉండెను. మేము దానిని చుట్టు త్రిప్పి మరియు తప్పుడు మార్గము వైపు చూపునట్లుగా దానిని పెట్టునపుడు మేము నిజముగా యుద్ధ ఉద్యమమునకు సహాయం చేయుచున్నట్లు తలంచాము, మేము కూడ స్థానిక అధికారులవలె మా తీరము వైపు వచ్చు అయిష్ట అధిపతులను కలవరపరచవలె నని కోరుకొంటిమి.

అయితే అలాంటి ఒక వ్యక్తి తన హస్తములలో నమ్మదగిన ఒక పటమును పట్టుకొని ఉన్నాడు. సమస్యను ఇచ్చు దారిచూపు గుర్తుస్తంభములు దానిలో నిజముగా లేవు. అతడు తన పటములోని సమాచారమును తెలిసికొనకుండునట్లుగా కోరుకుంటె తప్ప దారిచూపు స్తంభమును చుట్టు త్రిప్పిన మా అల్లరి ఉపాయము కూడ శత్రువును కలవర పరచదు.

ప్రజలు ఎవరైతే దేవుని కొరకైన వారి అన్వేషణలో ఒక అసత్యమైన దారిచూపు స్తంభము చేత తప్పుగా నడపింపబడుదురో దేవుడు మనకు తెలియజేయుచున్నాడు.

మొదటగా ఈ అద్భుతమైన విశ్వము యొక్క ఉనికి సృష్టికర్తయైన దేవుని వైపు చూపించు విషయమును ఏ వ్యక్తి ఎవరైనా తెలిసికొన కుండునట్లు ఎన్నుకున్నచో నిశ్చయముగా కలవరపడును! "తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి... మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లక పోయిరి. గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను" (రోమా 1:22, 28).

మరియు ఆ భ్రష్టమైన మనస్సు సృష్టియైన పనిని ఆ సృష్టికర్తయైన అతనికి బదులుగా ఆరాధించును. అట్లుండగా ఒక స్పష్టమైన ఆలోచన గల మనుష్యుడు సృష్టికర్తను ఆరాధించును. నీవు ఈ విశ్వమును దేవుడు సృష్టించెనని నమ్ముటకు తిరస్కరించినచో దేవుడు నిన్ను చెడిపోయిన భ్రష్ట మనస్సుకు వదలివేయును. మరియు ఈ విశ్వము ఎలా ఉనికిలోనికి వచ్చినదాని గూర్చిన ఏదో ఒక దిగ్భ్రమ ఉద్దేశములో నీవు నమ్మునట్లు విడిచి పెట్టును. ఒక భ్రష్టుపడిన మనస్సు ఒక వచింపబడిన మనస్సు.

దేవుడు హెచ్చరించునది ఏమనగా ఎవరైతె దేవుని యొక్క వాక్యము సత్యమైనది అని అంగీకరించుటకు తిరస్కరించిన ప్రజలు త్వరగా నాశనమునకు నడిపించు ఒక మోసకరమైన మార్గమును వెంబడించుదురు. రూఢిగా దేవుని వాక్యము యొక్క సత్యమును నిస్సందేహముగా మరియు చురుకుగా ప్రేమించుటకు కోరుకొనని ఏ వ్యక్తి అయినా తనను ఒక బహు అపాయకరమైన పరిస్థితిలో పెట్టును, "దుర్ణీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్న వారిలో సాతాను కనపరచు బలమును అనుసరించియుండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్ణీతి యందు అబిలాషగల వారందరును శిక్షావిధి, పొందుటకై, అబద్ధమును నమ్మునట్లు మోసము చేయుశక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు" (2 థెస్సలోనిక 2:10-12).

ఒక వ్యక్తి ఒకసారి సత్యమును తెలిసికొనకుండునట్లు లేదా నిరాకరించిన అతడు తక్షణమే అసత్యమైన దానిని అవలంబించును.

ఒకసారి నేను లండనులో దట్టమైన పొగమంచు మధ్య నా యింటి మార్గమును కనుగొనుట నాకు చాల జ్ఞాపకము. రోడ్డు యొక్క అంచువరకు నా మార్గమును కనుగొనుటకు కూడ నేను పొందగలిగినంత సహాయము అంతయు నాకు అవసరమైనది. నా చేతి పొడవంత దూరములో నేను పట్టుకొని యున్నపుడు నా టార్చి యొక్క వెలుగు కూడ కనపడలేదు. దేవుడు మనతో చెప్పునది ఏమనగా వాస్తవముగా

మానసిక మంచు పొగవంటి బలమైన భ్రాంతి దేవుని వాక్యము యొక్క సంగతులను, సత్యములను ప్రజలు తిరస్కరించుట వల్ల భూగ్రహము మీద ప్రస్తుత సంగతుల క్రమము సమాస్తము వరకు వెంబడించును. యేసు యొక్క శిష్యులు ఆయనను యుగ సమాప్తికి మరియు నీ రాకడకు సూచనలు ఏమిటి? అని అడిగిరి. ఆయన వివిధ సంగతుల విషయములతో కూడ జవాబిస్తూ " అబద్దపు క్రీస్తులును, ఆబద్ధపు ప్రవక్తలను వచ్చి, సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపర్చుటకై గొప్ప సూచక క్రియలను మహాత్కార్యములను కనబరచెదరు" (మత్తయి 24:24).

ఇప్పటికే నీవు "సరె నేను మోసగింపబడను" అని నీతో నీవు చెప్పుకొనుచు ఉండవచ్చు. నీవు ఒక అబద్ద క్రీస్తును లేదా అబద్ద ప్రవక్తను సులువుగా గుర్తించు విషయములో నీవు గర్వపడుతూ కూడ ఉండవచ్చు. కాని ఒక క్షణము ఆగి మరియు నీ ముగింపును గూర్చి ఆలోచించుము. నీవు సత్యమును ప్రేమించుటలేదు కనుక దేవుడు సాతాను నీ మనస్సును మోసగించుటకు సమ్మతించినచో నీవు నిశ్చయముగా దానిని తెలుసుకొనలేవు. నీవు నిశ్చయముగా అబద్ధ ప్రవక్త నిన్ను మోసగించెనని తెలిసికొన్న యెడల నీవు నిశ్చయముగా ఎప్పటికీ మోసగింపబడవు. భ్రాంతి అంతము తప్పక మనస్సులో ఉండాలి. మరియు ఎవరైనా ఒకరు బుద్ధి కుశలతలో గర్వముగా ఉన్న వాని మనస్సు యుక్తిచేత ఒక అబద్దమును నమ్మించబడెను అను దానిని అంగీకరించుటకు చాల కష్టము అని గ్రహించును.

వాస్తవముగా రెండు రకముల ప్రజలు పరిశుద్ధ గ్రంథము చదువునపుడు సత్యమును ఎదురించుదురు. ఆ విధముగా లోకము చేత బోధింపబడు వంచనలకు వారిని అప్పగించుకొందురు. బుద్ధి కుశలతలో గర్వముగా మరియు తనే స్వయం సమృద్ధిగా తలంచు వ్యక్తి ఒకరు, మరొక వ్యక్తి నైతికముగా అవిధేయుడు కాని నిజముగా దేవుని యొక్క చిత్తమును చేయుటకు కోరుకొను ప్రతివ్యక్తికి ప్రభువైన

యేసు ప్రత్యేకమైన వాగ్ధానమును ఇచ్చెను. "ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనిన యెడల, ఆ బోధ దేవుని వలన కలిగినదో లేక నా అంతట నేనే బోధించుచున్నానో వాడు తెలిసికొనును" (యోహాను 7:17).

నీవు దేవుని చిత్తమును చేయుటకు కోరుకొనినచో పరిశుద్ధ గ్రంథము ద్వారా దేవుడు నీవు దేనిని నమ్మవలెను, దేనిని నమ్మకూడదు మరియు ఎలా ప్రవర్తించాలి, ఎలా ప్రవర్తించకూడదు అని బోధించుటను గూర్చి నీవు నిశ్చయముగా ఉండవచ్చును.

ఏమైనప్పటికీ స్వయముగా ఏర్పాటు చేసుకున్న మత బోధకులు ఎవరైతే సత్యమైన దేవుని యొక్క వాక్యమును బోధించని వారిని తిరస్కరించుటకు మనము ఇంకా ఎక్కువ జాగ్రత్తపడాలి, కాని దానికి బదులుగా నిన్ను అబద్ద సంగతులను నమ్మునట్లు మరియు చేయునట్లు ప్రయత్నించుదురు.

ఈ తరములో సాతాను యొక్క ప్రతినిధులు ఎవరైతె ప్రజలను అబధ్ధ మార్గము వైపు త్రిప్పుచున్నారో వారు అబద్ద క్రైస్తవుల తెగల సభ్యులు. ఒక వ్యక్తి తండ్రి దేవుడు, కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధాత్మ దేవుడు – త్రిత్వములో ఏకత్వము మరియు ఏకత్వములో త్రిత్వమును తిరస్కరించుటకు ఇష్టపడిన అతడు ఒక అబద్ద ప్రవక్త. అలాంటి జనులు పరిశుద్ధ గ్రంథములోని కొన్ని ప్రత్యేక ఒంటరి వచనములను ఉదహరించునప్పటికీ వారు దాని సందర్భము నుండి మూల గ్రంథమును విడదీయుదురు. మరియు అలా పరిశుద్ధగ్రంథ ప్రకారము కాని మతమును వృద్ధి చేయుదురు. అబధ్ధ బోధకుని ఎప్పటికైనా నీవు అతనిని "యేసుక్రీస్తు ఎవరు?" అని అడుగుట ద్వారా కనిపెట్టవచ్చును. ఆ కారణము చేతనే నీవు అతడు ఎవరు అని తెలుసుకొనుట ఎంతో ప్రాముఖ్యమైనది.

నీవు నిశ్చయముగా యేసు కుమారుడైన దేవుడని తెలిసికొన్న అపుడు మరొక ఆత్మీయ భ్రాంతిగా రహస్య సంఘములలో ఒకరినొకరి

సహాయమును చూడవచ్చు. అలాంటి సంఘ సమాజములలో దేవునిని ప్రస్తావించినప్పటికీ ఈ గుంపులు యేసు క్రీస్తు యొక్క బోధనలను తిరస్కరించుదురు. "నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" (యోహాను 14:6), అని చెప్పెను. దేవుని గూర్చిన నమ్మనకమును ఎవరైతే సత్యముగా నడిపించుదురో వారికి సంబంధించిన నాశనకరమైన మాటలను పరిశుద్ధ గ్రంథము ఈ విధముగా లిఖించుచున్నది, "దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. అలాగు నమ్ముట మంచిదే; దయ్యములును నమ్మి వణకుచున్నవి'' (యాకోబు 2:19).

★ ఫ్రీమోసాని ప్రపంచములో అతిపెద్దదైన అంతర్జాతీయ రహస్య సమాజము, ప్రస్తుతము దానిలో ప్రపంచమంతటను పది మిలియన్ల సభ్యులు ఉన్నారు. దాని ఉద్దేశ సూతములైన సహోదర ప్రేమ, విమోచన మరియు సత్యము అనేకులకు ఆకర్షణగా ఉన్నప్పటికీ ఉపదేశ ఆరంభించు వారికి కనిపించునంతగా ఆ గూఢ సంఘ పని హానికరం కాదు. గూఢ సంఘములో సభ్యత్వము కొరకు ప్రతి అభ్యర్థి, అతను వెలుగును చేరుటకు చీకటిలో ఉన్నట్లు తప్పక ఒప్పుకోవాలి. యేసును వెంబడించు ఒకడు ఇప్పటికీ అతను వెలుగును కనుగొనినట్లు విశ్వసించును. యేసు ఇలా చెప్పెను: ''నేను లోకమునకు వెలుగును; నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలిగియుండును'' (యోహాను 8:12). గూఢ సంఘ రహస్య సమాజములోనికి చేరు ఆరంభ కార్యము బహు నాటకీయముగా మరియు సంకేత చిహ్నములతో నిండియుండును. ఆ సమయములో గాటో యొక్క నామమునకు అతడు పరిచయం చేయబడినపుడు గుఢ సంఘ అభ్యర్థి దేవుని యొక్క పరిశుద్ధ గ్రంథ భావనలకు వ్యతిరేకముగా నడిపింపబడును. గాటో ''దేవుని కొరకైన నామము'' మరియు ఆ ''గాటో విశ్వము యొక్క ముఖ్యమైన శిల్పి'' అని ఆ అభ్యర్థికి చెప్పబడును. సిద్ధాంతము ప్రకారము, దేవునియందు విశ్వాసం ఉన్న ఏ భౌద్ధపు, హిందువు, మహమ్మదీయ, యూద లేక క్రైస్తవుడు గూఢ

సంఘు సభ్యుడు కావచ్చును. అయితే గాటో (ఒక మనుష్యుడు చేసిన దేవుని కొరకైన భావన) పరిశుద్ధ గ్రంథము ప్రకటించిన 'నిజమైన వెలుగు' (యోహాను 1:9) అయిన యేసు నుండి అభ్యర్థి యొక్క ఆలోచనలను ప్రక్కకు త్రిప్పివేయును. తర్వాత, గుఢ సంఘు సభ్యుడు ఒక పెద్ద నాయకుడు అయినపుడు, అతడు దేవుని కొరకైన మరియొక నామము – జెబులూను గుర్చి బోధింపబడును. ఈ పేరు వాస్తవముగా దేవుని కొరకు వాడబడిన యూదా మరియు మద్య–తూర్పుల కలయిక. అది యావే నుండి జ, బులా (బాలు యొక్క ఒక రూపము) మరియు 'ను' ఐగుప్తీయుల సూర్య దేవునికి సంబంధించినది భిన్నమైన విశ్వాసములు. దాని వ్యర్థ ప్రయత్నములతో కలయిక అయిన సర్వాంగీకారమునకు ఇది ఒక ఆదర్శ ఉదాహరణ. యేసు తనే ఇలా చెప్పెను. ''నీలోనున్న వెలుగు చీకటియై యుండిన యెడల ఈ చీకటి యెంతో గొప్పది'' (మత్తయి 6:32).

పరిశుద్ధ గ్రంథము యొక్క దేవునిని తిరస్కరించు పెద్ద మతముల కావ్యములు ప్రస్తుతము దిగులు పుట్టించు పెరుగుదలను కూడ మనము చూస్తున్నాము. హిందూ మతము యొక్క వివిధ తెగలు అనేక క్రొత్త ప్రజల ఇష్టమును మరియు వెంబడించుటకు ఆకర్షించుచున్నది. పరిశుద్ధ గ్రంథము వారసత్వమునకు ప్రసిద్ధి గాంచిన వారి దేశములలో మూలహైందవ తత్వశాస్త్రము ఉత్తమ ధ్యానము లేక యోగా వంటి తూర్పు గూఢ మతముల పద్ధతులు మరియు తపస్సుల రూపములలో సమర్పించబడచున్నది. హైందవ మతము నుండి ఏర్పడిన వివిధ తెగలు అవివేకముగా సృష్టికర్త అయిన దేవునికి బదులుగా సృష్టిలోని అనేక దేవుళ్ళను ఆరాధించుదురు. మరియు చెప్పుటకు దుఃఖకరముగా అనేకమైన మోసగింపబడిన మనస్సులు ఎవరైతే భూగ్రహమును దర్శించుటకు తన్నుతాను తగ్గించుకొన్న సృష్టి యొక్క దేవుని కంటె స్వయముగా హెచ్చించుకున్న 'గురువుల' యెడల వ్యామోహ పడుచున్నారు.

ఇస్లాము మత ప్రపంచము కూడ దాని విశ్వాసమును విస్తరింపజేయుటకు గొప్ప పట్టుదలను కనపర్చుచున్నారు. కొన్ని సంవత్సరములకు పూర్వము అసాధ్యమని తలంచిన కాని వారు నూనెను అమ్మగా వచ్చిన డాలర్లతో మరియు పెరుగుతున్న వారి రాజకీయ ప్రాబల్యము యొక్క ఆలోచన శ్రేణితో వారి సరిహద్దులను సమర్ధముగా విస్తరింపగలిగారు. యెరుషలేము వారి అతి పవిత్రమైన పుణ్య స్థలములలో ఒకటైన దేవాలయపు కొండ మీద ఉన్న మరియు రాతి యొక్క గోపురముగా పిలువబడుతున్న దాని నుండి వారు దేవుని సువార్త యొక్క హృదయమునే ధైర్యముగా తిరస్కరించిరి. రాతి యొక్క గోపురము చుట్టు ఉన్న అరబిక్ శీర్షిక "దేవుడు పుట్టింపబడడు, అంతేకాక అతడు పుట్టడు" అని చెప్పుచున్నది. పరిశుద్ధ గ్రంథము "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగు పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16) లో ప్రకటించు చున్నది.

ఆత్మీయ మోసము మత ప్రపంచమునకు సంబంధించినది కాదు. లౌకిక ప్రపంచము మనుష్యుడు విశ్వము యొక్క కేంద్రము అనే అభిప్రాయమును కల్గిన మనుష్య స్వభావతత్వము ఆలింగనము చేసికొనినది. మరియు మనుష్యుని యొక్క వికాసము సమాజపు గొప్ప గురిగా ఉన్నది. మనుష్య స్వభావ జ్ఞానము విశ్వవిధ్యాలయములలో, వార్తా పత్రికలలో, అనేక దేశముల సమాజ సంబంధ చర్చలలో, ప్రసిద్ధ పత్రికలలో, రేడియో మరియు దూరదర్శినిలో ప్రకటింపబడుచున్నది. "నిన్ను ప్రేమగా చూచుకొనుము" అను స్వార్థ పూరిత విషయమును ప్రకటనల ప్రపంచము చేత ప్రసిద్ధి పరచబడినది.

మనుష్య స్వభావ జ్ఞానము వాస్తవముగా కొందరు ఆలోచించునట్లు ఒక క్రొత్త తత్వశాస్త్రము కాదు. అది మనుష్యుని యొక్క ఆరాధన కంటె మరి ఎక్కువ అయినది ఏదియును లేదు. గతములోని పౌలు దినములలో దేవుడు "అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు

మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టినే పూజించి సేవించిరి" (రోమా 1:25) లో చెప్పెను. మనుష్యతత్వ జ్ఞానులను నిశ్చయముగా బహుగా తగ్గించుకొను ప్రశ్నను ప్రభువు "నేను భూమికి పునాదులు వేసినపుడు నీ వెక్కడ ఉంటివి, నీకు వివేకము కలిగియున్న యెడల చెప్పుము" (యోబు 38:4) లో అని ప్రశ్నించుచున్నాడు. అది ఒక పాతకథ సాతాను హవ్వ దగ్గరకు వచ్చినపుడు అతడు అసాధ్యతను సాధ్యమైనవిగా చెప్పుట ద్వారా బయలుపరచెను. "నీవు దేవునివలె" (ఆదికాండము 3:5). మన దినములలో లౌకిక మనుష్య స్వభావ జ్ఞానము యొక్క మోసగించు బోధనల ద్వారా సాతాను తన అసహ్య పనిని కొనసాగించుచున్నది.

నీవు ఒకవేళ రాజకీయ లేక మతపరమైన దృగ్విషయము చేత ఆధునిక యువతగా కదిలింపబడక పోవచ్చు. నీకు రాజకీయ నాయకులు అనుమానింపబడువారు మరియు మతము సంబంధము లేనిదిగా ఉన్నది. వ్యక్తిగత సంతృప్తి కొరకు నీ యవ్వనులతో కలియుటకు మరియు ఎక్కడైనను పొందుటకు ప్రాముఖ్యతనిస్తావు. ఒంటరి ప్రపంచములో నిన్ను నీవు కనుగొనుటకు ఆధునిక సంగీత విభావరిల యొక్క గానపద్యములలో వివరింపబడిన జీవితము లేక మరేదైనా నిన్ను తప్పించుకొను మార్గము ఇచ్చునని నీవు తలంచవచ్చు.

నీవు వింటూ మరియు నృత్యము చేయుచున్న పదములు తప్పక నీకు తెలిసినవి. నీవు వాటిని సాతాను కార్యములు, వ్యసనము మరియు లైంగత్వము కలయికగా నిశ్చయముగా అంగీకరించుదువు. అర్థవంతము లేని ఉనికి భావనకు బదులుగా నరకము యొక్క భీతి తరచుగా సంగీతములలో ఒక ఆకర్షణగా సమర్పింపబడుటలేదు. అలా ఆ వాతావరణములో కొన్నిసార్లు ఆవేశపూరిత హింసకు దారితీయును, యౌవన ప్రజల ఐకమత్యధ్వజము క్రింద వారిని వారు మరియు ఒకరినొకరు నాశనము చేసికొనుటకు ప్రోత్సాహ పరచుచున్నది.

లాస్ ఎంజల్స్ పట్టణములోని ఒక స్థలమును మీకు నేను చెప్పుదును. "శీతలీకరణ యంత్రము" అని పిలువబడే శవములను ఉంచు స్థలముగా అది ఉన్నది. 600 శవములు అక్కడ ఉన్నాయి.

వారిలో అనేకులు యౌవన ప్రజలు, ఎవరో ఒకరు వారిని గుర్తించు నిరీక్షణలో మూడు నెలలు నిలువ చేసిరి. వారి కాళ్ళ వేళ్ళకు "అనామధేయులు" అను చిన్న తాడు కట్టబడినది. ఈ దురదృష్టవంతులలో అనేకులు తుదకు దరిద్రుల యొక్క సమాధులలో తెలియని వారుగా సమాధి చేయబడ్డారు. వారిలో చాలమంది మత్తుపదార్థములైన మాదకద్రవ్యముల దృశ్యము నుండి వచ్చారు. లక్షల ఇళ్ళలో ప్రస్తుతము ప్రకటింపబడుతున్న డిస్కోల మరియు CD ప్లేయరు నుండి విన్న వర్తమానమునకు అనుగుణ్యముగా ప్రవర్తించిరి. వారు ఆసత్యమైన దారిచూపు స్తంభమును వెంబడించిరి. ఇపుడు రోడ్డు చివరలో మారుటకు చాల ఆలస్యము అయినది. ప్రభువైన యేసు చెప్పిన మాటలు వారు విని మరియు లక్ష్యము మాత్రము పెట్టిన "జీవము కలుగుటకును మరి సమృద్ధిగా కలుగుటకు నేను వచ్చితిని అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" ( యోహాను 10:10 ) జీవము కలిగియుండెడివారు.

మరియు ఇపుడు ఈ కలవరము అంతటికి తోడుగా "చీకటి వంచన"లపై శ్రద్ధ గోచరము అయిన పెరుగుదల ఉన్నది. నమ్మదగిన ఆధారములు సూచించునది ఏమనగా యుగయుగములుగా చీకటియైన ప్రసిద్ధ రహస్యమైన గుప్త క్రియలలో అపుడు ఉన్న చురుకైన ఆసక్తి ప్రస్తుత దినములలో కూడ అదే విధముగా ప్రబలుచున్నది. మరియు ఇది "విజ్ఞాన శాస్త్ర జ్ఞానోదయము" అని పిలువబడే ఈ రోజులలో కూడ సంభవించుచున్నది.

వివిధ రకములైన స్థలములలో సాతాను ఆరాధికులు సంఖ్యలలో పెరుగు చున్నారు. లండను పట్టణమునుండి వృత్తి వ్యాపార పండితులు కెన్సింగ్టన్‌లో "చీకటి ఆరాధికులు" ఉత్సాహించుటకు కూడుకొందురు. యాత్రికుల ఒడంబడిక యూరప్‌లో అదేవిధంగా దూరప్రాంతములైన అందమైన వాంకోవర్ ద్వీపములో కూడ విస్తారముగా ఫలించుచున్నది. ఆఫ్రికా పూర్వపు ఆరాధికుల చీకటి ఆచారములు ప్రపంచము సమస్తము ఆత్మ సంబంధ ఆలోచన

చేయుటలో ఉన్నారు. అనేక ప్రత్యేక గదుల ఆటలైన పచ్చీసు, ఓయిజ్ బోర్డు ఆటల వంటి ఏర్పాటులు చెడ్డదైన మరియు స్వాభావికమై పెరుగుచున్న ప్రజల కొరకు ఆకర్షణగా ఏర్పాటు చేయబడుచున్నవి. అలాంటి విస్తారముగా ఫలించు దృగ్విషయములు బాహ్యమైన ఆత్మీయ కోరిక యొక్క ఫలితము. వారి దేవుని కొరకైన తప్పుగా నడిపించు అన్వేషణలో అనేక మంది దేవుని యొక్క వెలుగు నుండి త్రిప్పి వేయబడుటయే కాక వారు ఏదో విధమైన అసత్య, శూన్య ఆత్మీయ సంతృప్తి కొరకు రహస్య క్రియల యొక్క చీకటివైపు కూడ త్రిప్పబడుచున్నారు. మనము ఏమైతే ఇంకా నాగరికత గల ప్రపంచముగా పిలుచుచున్న దానిలో ఇది అంతయును జరుగుచున్నది.

అంత్య దినములను గూర్చి దేవుడు ఏమైతే చెప్పుచున్నాడో దానిని మనము సరిగా గుర్తుంచుకోవాలి. అతడు అంత్యకాలములో గొప్ప మోసముతో కూడ అబద్ధ ప్రవక్తలు మరియు కృత్రిమమైన సూచనలు, సూచక క్రియలను గూర్చి మనలను హెచ్చరించుచున్నాడు. వాస్తవముగా దేవుడు మనకు చెప్పిన రీతిగా మోసము యొక్క యజమాని కనిపింపబోవు చున్నాడు. అతని దుష్ట క్రియలు "నశించుచున్నవారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన ప్రేమను అవలంబింపకు పోయిరి గనుక వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచన క్రియలలోనూ, మహోత్కార్యములలోనూ, దుర్నీతి పుట్టించు సమస్త మోసముతోనూ, నశించుచున్న వారిలో సాతాను కనపరచు బలమును అనుసరించి యుండును."( 2 థెస్సలోనిక 2:9,10)

అసత్య బోధనలలో మరియు ఆచారములలో అధికమగుచున్న శ్రద్ధ యొక్క కారణము చేత ఎందుకు దేశముల మరియు సమాజముల వృద్ధి అవుచున్న సంఖ్య సంశయశీలత, శూన్య పరిత్యాగము మరియు నిరీక్షణలేని తనము యొక్క హింసించు శక్తులతో కప్పబడుచున్నవి. ఇది అర్థము చేసికొనుట కష్టము కాదు. సాతాను దారిచూపు స్తంభములు ఉదహరించి చెప్పుటకు ఎన్నో ఉన్నాయి. కాని వాటిలో ఏ ఒక్కటి కూడా మనుష్యుల యొక్క ఒకే ఒక్క విమోచన కర్తగా ప్రభువైన యేసుక్రీస్తువైపు సూచించవు అని నీవు నిశ్చయముగా ఉండవచ్చును.

ప్రపంచపు చీకటి జీవిత వర్ణనకు విరుద్ధముగా దేవుని యొక్క వర్తమానము నిశ్చయముగా మనోవ్యాకులము, కలవరము. మరియు మరణవులలో ఒకటి కాదు. అతనిది నిరీక్షణ యొుక్క వర్తమానమైయున్నది. అది క్రీస్తుతో ప్రతిష్టింపబడినట్లుగా స్థిరమైన మరియు ప్రతిధ్వనించు జీవితము. దేవుని కొరకైన అన్వేషణలో నీవు పరిశుద్ధ గ్రంథము చదివినపుడు పరిశుద్ధాత్మ ఎల్లపుడు నిన్ను ప్రభువైన యేసుక్రీస్తు "ఎవరైతె నేనే మార్గము సత్యము, జీవము" అని చెప్పిన వారివైపు సూచించును. మరియు వేరొకరు ఎవడును లేరు. ఎందుకంటె "నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని ( యోహాను 14:6) లో యేసు కొనసాగించి చెప్పెను.

దేవుడు నిన్ను మోసకరమైన దారిచూపు స్తంభములను గూర్చి హెచ్చరించెను. ఆ విధముగా నీవు తప్పుగా నడిపింపబడవు. నీ ఆలోచన శక్తిని వృద్ధి చెందుతున్న మోసకము కమ్ముకొనుటను గూర్చికూడ అతడు నీకు తెలియజేయుచున్నాడు. ఇపుడు అతడు నీకు "నేను మిమ్మును గూర్చి ఉద్ధేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్ధేశములే కాని హానికరమైనవి కావు. ఇదే యెహోవా వాక్కు. మీరు నాకు మొఱ్ఱపెట్టుదురేని మీరు నాకు ప్రార్థన చేయుచు వత్తురేని నేను మీ మనవి ఆలకింతును. మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణ మనస్సుతో నన్ను గూర్చి విచారణ చేయు నెడల మీరునన్ను కనుగొందురు, నన్ను నేను మీకు కనపరచు కొందును, ఇదే యెహోవా వాక్కు. నేను మిమ్మును చెరలో నుండి రప్పించెదను, నేను మిమ్మును చెరపట్టియే జనుల లోనికి ఏ స్థలముల లోనికి మిమ్మును తోలివేసితివో ఆ జనులందరిలో నుండియు ఆ స్థలములన్నిటిలో నుండియు మిమ్మును సమకూర్చి రప్పించెదను; ఇదే యెహోవా వాక్కు. ఎచ్చట నుండి మిమ్మును చెరకు పంపితినో అచ్చటకే మిమ్మును మరల రప్పింతును'' ( యిర్మియా 29:11-14 ) అని వాగ్ధానము చేయుచున్నాడు.

## తలంచుటకు స్వల్ప విరామము

1. ఏ రకమైన మనస్సు సృష్టకర్తను కాకుండ సృష్టినే పూజించును? (రోమా 1:22-28 చదువుము)
2. దేవుని కొరకైన నీ అన్వేషణలో నీ బుద్ధి కుశలతకు సంబంధించిన ఏ సమస్యనైనా తీర్చుటకు ఏ తాళపుచెవి ఉన్నది? (యోహాను 7:17 చదువుము)
3. దేవుడు అతని వద్దకు నిన్ను నడిపించుటకు నీకు స్పష్టమైన 'దారిచూపు స్తంభము'ను ఇచ్చెనా? (యోహాను 5:12 చదువుము)

అనేక సంవత్సరముల క్రితము ఇంగ్లాండులోని ఒక ఆదివారపు బడి తరగతిలో ఒక అబ్బాయి, అతని ఆదివారపు బడి ఆధ్యాపకుడిని ఇలా అడిగెను: "దేవుడు అల్లరి బాలురను ప్రేమించునా?" మరియు ఆ అధ్యాపకుడు, "లేదు, నిశ్చయముగా ప్రేమించడు" అని అన్నాడు. అయ్యో, ఒక బాలునికి ఇలా చెప్పుట బుద్ధి పూర్వకముగా కాని దైవదూషణ కాదా! దేవుడు అల్లరి అబ్బాయిలను ప్రేమించకపోతె, అతడు నన్ను ఎప్పటికీ ప్రేమించి యుండడు! ' ప్రేమ సరిచేయ వలసి వచ్చిన దానిని కనుగొన్నప్పుడు దానిని సరిచేసినచో అది ప్రేమయే కాదు' అని షేక్స్‌ఫియర్ అన్నాడు.

*జె. కాంప్‌బెల్ మోర్గన్*

అధ్యాయము 7

# దేవుడు నిజముగా నన్ను ప్రేమించుచున్నాడా?

నీకు ఎవరైనా చాల ప్రాముఖ్యమైన వారి ప్రేమను నీవు ఎపుడైనా ప్రశ్నించావా? లేక ఎపుడైనా నీవు ప్రేమించుచున్న కొందరు, దానిని వారు విశ్వసించనపుడు నీవు దానిని రుజువు చేయుటకు ప్రయత్నించావా? ఈ రెండు దృష్టాంతములలో కొన్ని సందర్భములలో నిజమైన ప్రేమను పదములలో కంటె క్రియల ద్వారా ఇంకా మంచిగా వ్యక్తము చేయబడును అని నీవు తెలిసికొందువు.

పదముల కంటె క్రియలు మరి ఎక్కువగా శక్తివంతమైనవి కాబట్టి, దేవుడు నీకొరకు తన ప్రేమను యేసు సిలువ మీద చనిపోయినపుడు అతడు చేసినదాని ద్వారా రుజువు చేసెను. నీవు దీని ముఖ్యభావమును గ్రహించినపుడు దేవుడు నిన్ను నిజముగా ప్రేమించును అనుదానిని నీవు గ్రహించుటకు సహాయపడు వేరొక వివరణ నీకు అవసరము లేదు.

నేను క్రీస్తు వద్ద పశ్చాత్తాపపడిన తర్వాత, నేను తంబురాను ఊదు ఒక యవ్వన బాలుడు మరియు సైనికుని యొక్క వాస్తవ కథను చదివితిని. వారు ఇద్దరు బోయర్ యుద్ధ సమయమున సైన్యములో

పనిచేసిరి. తంబురాను ఊదుబాలుడు విల్లి హోల్ట్‌ను దేవుడు లేని ఏడుగురు సైనికుల డేరాకు నియమించినపుడు అతడు 12 సంవత్సరములవాడు. ఆ మనుష్యులలో బిల్ ఒకడు అయితే బిల్‌వలె గాక విల్లి ప్రభువైన యేసుక్రీస్తులో భయభక్తులు కల్గిన విశ్వాసి. ప్రతి రాత్రి అతడు తన పడక ప్రక్కగా నిశబ్దముగా ప్రార్థన చేసికొనుటకు మరియు తన పరిశుద్ధ గ్రంథమును చదువుటకు మోకాళ్ళ మీద కూర్చొనెను. అతడు ఆ విధముగా చేసినపుడు ఇతర సైనికులు వెక్కిరించిరి మరియు శపించిరి.

ఒక రోజు సైన్యాధిపతి సిపాయిల జట్టును సైనిక విన్యాస ప్రదర్శనగా ఉండునట్లు పిలిచెను. విల్లి మరియు బిల్ నియమింపబడిన డేరా వద్ద ఒక దొంగ జాడ తెలిసినది. నేరస్తుని ఆచూకీ కనుగొనుటకు నిరాశ ప్రయత్నముగా సైన్యాధిపతి అతని కడపటి ఆజ్ఞను ఆ సిపాయిల జట్టు సమస్తమునకు ప్రకటించెను. "నా హెచ్చరికలు ఉపయోగకరముగా లేవు" అని చెప్పెను. "నిన్నటి రాత్రి ఆ దొంగ మళ్ళీ దానివద్ద ఉండెను. ఈ రోజు నేరస్తుడు తన్నుతాను దోషిగా గుర్తించి మరియు తన శిక్షను ఒక మనుష్యునిగా తీసుకొనుటకు ఒక్క చివరి అవకాశమును ఇచ్చెదను. అతడు ప్రతి స్పందించనిచో సైనిక జట్టులోని ప్రతి ఒకరు అతని వట్టి వీపు మీద ఏడు కొరడా దెబ్బలతో శిక్షింపబడుదురు. కాని ఒకవేళ మీలో ఒకరు ముందుకు వచ్చి ఆ శిక్షను తీసుకున్న యెడల మిగతా వారు క్షమింపబడుదురు" అని చెప్పెను.

తీవ్ర నిశ్శబ్దము తర్వాత విల్లి అవధానములలో నిలబడి ముందుకు అడుగులు వేసి, "అయ్యా, ఇపుడే మీరు అన్నట్లుగా 'ఒక మనిషి ఆ శిక్షను అనుభవించుటకు ముందుకు వచ్చిన మిగిలినవారు క్షమింపబడుదురు', అయ్యా, నేను ఆ మనిషిగా ఉందును" అని చెప్పెను. ఆ సైన్యాధిపతి కోపముతో తెలియని ఆ పిరికి వానికి వ్యతిరేకముగా పెద్దగా అరచి "నీ శిక్షను అనుభవించుటకు అమాయక బాలుని నీవు ఎందుకు అనుమతించుచున్నావు", ఏ ఒక్కరు కూడ

కదలలేదు. "అయితే" అని ఆ సైన్యాధిపతి "మీరు అందరు ఒక అమాయక బాలుడు నేరస్తుని యొక్క శిక్షను అనుభవించు దౌర్భాగ్యపు దృశ్యమును చూచెదరు" అని చెప్పెను.

సైన్యాధిపతి తన మాటలను నిజము చేస్తూ విల్లి యొక్క వీపును దిగంబరము చేయటకు ఆజ్ఞను ఇచ్చెను మరియు వెంటనే క్రూరమైన కొరడా దెబ్బలు ఆరంభమయ్యెను. కఠిన దెబ్బలకు విల్లి సొమ్మసిల్లి క్రింద పడిపోగా అకస్మాత్తుగా బిల్ ఆ వేడుకను ఇక ఎంతోసేపు భరించలేక వరుస క్రమమునుండి త్వరగా పోయి "ఆపండి, నేను దొంగను" "నా శిక్షను నేను అనుభవిస్తాను" అని అరచెను. మూర్ఛనుండి తేరుకొని లేచి విల్లి తన కళ్ళను మెల్లగా పైకెత్తి బిల్‌వైపు చూస్తూ చాల మెల్లగా మాటలాడెను. "అది అంత సరే. బిల్, సైన్యాధిపతి ఇపుడు తన మాటల ప్రకారము వెనక్కి వెళ్ళడు. నీ శిక్షనంతటినీ నేను అనుభవిస్తాను". మరియు అతడు అలాగే చేసెను.

చిన్న వాడైన విల్లి కొరడా దెబ్బల యొక్క ఫలమునుండి మరి ఎప్పటికీ కోలుకోలేదు. కాని విల్లి పరలోకమునకు వెళ్ళుటకు ముందు, ఇపుడు బిల్ విరిగి, నలిగిన మనిషిగా అతని పడక ప్రక్కన ఏడుస్తూ "ఎందుకు విల్లి? నా కొరకు నీవు దానిని ఎందుకు చేసావు? నేను దానికి అర్హుడిని కాను" అని చెప్పెను. విల్లి మామూలుగా జవాబిస్తూ 'బిల్' అని పిల్చి "నేను కొన్నిసార్లు నిన్ను దేవుడు ఎంతగా ప్రేమిస్తున్నాడో నీతో చెప్పుటకు ప్రయత్నించితిని కాని నీవు ఎప్పుడూ పరిహసించి తృణీకరించితివి. నేను నీ శిక్షను పొందినచో యేసు నీ పాపము కొరకు చనిపోవుటకు, నీ స్థానములో శిక్ష అనుభవించుటకు సిలువ వేయబడినపుడు అతడు నిన్ను ఎంతగా ప్రేమించాడో గ్రహించుటకు ఇది నాకు సహాయపడును అని నేను తలంచితిని" అని చెప్పెను. విల్లి పరలోకమునకు వెళ్ళుటకు ముందు ప్రేమించు క్రీస్తు ద్వారా ఉచితముగా ఇవ్వబడిన రక్షణను బిల్ అంగీకరించెను.

తప్పిపోయిన మానవాళి కొరకు పరలోకము క్రీస్తులో దాని జయోత్సాహ రక్షణ ఉద్యమమును ఆరంభించెను. అది ప్రేమ – దేవుని యొక్క ప్రేమ మనలో ప్రతి ఒక్కరికి కొరకు అది క్రీస్తు యొక్క బలిదాన త్యాగము మరియు బాధయైన అత్యాశ్చర్యమైన అద్భుత కార్యమును శీఘ్రముగా ప్రేరేపించెను.

## పరిపూర్ణ మనుష్యుడు

గొల్గాతా కొండమీద మూడు సిలువలు లేవనెత్తబడెను. వారిలో ఇద్దరు దొంగలుగా సిలువ వేయబడిరి. ఆ నేరస్తుల మధ్య ప్రభువైన యేసు మేకులతో కొట్టబడి అతడు అక్కడ చనిపోయెను.

అతడు సిలువ వేయబడినపుడు హింసాత్మక నొప్పితో కూడిన బాధయొక్క చివరి గంటలలో దొంగలలో ఒకరు సాహసించి కృత న్యాయవ్యవస్థ క్రిందవారు ముగ్గురూ మరణించునట్లుగా శిక్షింపబడుటను గూర్చి అతని అభిప్రాయమును వ్యక్తము చేసెను. అది ఆశ్చర్యముగా కనిపించవచ్చు, అతని ప్రాథమిక అక్కర తన సొంత శరీరము చిత్రహింస పెట్టబడిన మరియు అధికముగా వేధింపబడిన దాని కొరకు కాదు. దానికి బదులుగా, అతని ఆలోచనలు రోమా న్యాయ చట్టము, యేసుతో కూడ ఇద్దరు దొంగలవలె అదే మరణముతో శిక్షింపబడుటలో ఎలా పరిధి దాటిన దానివైపు త్రిప్పబడెను. ఈ సుస్పష్టమైన అన్యాయము అతనిని శ్రమ పెట్టినట్లు కనబడుచున్నది. చనిపోవుచున్న దొంగ నిర్మలముగా మరియు వినయముగా మూడు సూక్ష్మ గ్రాహ్యమైన సూచనలు అతడు తన చివరి క్షణము సమీపించునపుడు చేసెను.

**మొదటిది:**"మన క్రియల చొప్పున మనము అర్హులమైన దానిని మనము పొందుచున్నాము". క్లుప్తమైన, వినయమైన ఆ వివరణలో చనిపోవుచున్న దొంగ తన నేరమునకు అతని వ్యక్తిగత బాధ్యతను

ఒప్పుకొనెను మరియు అతడు తన వ్యక్తిగత అపరాధములను నిస్సందేహముగా సమ్మతించెను.

**రెండవది:** 'మనము నిజముగా, న్యాయముగా చనిపోవు చున్నాము' ప్రస్తుత దినములలో చిన్న దొంగతనము మరియు హింసాత్మక బందిపోట్ల కార్యములు కూడ సర్వ సామాన్యమైనపుడు మొదటి శతాబ్దములో అలాంటి నేరములు ఎంత తీవ్రముగా ఎంచబడెను అని గ్రహించుట కష్టము కావచ్చు. కాని మూడు క్లుప్తపదములలో చనిపోవుచున్న దొంగ అతని నేరస్తాపనలను ఒప్పుకొనుట చేత వ్యక్తము చేసెను. అతని కాలములో మరణకరమైన శిక్షా–నిర్ణయతీర్పులు చట్టబద్ధమైనవి మరియు న్యాయమైనవి. "మనము న్యాయముగా చనిపోవలసిన వారము".

**మూడవది:** "ఈ మనుష్యుడు ఏ తప్పిదమును చేయలేదు". దొంగ అతడు అలా తన వ్యక్తిగత తప్పును ఒప్పుకొనుట మరియు అతడు ఎలా చట్టవ్యవస్థ యొక్క న్యాయమును అంగీకరించు దానిని చదువుట విశేషమైనప్పటికీ ఎవరైతె తన ప్రక్కన సిలువమీద వ్రేలాడుచున్న యేసును గూర్చిన అతని అభిమానమును చదువుట అది పూర్తిగా విస్మయ కరమైనది. చనిపోవుచున్న దొంగ ఈ మనుష్యుడు – ఈ యేసు నిరపరాధి అని మరియు అందుకే అన్యాయముగా శిక్షింపబడి మరణించు చున్నాడని తె లిసుకొనెను.

దొంగ, తన సొంత పాపము యొక్క ఒప్పుకోలుతో అతడు సిలువ మీద వ్రేలాడుచుండగా అతనికి యేసువైపు తిరుగుటకు తప్ప వేరొక ఏ నిరీక్షణ లేకుండెను. అలా అతడు వెంటనే మనః పూర్వకముగా "యేసూ, నీవు నీ రాజముతో వచ్చునపుడు నన్ను జ్ఞాపకము చేసికొనుము" అని అర్థించాడు. ప్రభువైన యేసు అపరాధము, అవసరముల యొక్క అలాంటి యదార్థ పశ్చత్తాపమునకు అతడు ఎప్పుడునూ చేసినట్లుగానే ప్రతిస్పందిస్తూ "ఈ దినము నీవు నాతో కూడ పరదైసులో ఉందువు" అని వాగ్ధానము లూకా 23:39-43 లో ఇచ్చెను.

ఆ రోజు ఎవరైతె ప్రభువువైపు త్రిప్పబడిన అందుకు పాపుల మాదిరిగా పశ్చత్తాపపడిన పాపులు అందరివలె చనిపోవుచున్న దొంగ నిత్యత్వ జీవితమును గూర్చి స్థిరనిశ్చయతతో ఉండెను. సరియైన వ్యక్తి అయిన ప్రభువు అయిన యేసు క్రీస్తువైపు అతడు తిరిగెను. మరియు సరియైన స్థలము ఎక్కడైతె యేసు మరణించెనో ఆ సిలువ వద్ద అతని కనికరము కొరకు అడిగెను.

అవును ఆ భక్తి పూర్వక భయంకరమైన రోజున చనిపోవుచున్న దొంగలలో ఒకరి కన్నులలో ప్రభువైన యేసు నిరపరాధి. అలా తర్వాత కాలములో ఇద్దరు శిష్యులు వారి గ్రహణలో ఇంకా మరెక్కువగా ప్రత్యేకమైన వారు. వారు యేసు పాపరహితుడని సాక్ష్యమిచ్చిరి. ఈ శిష్యులలో ఒకరు అపొస్తలుడైన పౌలుతో కలిసి అతడు యేసు యొక్క పాపరాహిత్యమును తన వ్యక్తిగతమైన సాక్ష్యముగా వ్రాసిపెట్టెను.

**పేతురు:** ప్రభువైన యేసు యొక్క సన్నిహిత స్నేహితుడును, ఉద్రేక కార్యముల మనుష్యుడిగా ప్రసిద్ధి పొందెను. అందుకే అతడు యేసు యొక్క పాపరహిత్యమును గూర్చి సాక్ష్యమిచ్చినపుడు అతడు తన వ్యక్తిత్వ ప్రకారముగా ఒక కార్యపదమును ఉపయోగించెను. "అతడు ( ప్రభువైన యేసు) ఏ పాపము చేయలేదు" (I పేతురు 2:22).

**యోహాను:** ప్రభువైన యేసుతో బహు ప్రత్యేకమైన స్నేహమును కలిగి ఉండెను. దాని ఫలితముగా అతడు తరచుగా తన ప్రభువును సమూహముల యొక్క విమర్శనాత్మక అజమాయిషీ నుండి అతడు దూరముగా ఉన్నప్పుడు గమనించి తెలిసికొనుటకు అవకాశము ఉండెను. యోహాను ఈ అనుకూల దర్శనముల నుండి స్పష్టముగా సాక్ష్యమిచ్చినది ఏమనగా "అతనిలో (ప్రభువైన యేసు) ఏ పాపము లేదు", (I యోహాను 3:5).

**పౌలు:** అట్లుండగా అసాధారణ ప్రతిభకు ప్రసిద్ధిగాంచిన ఒక పండితుడు. అందుకే పౌలు ఒక విద్యావేత్తగా మరియు జ్ఞానిగా ప్రభువైన

యేసును గూర్చి మాట్లాడినపుడు అతడు ప్రకటించిన అది ఆశ్చర్యమైనది కాదు. "అతడు ఏ పాపము ఎరుగడు" (2 కొరంథీ 5:21).

అలాంటి అధికారిక త్రిక సాక్ష్యములు క్రీస్తు యొక్క పాపరహిత జీవితమునకు సంబంధించినవి బహుగా మనస్సునకు హత్తుకున్నవిగా ఉన్నవి. కాని ఈ సూక్ష్మగ్రాహ్యములను "ఆహా, చనిపోవుచున్న దొంగగా లేదా అపొస్తలులైన పేతురు, యోహాను లేదా పౌలులలో ఎవరి ద్వారా స్థూలముగా వివరింపబడలేదని కొందరు త్రోసివేయుకోరుదురు. చనిపోవుచున్న దొంగ ఒక నిరాశయైన మనిషి మరియు అపొస్తలులు ప్రభువైన యేసుపై వారి భక్తి చేత దురభిమానులై ఉన్నారు" అయితే ఇపుడు యూదయకు రోమను అధిపతియైన పొంతి పిలాతును గూర్చినది ఏమిటి? నిశ్చయముగా అతడు క్రీస్తు యొక్క స్నేహితుడు కాదు. ఐనప్పటికీ ఎవరైతే తప్పుడు నిందలతో యేసుకు వ్యతిరేకముగా ప్రకటించి అతనిపై నేరము మోపిన వారికి జవాబునిచ్చునపుడు పొంతి పిలాతు అతని మరణమునుండి తప్పించు ఉద్దేశము గలవాడై బహిరంగముగా "ఇదిగో నేను మీ ఎదుట ఇతనిని విమర్శింపగా మీరితని మీద మోపిన నేరములలో ఒక్కటైనను నాకు కనబలేదు" (లూకా 23:14).

కాని, ఈ మానవ సాక్ష్యములైన ఈ అన్నింటిని పరలోకములో అతని సింహాసనము నుండి తండ్రియైన దేవుని ప్రకటనలతో మనం సరిపోల్చినపుడు అవి ఎంత? ఒకవ్యక్తి ఒక బహిరంగ కూడికలో మాట్లాడబోవునపుడు అలాంటి ఒకరు మర్యాదగా పరిచయము చేయబడుట సరియైనది మరియు యుక్తమైనదిగా తలంచవచ్చును. అదే విధముగా యేసు తన సొంత బహిరంగ పరిచర్య ప్రారంభించబోవునపుడు తండ్రియైన దేవుడు తన యొక్క ప్రియమైన కుమారుని పరిచయం చేయు ఆధిక్యతను తనకే దాచిపెట్టుకున్నాడు. పరలోకము నుండి గొప్ప కంఠధ్వనితో ఆ తండ్రి "ఇతడు నా ప్రియ కుమారుడు, ఇతనియందు నేను ఆనందిచుచున్నాను" (మత్తయి 3:17)లో ప్రకటించెను.

యేసు ఈ ప్రపంచములో మానవ ఆకారములో ఉన్నపుడు దేవుడు సృష్టించిన మానవుడు నివసింపవలసినట్లుగా అతడు నివసించెను అని తండ్రికి తెలుసు. ఇతరులైన ప్రతి వ్యక్తియు పడిపోయి "దేవుని మహిమను పొందలేకపోవుచున్నాడు" (రోమా 3:23). కాని యేసు మాత్రము కాదు! అతడు ప్రతి విషయములోను సంపూర్ణమైనవాడు. అందుకే యేసు తన బహిరంగ పరిచర్య ప్రారంభించబోవునపుడు అతని తండ్రి అతనిని పరిచయం చేసెను మరియు అతని ప్రియ కుమారుడు నివసించిన విధములో మహా ఆనందమును అతని "పరిశుద్ధ తండ్రి" యోహాను 17:11 లో వ్యక్తము చేసెను.

మనము ఇప్పటికీ వివరించపబడినట్లుగా ప్రభువైన యేసు, దేవుని కంటె ఎప్పుడూ తక్కువ కాదు. అందువలననే తన్నుతాను తగ్గించుకొని కన్యకయైన తల్లి గర్భముద్వారా జన్మించుటకు నమ్రతగా సమ్మతించి నెరవేర్చుట, అది విస్మయకరమైనది. మనుష్యుని యొక్క రూపమును తను తీసుకొని అనుభవించెను. ఒక మనుష్యుని యొక్క తండ్రి సంపూర్ణముగా విధేయుడుగా లేనట్లయిన అతని తండ్రికి కల్తీలేని సంతోషమును ఎప్పటికినీ తీసుకొని రాలేడు, అయినా యేసు భూలోక యాత్ర అంతటిలో తన తండ్రికి ఎల్లపుడు విధేయుడై మరియు అతనిపై ఆధారపడి ఉండెను. ఆ విధముగా అతని యొక్క మానవాళి తన పరలోకపు తండ్రి పరిశుద్ధత, ప్రేమ మరియు ఉద్దేశము యొక్క భూలోక శైలి అయినది.

అతడు దేవునిగా, అతడు సృష్టించిన గ్రహము మీద ఒక మనుష్యునిగా నడచెను. ప్రభువైన యేసు ఎప్పుడు కూడ దేవుని కంటె తక్కువ కాదు. 33 సంవత్సరాలుగా మనుష్యుడు దేవుడు ఆదేశించినట్లు ఎలా నివసించాలో అతడు మనుష్యుల లోకానికి చూపించాడు. దేవుడు మనుష్యుని చేసినట్లుగా జీవించుటకు యేసు మావత్వములో ఎప్పుడైనా అతిక్రమించలేదు. ఆ సంవత్సరములలో పరలోకపు తన తండ్రికి ఎల్లపుడు సంపూర్ణముగా లభించునట్లు ఉండెను. అందు

కారణముచేతనే తండ్రి ఎవరైతే మనుష్యుల మధ్య పరిపూర్ణ వ్యక్తిగా నివసించిన తన ప్రియమైన కుమారుని తేరి చూచినపుడు బహుగా ఆనందిచెను.

నిరపరాధిగా! పాపరహితునిగా! పరిపూర్ణముగా! చనిపోవుచున్న దొంగకు మరియు పొంతి పిలాతునకు యేసు నిరపరాధిగా ఉండెను. పేతురు, యోహాను, మరియు పౌలులకు యేసు పాపరహితుడుగా ఉండెను. పరలోకమందున్న పరిశుద్ధ తండ్రికి యేసు పరిపూర్ణుడుగా ఉండెను. నిరపరాధిగా! పాపరహితునిగా! సంపూర్ణముగా! అయినా కూడ అతడు మన కొరకు చనిపోయెను. మనలో ప్రతి ఒక్కరి కొరకైన అతని గొప్ప ప్రేమ కారణము చేత మన కొరకు చనిపోయెను.

## హద్దులేని ప్రేమ

ఇపుడు నీ ఊహలో మొదటి మంచి – శుక్రవారపు ఘోర సంఘటనలను చూచిన వారిని కలసికొనుటు ప్రయత్నించు. సిలువ చుట్టు గుంపు నోళ్ళు వెళ్ళబెట్టి, వారు దారుణమైన వేడుక కనుల ముందు ఉండగా చూచి మరియు వారు విస్మయకర నెత్తుటిదృశ్యమును దానికి వ్యతిరేకముగా ఎదుర్కొనిరి.

యేసుకు ఇరువైపుల ఒక్కొక్క నేరస్తుడు వ్రేలాడుబడెను. వారు సహమనుష్యుల ఎదుట ఆ ఇద్దరు మనుష్యులు అపరాధులు, మరియు వారి సృష్టికర్తయైన దేవుని ఎదుట వారు ఇద్దరును దోషులే. ఆ దేశము యొక్క చట్టము ద్వారా వారి ఇద్దరికి దోష పరిహారముగా మరణము సరియైనది.

ఆ ఇద్దరి మనుష్యుల మధ్య యేసు తన సొంత సిలువ మీద వ్రేలాడెను. ఆ దొంగలకు భిన్నంగా యేసు మనుష్యుల ఎదుట నిరపరాధి మరియు పాపరహితుడు మాత్రమే కాక అతడు తన పరిశుద్ధ తండ్రి ఎదుట పరిపూర్ణ సంపూర్ణుడు కూడా "దేవుడు... క్రీస్తులో"

(కొరంథీ 5:19), "నిష్కళంకమైన గొఱ్ఱె పిల్ల వంటి క్రీస్తు" (I పేతురు 1:19) పాపియైన మనుష్యునికి కొరకు ప్రత్యామ్నాయముగా దేవుని హృదయ ప్రేమ చేత బుద్ధి పూర్వకమైనది యేసు యొక్క మరణము.

దొంగలు మరణించవలసివారు. కాని నిశ్చయముగా ప్రభువైన యేసు కాదు. మొదట యేసు తన విమర్శకులతో మాట్లాడుతూ స్థిరముగా "నేను దాని మరల తీసుకొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను. ఇందు వలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణమును తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను, దాని పెట్టుటకు నాకు అధికారము కలదు. దాని తిరిగి తీసుకొనుటకు నాకు అధికారము కలదు; నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితినని" (యోహాను 10:17,18) లో చెప్పెను. మరియు తన శిష్యులకు అతని విశాలమైన ప్రేమను వివరించి శీఘ్రముగా వెళ్ళునపుడు అతడు "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టు వాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడు ఎవడును లేడు" అని (యోహాను 15:13)లో చెప్పెను.

ప్రభువైన యేసు మరణించి, పునరుత్థానుడైన తర్వాత అపొస్తలుడైన పౌలు ఇంకా నొక్కి వక్కాణించి చెప్పెను. దేవుడు క్రీస్తులో ఉండెను మరియు అది "మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపయెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను" (2 కొరంథీ 5:21). శతాబ్దముల తర్వాత మన పాపమునకు ప్రతిగా క్రీస్తు యొక్క అద్భుత సత్యమైన మరణము భావగర్భితమైన క్రింది మాటలలో వ్యక్తము చేయబడినది.

నీవు నా నీతిగా ఉన్నావు
నీ పాపముగా నేను ఉంటిని
నా దానిని నీవు అనుభవించావు
మరియు నీది నాకు ఇచ్చావు.
నీవు ఎమైతే కావో నీవు అయినావు
నేను ఎమైతే కాదో అది నేను అయినాను.

## ఒక గోదుమ గింజ

ప్రభువైన యేసు అతనికి సమీపముగా ఉన్న మరణమును ఎరిగిన వాడుగా తన హృదయమును అతని శిష్యుల ఎదుట తెరచి ఇలా చెప్పెను. "ఇప్పుడు నా ప్రాణము కలవర పడుచున్నది. నే నేమందును? – తండ్రీ, యీ గడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము, అయినను ఇందుకోసమే నేను ఈ గడియకు వచ్చితిని, తండ్రీ, నీ నామము మహిమ పరచుమని చెప్పెను. అంతట–నేను దానిని మహిమ పరచితిని, మరల మహిమపరతును అని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" ( యోహాను 12:22,28). దేవుని యొక్క మహిమకు అలాంటి హృదయ పూర్వక ఒప్పందమునకు అతని తండ్రి సంతోషముగా ప్రతిస్పందించెను.

నీవు ఇపుడు అడగవచ్చు "సిలువ వేయబడుట అనే ఘోర దృశ్యము వంటి దాని వలన భూమి మీద దేవుడు ఎలా మహిమ పర్చబడ్డాడు?

సరె, మనము తండ్రి మరియు కుమారుని మధ్య విస్తరించిన అనురాగ సంబంధము నుండి కీలకమైన వివరణమును అవలోకించుదము. యేసు తన శిష్యులకు బోధించిన వాటిని జ్ఞాపకము చేసికొందము, "గోదుమ గింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే ఉండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును" ( యోహాను 12:24).

అవును యేసులాంటి పరిపూర్ణమైన సంపూర్ణ మనిషి ఎప్పటికీ చనిపోకుండానే పరలోకమునకు నేరుగా వెళ్ళవచ్చును. మానవజాతి అందరిలో అతడు మాత్రమే నిరపరాధి, పాపరహితుడు మరియు పరిపూర్ణుడు, కాబట్టి మరణమునకు అతని మీద ఎలాంటి హక్కు, అధికారము లేదు. దానికి ప్రతిగా అతినిలో ఉండునట్లుగా నిన్ను మరియు నన్ను పరలోకమునకు తీసుకొని పోవుటను సాధ్యము చేయుట ద్వారా తండ్రిని మహిమ పర్చునట్లు అతడు ఎంచుకొనెను. అద్భుతం! ఎంత ఆశ్చర్యమైన ప్రేమ యొక్క కార్యము.

అతడు చనిపోయి ఉండక పోయినచో అతనితో పరలోకమునకు తీసుకొని వెళ్ళు ఆత్మీయ ఫలము యేసుకు ఉండెడిదికాదు. మరియు నీవు నేను నిత్యత్వమును పోగొట్టుకొని శిక్షింపబడి ఉండేవారము.

అది అట్లుండగా, యేసు యొక్క మరణమునకు నీ వ్యక్తిగత ప్రతిస్పందన చేత నీ సొంత నిత్యత్వగమ్యమునకు ఇపుడే నిర్ణయం తీసుకోవాలి. అవి ఆశ్చర్యకరముగా కనిపించవచ్చు, అతడు ఇచ్చు క్షమాపణను మరి కొందరు ప్రజలు తిరస్కరించుటను కోరుకొందురు మరియు ఇంకొందరు అతని ప్రేమ త్యాగమును గూర్చి తటస్థముగా నిలచి ఉందురు. ఒక వ్యక్తి యేసును ఉత్సాహముగా తిరస్కరించినా లేదా అతడు యేసు గూర్చి ఏమియు చేయకపోయినను ఫలితము మాత్రము ఒకటే. నిత్య జీవితమునకు, వెలుగు మరియు ప్రేమకు ఒకే ఒక్క మూల ఆధారము నుండి శాశ్వతముగా వేరు చేయబడుదురు. ఈ దారుణమైన స్థితి క్రింది పదములలో వివరింపబడినది.

మరణించుట, నీవును మరణించుదువు,
ఒక మరణం అంత గొప్పగా మరణిస్తుందా,
శాశ్వతంగా మరణిస్తుంది,
ఎప్పుడూ మరణించుదువు, కాని ఎప్పటికీ మరణించవు.

కాని కృతజ్ఞతాపూర్వకముగా దేవుని ప్రియమైన కృపవలన నీవు పాపివి అని యేసు వద్ద నీ పాపముల నిమిత్తము నీవు ఏమియు చెల్లించుటకు ఏమి కూడ చేయలేవని పశ్చత్తాప పడిన నీ పాపముల కొరకు ప్రియమైన ప్రత్యామ్నాయమైన యేసు మరణముతో నీ విశ్వాసమును పెట్టిన యెడల, మరియు నీ పాపము నుండి నీవు త్రిప్పబడి నీ కొరకు చనిపోయినందువలన అతనికి కృతజ్ఞత చెల్లిస్తూ, నీ జీవితము మరియు హృదయములోనికి అతనిని ఆహ్వానించినచో అపుడు ప్రభువైన యేసు నీకు ఈ వ్యక్తిగత వాగ్దానము ఇచ్చును. "నేను తండ్రి యొద్దనుండి బయలుదేరి లోకమునకు వచ్చియున్నాను. మరియు లోకమును విడిచి

తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను" ( యోహాను 16:28), "నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద ఉండుటకు మిమ్మును తీసుకొని పోవుదును" ( యోహాను 14:3).

ఏమైనా నిత్యజీవితము పరలోకములో నీ భవిష్యత్తు నిశ్చయము అంతమాత్రమే కాక అది ప్రభువైన క్రీస్తు యేసును విశ్వసించు మరియు ప్రేమించు ప్రతి ఒక్కరికి ప్రస్తుతమున్న మహిమాన్విత నిజమైన వాస్తవము. అలాంటి ప్రజలకు దేవుడు ఇలా వాగ్దానమును ఇచ్చెను. "దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందు ఉన్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు. దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేని వాడే" (I యోహాను 5:11,12).

ప్రభువైన యేసుక్రీస్తు వ్యక్తిలో నిత్యజీవము ఉన్నది మరియు అతడు తన నివాసమును మానవ హృదయములో ఏర్పరచు కొన్నపుడు ఆ తక్షణ క్షణమునందే నిత్య జీవితము అరంభము అగును.

## అపరిమితమైన విలువ

ఇది వరకే మనము గమనించినట్లు దేవునిలో మనము శాశ్వతముగా జీవించాలంటే మనము మన పాప సమస్యకు ఒక పరిష్కారమును కనుక్కొవాలి. మన జీవితములోని పాపమునకు జవాబు యేసు మరణములో కనుగొనగలము. దేవుని యొక్క పరిశుద్ధత, దేవుని యొక్క న్యాయము మరియు దేవుని యొక్క ప్రేమ, ఇవి అన్నియు క్రీస్తు సిలువ వద్ద కలసికొనినవి. అక్కడ అతని పరిశుద్ధత భద్రపరచబడినది. అతని న్యాయము నిర్దోషి అని నిరూపించి సమాధానపడినది. మరియు అక్కడ దేవుని ప్రేమ నీవు మరియు నాలాంటి పాపులైన ప్రజలను ఆలింగనము చేసుకొనినది.

ఆస్వాల్డ్ చేంబర్స్ తన రోజువారి భక్తి సంబంధ పుస్తకము "నా సమస్తశక్తి అతని గొప్పతనము కొరకు"లో ఈ ముగింపు హెచ్చరికను ప్రకటించెను.

దేవుడు బహుదయగలవాడైన మరియు ప్రేమ కల్గినవాడు కాబట్టి సహజముగా అతడు మనలను క్షమించునని చెప్పు దేవుని పితృత్వ అహ్లాదకరమైన దృశ్యమునుండి జాగ్రత్త పడుదుము. ఏమైనప్పటికీ కొత్త నిబంధనలో రాగద్వేషములకు స్థానము లేదు. క్రీస్తు సిలువ ద్వారా అతని అనుగ్రహము మనమీద పూర్వపు స్థితో తిరిగి పెట్టుటకు మరియు దేవుడు పాపమును క్షమించు ఒకే ఒక్క ఆధారము. మరి ఏ ఇతర మార్గములో కాదు. ఇది సత్యమని మనము గ్రహించినప్పటికీ కూడ ఎంత అపరిమితమైన విలువ ద్వారా దేవుడు దానిని మనదిగా చేసిన ఇంకను సర్వ సాధారణ విశ్వాసములో పాప క్షమాపణ తీసుకొని త్వరగా మర్చిపోవుట సాధ్యమే.

మనము ఇంతకు ముందే విల్లిహోల్టు యొక్క స్వార్థరహిత కార్యమును ప్రస్తావించినప్పటికీ నిశ్చయముగా సిలువ మీద దేవుడు సహించిన బాధకు ఏమనుష్యుడు సాటిరాడు. ఇది మన కొరకు అతని ప్రేమను పోల్చు ఒక నిదర్శనము మాత్రమే. మరియు ఆత్మీయ ప్రాణాధారమైన వాక్యము మనము పిలుచు పరిశుద్ధ గ్రంథము ద్వారా అలాంటి త్యాగ పూరిత ప్రేమ యొక్క సంపూర్ణ దర్శనము దేవుడు ఇచ్చుటకు తన సొంత తెరను తానే ప్రక్కకు తొలగించెను. అయినా కూడ మన మితమైన గ్రహింపు యొక్క సామర్థ్యము నుండి ప్రేమ యొక్క గొప్పతనము మించిపోవుచున్నది. అయినా కూడ అలాంటి విస్మయ కరమైన ప్రేమకార్యము ప్రతిబింబిస్తూ మనము దేవుని ప్రేమ యొక్క కొంత పొడవు మరియు వెడల్పు, ఎత్తు మరియు లోతులను అభినందించుట ప్రారంభించెదము.

యేసు సిలువ మీద మరణించు సమయమున అతడు మన పాపముల కొరకు మూడు విధములుగా బాధపడినాడు.

సిలువలో యేసు యొక్క శరీరము అధికమైన వేదనతో హింసింపబడినది. సిలువలో అతని ప్రేమ అంతము వరకు విస్తరించినది. మరియు ఈ గాయములు అన్నిటికంటెను మరి ఎక్కువగా తండ్రితో అతడు ఎల్లప్పుడునూ సంతోషించిన అతని ఏకత్వము యొక్క వెలుగు, మహిమ, మరియు సమాధానము నుండి కత్తిరింపబడినది.

అవును, యేసు సిలువలో సహించిన బాధ మన మానవ గ్రహింపునకు మించినది. మనము అతని శరీరక బాధ, మానసిక బాధ మరియు ప్రత్యేకముగా అతని అత్మీయ బాధను ప్రతిబింబించిన, మనము అతని ప్రేమ పరిమాణములు పాపులైన ప్రజల కొరకు ఉన్న వాటిని ఒక క్రొత్త రీతిలో అభినందించుదువు.

శరీరక బాధ: అమూల్యమైన రెంబ్రాంట్ చిత్ర పట నాశనమును ఒక మురికియైన కాగితము ముక్కల నష్టముతో సమాన పరచుట వాస్తవముగా అది బొత్తిగా అసాధ్యమైనది. అంతకంటె ఎక్కువగా సంపూర్ణ మానవుడు క్రీస్తు యేసు యొక్క మరణమును ఇతర ఏ మానవుని మరణముతో కూడ యుక్తముగా పోల్చలేము లేక ఎప్పటికీ సమాన పరచలేము.

పాత నిబంధనలో మనము కచ్చితముగా ముందు చెప్పబడిన తర్వాత యేసు సహించు శరీరక ఆకారము లేని అతని శరీరమును గూర్చి మనకు అక్కడ చెప్పబడినది "యే మనిషి రూపము కంటె... అతని రూపము చాల వికారము.." ( యెషయా 52:4), ఏమైనా ఆంగ్ల భాషాంతరీకరణ ఈ వాక్య భాగమును హెబ్రూ మూలగ్రంథము యొక్క పూర్తి భావముతో తెలియ జేయుటలేదు. ఈ వివరణలో దేవుడు అతని ప్రియ కుమారుడు ఇక మానవ పోలికలేని విధముగా అసభ్య పరచబడునని స్పష్టము చేసెను. క్రీస్తు శరీరక విధము ఆవయవ నష్టము గూర్చి యేసు తనే ప్రవచించెను. "ఇదిగో మనము యెరూషలేమునకు

వెళ్ళుచున్నాము. మనుష్యకుమారుడు ప్రధాన యాజకులకును శాస్త్రులకును అప్పగింపబడును. వారాయనకు మరణశిక్ష విధించి ఆయనను అన్య జనుల కప్పగించెదరు. వారు ఆయనను అపహసించి, ఆయన మీద ఉమ్మివేసి, కొరడాలతో ఆయనను కొట్టి చంపెదరు. మూడు దినములైన తర్వాత ఆయన తిరిగి లేచును అని చెప్పెను" (మార్కు 10:33,34).

మరియు కచ్చితముగా జరిగినది ఇదే! తర్వాత మార్కు వివరిస్తూ ప్రత్యక్ష సాక్షులు చూచిన దానిని "మరియు రెల్లుతో ఆయన తలమీద కొట్టి ఆయన మీద ఉమ్మివేసి, మోకాళ్ళూని ఆయనకు నమస్కారము చేసిరి. వారు ఆయనను అపహసించిన తరువాత ఆయన మీద ఉన్న ఊదారంగు వస్త్రము తీసివేసి, ఆయన బట్టలాయనకు తొడిగించి, ఆయనను సిలువ వేయుటకు తీసుకొని పోయిరి'' (మార్కు 15:19,20) లో చెప్పెను.

రోమా శిక్షను అమలు చేయు వాడు రక్షకుని యొక్క దేహమును తోలువారులతో పదునైన ఎముక లేదా సీసము ముక్కలతో కట్టిన దానితో కొట్టి గాయములు చేసెను. ఇది నిర్ధయగా అతని వీపు మరియు అతని రొమ్ము రెండింటి మీది మాంసమును చిద్రము చేసెను. అందువలననే కీర్తనలలో అది ప్రవచింపబడినట్లు క్రీస్తు చెప్పెను. "కుక్కలు నన్ను చుట్టుకొని యున్నది. దుర్మార్గులు గుంపుకూడి నన్ను ఆవరించి యున్నారు, వారు నా చేతులను నాపాదములను పొడచియున్నారు. నా యెముకలన్నియు నేను లెక్కింపగలను, వారు నిదానించుచు నన్ను తేరి చూచుచున్నారు" (కీర్తనలు 22:16,17). అవును ప్రభువైన యేసు ప్రతివిధములోను సంపూర్ణమైనవాడు. అత్యంత వేదనాభరితమైన మరియు దుఃఖకరమైన మరణమును పొందెను. అతడు బాధపడినట్లు కాయలు కాచి మొండితేరిన శరీరక అంగచ్ఛేదము అయిన అతని శారీరక రూపము నిజముగా మానవత్వ రూపము లేనివాడుగా చేయబడెను.

దేవుడు నిన్ను ఎలా ప్రేమిస్తున్నాడు అని నీవు గ్రహించుటకు ఇది ఇంకా సహాయపడుచున్నదా?

మానసిక బాధ: సిలువ వేయబడిన ప్రభువైన యేసు శరీరక బాధ మన మానవ గ్రహణ శక్తికి అతీతమైనది. అయినప్పటికీ అది అతని వాస్తవమైన బాధలో ఒక బాగము మాత్రమే అతని శరీరక బాధ అతని లోతైన వేదన ఉపరి భాగమును మాత్రమే తాకినది.

సిలువ మీద అతడు ఇంకా గొప్ప మానసిక ఆవేదనం అనుభవించెను. యోహాను భయంకర గంటల సంఘటనలను మన కొరకు వ్రాసెను. "వారు యేసు నొద్దకు వచ్చి, అంతకు ముందే ఆయన మృతిపొంది యుండుట చూచి ఆయన కాళ్ళు విరుగగొట్టలేదుగాని సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్ళును కారెను" ( యోహను 19:33,34).

నేను వైద్య అధికారులు వ్యక్తము చేసిన వారి నమ్మకమును విన్నాను. అదేమనగా యేసు పగిలిన హృదయంతో చనిపోయాడు అను దానికి రక్తమును మరియు నీళ్ళు రెండింటి ఉనికికి సూచనగా ఉన్నది. కొందరు గుండె నిపుణులు ఈ దృగ్విషమును ఇంకా వివరముగా వివరిస్తూ సూచించినది ఏమనగా యేసు యొక్క హృదయము వాస్తవముగా పగిలినపుడు అతని రక్తము హృదయము మీద పొర వంటిది. ఉబ్బి ఆవరింపబడిన సంచిలోనికి త్రోయబడినది. ఇది సైనికుడు రక్షకుని యొక్క ప్రక్కను గ్రుచ్చినపుడు అక్కడ రక్తము మరియు నీళ్లు రెండు బయటకు వచ్చినట్లుగా ఈ విషయము విశదపరచుచున్నది. కీర్తనలు 69 వ అధ్యాయములో క్రీస్తు యొక్క కచ్చితమైన ఇతర ప్రవచనముల మధ్య మనము అతని పగిలిన హృదయ వేదనయైన ఒక ప్రవచనమును ప్రతిబింబించును. "నిందకు హృదయము బ్రద్దలాయెను నేను బహుగా కృషించియున్నాను. కరుణించు వారి కొరకు కనిపెట్టుకొంటినిగాని

యెవరును లేకపోయిరి. ఓదార్చువారి కొరకు కనిపెట్టుకొంటిని గాని యెవరును కానరారైరి, (కీర్తనలు 69:20), అవును యేసు యొక్క వర్ణింపలేని మానసిక బాధ అతని ప్రేమగల హృదయమును నిజముగా బ్రద్దలు చేసినది.

అతని ప్రేమయైన హృదయము అంతటను మానవ జాతి యొక్క కూర్చిన మొత్తము బాధ అక్కడ అతని మచ్చలేని ప్రాణము మీద ఉప్పొంగెను. పాపుల నుండి ప్రత్యేకపర్చబడిన అతని ప్రాణము ''పవిత్రుడును, నిర్దోషి , నిష్కల్మషుడును, పాపులతో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును, ఆకాశ మండలము కంటె మిక్కిలి హెచ్చయినవాడునైన ఇట్టి ప్రధాన యాజకుడు" (హెబ్రీ 7:26) అయిన, ఆలోచించలేని ముద్రించలేని నరకపు మురికి అంతయు అక్కడికి దొరలిపోయినది. అక్కడ ప్రభువైన యేసు పగిలిన హృదయముతో మరణించెను.

ఇది దేవుడు నిన్ను ఎంతగా ప్రేమించుచున్నాడు అని నీవు గ్రహించుటకు ఇంకను సహాయము చేయుచున్నదా?

**ఆత్మీయ బాధ:** ప్రభువైన యేసు సిలువ మీద ఇంకా ఎక్కువగా ఏడ్చెను. "యేసు –ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను. ఆ మాటకు నాదేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్థము" (మత్తయి 27:46). ఇదివరకే మనము గమనించినట్లుగా మన యొక్క పాపము చేత మరియు మన వారసత్వమైన పాపపు గుణము చేత మనము దేవుని సహవాసము నుండి దూరపర్చబడ్డాము. పరలోకము నుండి సహాయము రానట్లయినచో మనమందరము ఆత్మీయంగా చచ్చిన వారము. కాని ప్రభువైన యేసు పరిశుద్ధాత్మ ద్వారా కన్యక గర్భము ధరించి సంపూర్ణముగా అతని జీవితమంతయును పాపరహితుడుగా ఉండెను. నీ పాపము మరియు నా పాపము తన మీద వేసుకున్న హేతువుచేత తప్ప మరి ఏ ఇతర కారణము నిమిత్తము మరియు తన తండ్రి కూడ సిలువ మీద అతనిని విడిచిపెట్టుట వలన అతడు మరణించెను.

మనకొరకు అతని మరణమునకు అతని తండ్రి యదార్థమైన ఆత్మీయ ఎడబాటు నుండి అతి దుఃఖకరమైన వేదన కూడ రగిలినది.

నీ కొరకు మరియు నా కొరకు కుమారుడు పాపము అయినపుడు, పరలోకపు తండ్రి మరియు పరిశుద్ధాత్మ యొక్క సన్నిధి అవసరమును బట్టి ప్రియ కుమారుని నుండి వెనుకకు తీసుకొనబడినది.

కాలగతులు ఆరంభము కాక పూర్వము నుండి త్రిత్వమైన వివరింపలేని దేవుని వెలుగులో అతడు నివసించినప్పటికీ అతని నిత్య మహిమ యొక్క ఏకత్వము మరియు పరిశుద్ధత నుండి ఇపుడు యేసు దూరపర్చబడెను. అది ఆత్మీయ మరణము.

యేసు సిలువ మీద వ్రేలాడినపుడు శాశ్వతమైన వెలుగు అయిన దేవుడు చీకటి అయిన పాపముతో సహజీవిగా ఉండలేకపోయెను. అందుచేతనే యేసు నీ పాపము మరియు నా పాపము కొరకు మరణించినపుడు ఈ దుష్టప్రపంచము గంభీరమైన మూడు గంటల వరకు కటిక చీకటిలో ఆశ్రయము పొందుట అది ఆశ్చర్యము కాదు.

చీకటిలో సూర్యుడు మరుగు చేయబడినప్పటికీ,
మరియు అతని మహిమలు లోపల మూసివేయబడిన,
సృష్టి యొక్క పాపము అయి మనుష్యుని కొరకు
క్రీస్తు, బలవంతుడైన సృష్టికర్త మరణించెను.

– ఐజక్ వాట్స్ (1674-1748)

“దేవుడు వెలుగైయున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు” (1 యోహాను 1:5). దేవుని పరిశుద్ధత యొక్క వెలుగూ, మానవుడి పాపపు చీకటి ఎన్నడూ కలిసివుండలేవు. నీవొక దీపం వెలిగించినపుడు చీకటి అదృశ్యమైనట్లే, ఆ దీపాన్ని ఆర్పివేసిన యెడల చీకటి నిలచివుంటుంది. నశించిన మానవాళియొక్క పాపమును యేసు మోసినపుడు అంధకారమే జయించింది.

విచారకరముగా, దేవుని విమోచనాత్మక ప్రేమ యొక్క వెలుగునుండి తొలగిపోయే ప్రతి ఒక్కరి నిత్యత్వపు స్థితి కూడ ఈ ఆధ్యాత్మిక అంధకారము వలె ఉండును. అర్ధరాత్రి కంటే ఎక్కువైన చిమ్మచీకటి; ఏకాంతవాసము కంటే ఎక్కువైన ఒంటరితనం, కాలం కంటే సుదీర్ఘమైనది. “ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను

గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి'' (యోహాను 3:19). యేసు నుండి తొలగిపోవుట వలన కలుగు ఫలితం ఆధ్యాత్మిక అంధకారము, మరణము- ఆధ్యాత్మిక మరణమూ, నిత్యమరణము. యేసు వద్దకు తిరిగి రావడం వలన కలుగు ఫలితం జీవము- ఆధ్యాత్మిక జీవమూ, నిత్యజీవము.

### విజయపు కేక

శుభవార్త ఏమనగా, బిక్కుబిక్కుమంటూ గడిపిన ఆ అంధకారమయమైన మూడు గంటల వ్యవధి ముగిసే సమయానికి, యేసు దుఃఖాక్రాంతుడై ''నా పని అయిపోయింది'' అంటూ రోధించలేదు. ఖచ్చితంగా అలా చెయ్యలేదు! ప్రేమయొక్క విమోచనా కార్యం నెరవేర్చబడింది. అందుకే ఆయన ఇప్పుడు ''సమాప్తమైనది'' అని విజయోత్సవంతో ప్రకటించాడు (యోహాను 19:30)

నీ, నా పాపములకు మూల్యం సంపూర్ణముగా చెల్లించబడెను. సమాప్తమైనది!

ఇప్పుడు, ఆయన తన విమోచనా కార్యమును పరిసమాప్తి చేసిన మీదట, త్రియేక దేవునిలో ప్రభువైన యేసు నిత్యమూ అనుభవించిన ఆ వెలుగు సహవాసము మరల శాశ్వతముగా పునరుద్ధరించబడెను (యోహాను 17:5). ఇక నీవూ నేనూ పాపం కొరకు చెల్లించవలసింది ఏమీలేదు. నీ పక్షంగా యేసు ముగించిన కార్యమును రద్దుచేయుటకు సాతాను చేయగలిగింది కూడ ఏమీలేదు. విషసర్పమైన సాతానుడి కోరలు పీకివేయబడ్డాయి.

### మరణము మరణపు అధిపతిని జయించెను

దేవుడు రక్తమాంసములు ధరించుటకు కారణము ఆయన నీ నా పాపముల కొరకు మరణించగలుగుటయే కాక ''మరణము యొక్క బలము గలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును'' (హెబ్రీ 2:14) ఆయన రక్తమాంసములలో పాలివాడాయెను.

స్పృహతప్పిన గొల్యాతును హతమార్చడానికి అతని ఖడ్గాన్నే ఉపయోగించిన దావీదు వలె యేసు కూడ సాతానుడిని సంపూర్ణముగా

ఓడించుటకు వాని సొంత ఆయుధమైన మరణాన్ని ఉపయోగించాడు. యేసే మానవాళికి (స్త్రీపురుషులకు) నిజమైన ముక్తిదాత. ఆయన దేవుని విమోచకుడు- ప్రజలను నిత్యమరణము నుండి, ఆధ్యాత్మిక చెఱనుండి విడిపించగల ఏకైక వ్యక్తి. మానవాళిని తన స్వరూపమందు నిర్మించిన దేవునిపై తిరుగుబాటు చేసిన సాతానుడు ప్రతి మనిషిమీద ప్రయోగించ తలపెట్టిన ఆయుధమే ఆ చెఱ.

యేసు తన సొంత నిజమైన మాంసము, నిజమైన ఎముకలతో కూడిన శరీరములోనే సాతానుని ఓడించి, మరణమును జయించి సమాధినుండి తిరిగి లేచాడు. ఆ తర్వాత ఆయన పరలోకమునకు ఆరోహణమగుట గురించి చదువుతాం. *మనకంటే ముందుగా మన పక్షమున ప్రవేశించెను* (హెబ్రీ 6:20). తొలిసారిగా ఒక మానవుడు-అపరాధములేని, పాపరహితుడు, పరిపూర్ణుడైన మానవుడు పరలోకంలో అడుగుపెట్టాడు. ఆయన సిలువ మరణమును బట్టి ఇతరులు వెంబడించుటకు వీలుగా ఇప్పుడాయన మార్గము తెరచినాడు.

దేవుడు తనను నిజంగా ప్రేమించాడని ఆ కాలంలో చార్లెస్ వెస్లీకి నమ్మకం కుదిరింది గనుకనే ఆయన ఈ పాట రాశాడు: **"ఆశ్చర్యమైన ప్రేమా: ఎది ఎలా సాధ్యం; నా దేవుడవైన నీవు నాకోసం మృతిచెందుటయా?"**

## అయితే ఇప్పుడు క్రీస్తు లేపబడియున్నాడు!

> అయితే వాస్తవమేమనగా, క్రీస్తు (మెస్సయా) మృతులలోనుండి లేపబడి (మరణమందు) నిద్రించినవారిలో ప్రథమఫలముగా అయ్యాడు. మనుష్యుని ద్వారా మరణము (లోకములోనికి) వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానము కలిగెను (1 కొరింథీ 15:20-21)

దివంగత డా. శాంగ్‌స్టర్ గారు నేను విన్నవారిలో అత్యంత ప్రతిభాశాలియైన వక్తలలో ఒకరు. తన ప్రభువు రక్షకుడునైన యేసు క్రీస్తు గురించి అమోఘంగా మాట్లాడటానికి వీలుగా తన కంచు కంఠాన్ని ఉపయోగించుటకు ఆయన ఎంతగానో ఆనందించేవాడు. అయితే విచిత్రమేమిటంటే, తన మరణానికి ముందు డా.శాంగ్‌స్టర్ నోటి క్యాన్సరు మూలంగా బొత్తిగా మాట్లాడలేకపోయాడు. మరికాసేపట్లో పరలోకానికి

వెళ్లబోయే ముందు తన కూతురికి సైగచేసి ఒక పెన్సిలు, పేపరూ తెమ్మన్నాడు. ఆ ఈస్టరు ఆదివారపు ఉదయాన అతడు ఇలా రాశాడు: "నోరుండి కూడ క్రీస్తు లేచాడని కేకలు వేయాలన్న కోరిక లేకపోవడం కంటే గాఢమైన కోరిక ఉండి నోరు లేకపోవడమే మేలు!"

అపొస్తలుడైన పౌలు తనపై మోపబడిన నిందల విషయంలో తాను నిర్దోషినని నిరూపించుకొనుటకు అగ్రిప్ప రాజు యెదుట హాజరైనపుడు, అతడు వారి గమనాన్ని క్రీస్తు శ్రమలవైపునకును, ఆయన పునరుత్థానము వైపునకును ఆకర్షించాడు:

> "...క్రీస్తు శ్రమపడి మృతుల పునరుత్థానము పొందువారిలో మొదటివాడగుటచేత, ఈ ప్రజలలకును అన్యజనులకును వెలుగు ప్రచురింపబోవునని..." (అపొ.కా. 26:22)

ఏదిఏమైనా, యేసు క్రీస్తు ప్రభువు పునరుత్థానానికి ముందు, ఇతరులు సశరీరులుగా మృతులలోనుండి లేపబడినారని క్రొత్త నిబంధనలో వ్రాయబడివుంది. లాజరు, యాయీరు కుమార్తె, నాయీను విధవరాలి కుమారుడు ఇలా లేపబడినవారే. వీరందరినీ యేసు ప్రభువు అద్భుతంగా జీవముతో లేపినప్పటికిని, వారు కొద్ది సంవత్సరాలకే మరలా చనిపోయారు. అయితే యేసు క్రీస్తు ప్రభువు విషయంలో అలా జరుగలేదు. ఈనాడు ఆయన శారీరకంగా మాత్రమే కాదు, ఆత్మసంబంధముగాను, శాశ్వతముగాను సజీవుడైయున్నాడు. వాస్తవానికి మృతులలోనుండి లేవవలసిన ప్రథమఫలము ఆయనే!

మరణమునకు, క్షీణతకూ నిలయమైన సమాధి జీవమునకు సృష్టికర్త అయిన వానిని ఎలా బంధించగలదు? యేసు క్రీస్తు ప్రభువు సృష్టికర్తయైన దేవుడు గనుక ఆయన శూన్యములోనుండి జీవమును కలిగించాడు. ఒక పరిపూర్ణ మానవుడిగా, యేసు రక్షకుడైన దేవుడు గనుక సమాధిలోనుండి జీవమును రప్పించాడు, విశ్వాసముతో ఆయనను స్వీకరించు ప్రతి వ్యక్తికీ పరలోకానికి మార్గం సుగమం చేశాడు. అట్టివారికి ఈ వాగ్దానం ఇవ్వబడింది:

> "అయినను దేవుడు కరుణా సంపన్నుడైయుండి, మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినపుడు సయితము

మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతో కూడ బ్రదికించెను. కృపచేతమీరు రక్షింపబడియున్నారు. క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచునిమిత్తము క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను'' (ఎఫెసీ 2:4-7).

కొరింథు పట్టణంలో ఉన్న విశ్వాసులకు రాస్తూ, వారు తమ పాపము యొక్క పర్యావసానముల నుండి రక్షింపబడినారని వారికి గుర్తుచేశాడు. ఏలయనగా ''లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను'' (1 కొరింథీ 15:3,4) అను ఉపదేశము వారికి అప్పగింపబడెను (కట్టుబడి యుండెను; నమ్మి దానిపై ఆధారపడిరి). ఈనాడు ప్రతి నిజవిశ్వాసి కూడా ''క్రీస్తు నా పాపముల కొరకు చనిపోయి, తిరిగిలేచెను, ఆయన యందు నాకు నూతన జీవమును అనుగ్రహించును'' అను గొప్ప మహిమాన్విత వాస్తవముపై ఆధారపడి నిశ్చింతగా ఉంటాడు.

**మొదటి రోజు నుండి మూడవ రోజు వరకు**

ఇప్పుడు మీరు ఒక విషయమై ఆలోచిస్తూ ఉండవచ్చును. అదేమనగా ''యేసు క్రీస్తు ప్రభువు సిలువవేయబడినది మొదలు మూడు రోజుల తర్వాత సమాధినుండి తిరిగి లేచేంత వరకు ఉన్న ఈ మధ్యకాలంలో ఆయనకు ఏమైయుంటుంది?'' ఇలాంటి ప్రశ్న ఎవరో ఒకరు వేస్తారని ముందుగానే ఊహించాడేమో దేవుడు ఆ ప్రశ్నకు జవాబును బయలుపరచాడు:

''ఆరోహణమాయెననగా ఆయన భూమియొక్క క్రిందిభాగములకు దిగెననియు అర్థమిచ్చుచున్నది గదా. దిగినవాడు తానే సమస్తమును నింపునట్లు ఆకాశమండలము లన్నిటికంటే మరిపైకి ఆరోహణమైనవాడునై యున్నాడు'' (ఎఫెసీ 4:9,10).

అవును, యేసు క్రీస్తు ప్రభువు పరలోకమునకు ఎక్కిపోకముందు వాస్తవానికి ఆయన క్రిందిభాగములకు దిగెనని బైబిలే మనకు

చెబుతున్నది. ఆ తర్వాత ఆయన పాత నిబంధన విశ్వాసులను (విశ్వసించి మరణించినవారిని) తన విజయోత్సవ వాహనంలో పరలోకానికి తీసుకుపోయాడు. ఈనాడు ప్రతి నిజ విశ్వాసి కూడ సంతోషంగా నిశ్చయతను పొందే ఒక విషయమేమనగా మరణపు వాకిలే నిజానికి మహిమకు మార్గము అని వారికి తెలుసు. అద్భుతంగా, క్రీస్తే స్వయంగా భౌతిక, ఆత్మీయ మరణములపై మన పక్షంగా విజయం సాధించాడు.

> ''ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక'' (1 కొరింథీ 15:55-57).

## ఆయన ప్రేమ అను వారసత్వ సంపద

యేసు ప్రభువువారు పరలోకానికి మార్గం సుగమం చేశారని, ఆయన విజయోత్సవ వాహనంలో ఇప్పుడు మనం కూడ ఆయనను వెంబడించవచ్చునని తెలుసుకోవడం అద్భుతం.

అంతేకాదు, ఆయన మరణించకపూర్వం, తనవారిపై ఆయనకున్న ప్రేమతో యేసు ఒక వాగ్దానం చేశాడని, ఆయన పరలోకానికి ఆరోహణమైన తర్వాత భూమిమీద ఉన్న విశ్వాసులకొరకు పరిశుద్ధాత్మను పంపుతానని చెప్పడమే ఆ వాగ్దానమని తెలుసుకోవడం కూడ అద్భుతమే.

తన శిష్యులతో ఆయన ఇలా చెప్పాడు:

> ''నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మనుగూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు'' (యోహాను 7:38,39).

> ఇప్పుడు నన్ను పంపినవానియొద్దకు వెళ్ళుచున్నాను... నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడును ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును... నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్లని యెడల

ఆదరణకర్త మీ యొద్దకు రాడు; నేను వెళ్లిన యెడల ఆయనను మీ యొద్దకు పంపుదును... ఆయన నన్ను మహిమపరచును" (యోహాను 16:5; 14:16,17; 16:7,14).

దేవుడు తన కుమారుని మరణమందు ఎలా మహిమ పొందినాడో మనము ఇంతకు ముందే చూశాం. ఇప్పుడు మీరు మరొక ప్రశ్న అడుగవచ్చు: "నీకోసం, నాకోసం పరిశుద్ధాత్మను పంపుట ద్వారా యేసు ఎలా మహిమపరచబడతాడు?" అని.

దేవుని ప్రేమ ప్రవహిస్తున్న ప్రతి విశ్వాసి జీవితంలో యేసు మహిమపరచబడుతున్నాడన్న వాస్తవము ద్వారా ఈ ప్రశ్నకు కొంతవరకు జవాబు లభించినట్లే. "మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది" అని మనము (రోమా 5:5లో) చదువుతాం. పరిశుద్ధాత్మ వలన వాస్తవ రూపము దాల్చిన దేవుని ప్రేమ మానవ ఆకర్షణ లేదా ఆప్యాయతల ఉన్నత శిఖరాలను సహా మించి వెళ్లగలదు. సిలువమీద క్రీస్తు సంపూర్ణము గావించిన కార్యమునకు నీవు విశ్వాసము వలన ప్రతిస్పందించుచుండగా, యేసు క్రీస్తు ప్రభువు పరిశుద్ధాత్మ యందు నీద్వారా ఇతరులను ప్రేమించ నారంభిస్తాడు. అద్భుతం!

క్రీస్తు నీ పాపముల కొరకు మరణించినాడని నమ్మి, ఆ సత్యాన్ని బట్టి నీ హృదయంలో కృతజ్ఞతలు చెప్పుకోవడం అంటే నీమట్టుకు దేవుని క్షమాపణ, రక్షణార్థమైన ప్రేమ విషయంలో వ్యక్తిగత నిశ్చయత లభించినట్లే.

ఆ తర్వాత, యేసు క్రీస్తువారు నీలో నివశించడానికి నీ జీవితమును అందుబాటులో ఉంచుట అనగా నీ మట్టుకు నీవు ఈ ప్రేమరహిత లోకానికి ఆయన ప్రేమను అందించే వాహనంగా మారినట్లేనన్న మాట.

మహా పండితుడిగా ప్రఖ్యాతిగాంచిన ఓ జర్మను వేదాంతవేత్తను ఒకసారి ఇలా ప్రశ్నించారు: "దేవుని గురించిన మీ లోతైన తత్వం ఏమిటి?" ఆశ్చర్యం కలిగిస్తూ అతడు ఓ చిన్నపిల్లలు పాడుకునే పల్లవితో ఇలా బదులిచ్చాడు: "యేసు నన్ను ప్రేమించెన్, బైబిలు ఇలాగు చెబుతోంది" (జీసస్ లవ్స్ మి దిస్ ఐ నో, ఫర్ ద బైబిల్ టెల్స్ మి సో).

అవును, దేవుడు నిజంగా నన్ను ప్రేమిస్తున్నాడు, దేవుడు నిజంగానే నిన్ను కూడ ప్రేమిస్తున్నాడు!

కల్వరిలో!
రక్షణ ప్రణాళికను యోచించిన ప్రేమ
దానిని మనిషి యొద్దకు తెచ్చిన కృప
దేవుడు పూడ్చిన ఆ మహా అఘాతం
అచటి కరుణ అనంతం, కృప ఉచితం
నాకు దొరికిన క్షమ అపారం
భారభరితమైన నా ఆత్మ పొందెను స్వాతంత్ర్యం
కల్వరిలో!

## ఇరాక్ నుంచి ఓ లేఖ

*"నేనొక ముస్లిం కుటుంబంలో పుట్టాను. ఒక ముస్లిం ఎలా ప్రార్థించాలో, ఉపవాసం ఉండాలో నా కుటుంబం నాకు నేర్పించింది. ముస్లిం యువతిలాగే నేను దుస్తులు ధరించేదాన్ని. నా ముఖం చూచిన ఏ పురుషుడూ పాపం చెయ్యకూడదని నా ముఖానికి ముసుగు వేసుకునేదాన్ని.*

*వీటన్నిటి మూలంగా నాకు చేయడానికి ఏపనీ లేక ఎంతో సమయం ఖాళీగా ఉండేదాన్ని. కాబట్టి నా ఖాళీ సమయంలో రేడియో పెట్టుకొని అందులో వచ్చే అనేక బైబిలు సందేశాలు వింటుండేదాన్ని. ఒకరోజు మా వదిన దగ్గర అందమైన రంగులతో కూడిన మంచి స్టిక్కర్లు కొన్ని చూశాను. మా వదిన అడ్రసుతో నేను నా మొదటి ఉత్తరం మీకు రాశాను. మీరు రాసిన జాబుతో పాటు "దేవునికొరకు నీ అన్వేషణ" అనే పుస్తకం కూడ వచ్చింది.*

*దేవుని కోసం అన్వేషించడం అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను... 7వ అధ్యాయంలో ఒక ప్రశ్న ఉంది: "దేవుడు నన్ను నిజంగా ప్రేమిస్తున్నాడా?" అని. ప్రత్యేకంగా- "దేవుడు నీకోసం సిలువలో ఏమిచేశాడో దానిద్వారా దేవుడు నీపట్ల తనకున్న ప్రేమను చూపిస్తాడు. సిలువ అంటే ఏమిటో నీకు అర్థమైతే చాలు, దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనడానికి మరొక రుజువు అక్కర్లేదు' అన్న పేరాగ్రాపు దగ్గర నేను ఆగిపోయాను.*

*ఈ ఒక్క అధ్యాయాన్నే నేను 100 కంటే ఎక్కువ సార్లు చదివాను. అప్పుడు నాకు ఒక విషయం నిస్సందేహంగా అర్థమైంది- సిలువే నాకున్న ఏకైక మార్గమని."*

*- ట్రాన్స్ వరల్డ్ రేడియో వారి నివేదిక*

## తలంచుటకు స్వల్ప విరామము

1. ఎవరినైనా నీవు ప్రేమిస్తున్నావని నిరూపించుటకు గల శ్రేష్ఠమైన మార్గము ఏమిటి?
   నీవు దానిని చెప్పుట వల్లనా?
   నీవు దానిని చేయుట వల్లనా?
2. దేవుడు నీ కొరకు తన ప్రేమను ఏవిధంగా నిరూపించెను?
3. నీవు దేవుని ప్రేమకు వ్యక్తిగతముగా ఏ విధంగా ప్రతిస్పందిస్తావు?

శస్త్ర చికిత్స గది యొక్క విద్యుదాత్మక వాతావరణములో ప్రతి శస్త్ర చికిత్సవైద్యుడు రక్తమును జీవముతో గుర్తించుటను నేర్చుకొనును. అవి రెండు విడదీయలేనివి. నీవు ఒకదానిని కోల్పోయినచో, నీవు రెండింటిని కోల్పోతావు.

*–డా. పాల్ బ్రాండ్*

అధ్యాయము 8

# నేను జీవమును ఎక్కడ కనుగొనగలను?

మద్యరాత్రి త్వరగా సమీపించున్న సమయము. పారిస్‌లోని గేర్ సెయింట్ లజరే రైల్వేస్టేషను వద్ద నా భార్య మరియు నేను వందల సహ ప్రయాణికులలో ముందుగా తలంచినట్లు 18 గంటల విసుగు కలిగించే రైలు ప్రమాణమునకై వేచి యుంటిమి. రైల్వే అధికారి మమ్ముల‌ను మా రైలుబడి వద్దకు సాగి వెళ్ళుటకు మేము అందరము సహనముతో టికెట్టు అడ్డుకట్ట తెరువబడునట్లు వేచియుంటిమి.

మా చుట్టు ఉన్న వారిలో చాలమంది యౌవన ప్రజలు. డారతి మరియు నేను వారి మద్య కలిసిపోగా ఆ జన సమూహములలో యురప్‌లోని ప్రతి దేశము కూడ హాజరు అయినట్లుగా అది కనిపించినది. ఆ యువజనులలో కొందరు అబ్బాయిలు మరియు అమ్మాయిలు వారి సంచులను సుఖమైన దిండులకు ప్రత్యామ్నాయముగా ఉపయోగిస్తూ చిన్న కునుకు తీయుటకు ప్రయత్నించిరి. రాతి మార్గములో వారు కాళ్ళు చేతులు చాపుకొని యుండగా వారి స్నేహితులు కావాలిగా నిలుచుండిరి. మరియు శాండ్‌విచ్ రొట్టెలను నములుచు ఉండిరి, లేక సిసాలోని నీళ్ళను

కొంచెము కొంచెముగా త్రాగుచు ఉండిరి. మేము అక్కడ వేచియుండు సమయమున మేము ఈ యవ్వన ప్రజలలో అనేకులతో నవ్వుచు, ముచ్చటించుచు ఉంటిమి. వారి యౌవన ఉద్రేకము ఉన్నప్పటికీ వారి ముఖవైఖరి నిరుత్సాహముగా ఉన్నపుడు వారిలో అనేకులు వెదకుచున్న మోసకరమైన "జీవితము"ను వారు ఇంకను గ్రహించలేదు అని వారు ఎరిగియున్నవారు. కొనసాగుటకు ముందు మా సంభాషణ డారతి మరియు నాతో ప్రయాణిస్తున్న వ్యక్తివైపు త్రిప్పబడినది. అతడు ప్రభువైన యేసు క్రీస్తు.

మేము మాట్లాడుచుండగా విశ్రాంతి మరియు సాహసోపేతమైన యౌవన ప్రజలలో కొందరు" సత్యమైన" జీవితమును కనుగొనుటకు వారి కోరికను మాతో పంచుకొనుట ఆరంభించిరి. కొందరు అది ప్రక్క పట్టణములో ఉంటుందని నిరీక్షించిరి. ఇంకొందరు అది ప్రక్కవారి స్నేహములో ఉంటుందని తలంచిరి. మిగిలిన వారు వారి జీవిత అనుభవమును మత్తు పదార్థములో లేక వివిధ రకాల విందులలో వికసింపజేసికొనుటలో, వ్యాధులు సంక్రమించు సంబంధములను గూర్చి భయపడుచున్నారు.

ఆఫ్రికా కుగ్రామములలో ఒక రకమైన అంటువ్యాధిని వారు "బక్క మనిషి వ్యాధి" అని పిలుచుచుండిరి. వైద్య పరిభాషలో దానిని HIV (హెచ్.ఐ.వి) వ్యాధి కారకముగా రోగ నిర్ధారణ చేసిరి. పురుషుడు, స్త్రీ, అమ్మాయి, అబ్బాయిలలో పూర్తిగా అభివృద్ధి చెందిన అపుడు దానిని "ఎయిడ్స్" అని పిలుచుదురు. ఈ భయంకర వ్యాధి వారిలో సంక్రమించిన, ఈ వ్యాధి ఎల్లపుడు వెంటనే మరియు సర్వనాశనము చేయు విధంగా ఉండును! ప్రపంచము అంతట ఉన్న ప్రజలకు ఈ ఘోర ఆపద అయిన ఎయిడ్స్ ఒక "రక్తపు వ్యాధి" గా తెలుసు. శుభ్రపరచు జీవనదిగా ఉండవలసిన రక్త ప్రవాహము, అది మరణము యొక్క అంటు వ్యాధుల నదిగా అయినది.

రక్తము ప్రధానమైన ప్రాణమును ఇచ్చు ప్రవాహము అయినా నాకు రక్తపు దృశ్యము ఎప్పటికినీ అయిష్టముగా ఉండునని నేను ఒప్పుకొనవలెను. వాస్తవముగా నా భయమును జయించుటకు పరిశీలించి ఒక ధైర్య ప్రయత్నముగా నేను ఒకసారి లండను ఆసుపత్రి వద్దనుండి ఆహ్వానమును అంగీకరించితిని. శస్త్ర చికిత్స వైద్యుని కత్తి రోగి యొక్క చర్మమును కోయగా మరియొకమారు నాకు మూర్ఛ వచ్చినది. నేను స్వేదముతో నిండియుండి మరియు పాలిపోవుట గమనించిన నా స్నేహితుడైన డాక్టరు ఆ పరిశీలించు గదినుండి బయటకు వెళ్లమని సలహానిచ్చెను. మరెక్కువగా ఒప్పించు అవసరము నాకు లేకుండెను.

కాని రక్తము యొక్క దృశ్యమునకు ఒక వ్యక్తి యొక్క ప్రతిస్పందనను ప్రక్కన పెట్టిన తీవ్రముగా రక్తస్రావము అవుచున్న ఒక వ్యక్తికి రక్తము ఎక్కించుట ద్వారా జీవమును మరియు ఆరోగ్యమును తిరిగి స్థిరపరచ వచ్చును. ఈ రోజు ఆధునిక విజ్ఞాన శాస్త్రము యొక్క అద్భుతముల కారణమును బట్టి ఆరోగ్యమైన మనిషి రక్తనాళముల నుండి తీసిన రక్తము తర్వాత మరణించుచున్న లేదా తీవ్రముగా అనారోగ్య వ్యాధిగ్రస్తుని రక్తనాళములలోనికి జీవమును ఇచ్చు ఒక నదిగా ఎక్కించవచ్చును.

రక్తము యొక్క అద్భుతములు మరియు రహస్యములను వైద్య పరిశోధన విప్పుటకు ఆరంభించక ముందే చాలా కాలము క్రితము, దేవుడు తనే ఈ విధముగా ప్రకటించెను. "రక్తము దేహమునకు ప్రాణము" (లేవీ 17:11). డా. పాల్ బ్రాండు రక్తము ప్రాణము యొక్క ప్రధాన సారమును కలిగి ఉండునని సంగ్రహముగా అంగీకరించును" శస్త్ర చికిత్స గది యొక్క విద్యుదాత్మక వాతావరణములో ప్రతి శస్త్ర చికిత్స వైద్యుడు రక్తమును ప్రాణములో గుర్తించుట నేర్చుకొనును. రెండు విడదీయలేనివి నీవు ఒక దానిని కోల్పోతే , నీవు రెండింటిని కోల్పోతావు.

అనేక మంది ప్రజలకు తెలియనిది ఏమనగా హెచ్.ఐ.వి.

అంటురోగములాంటి కలుషితములు వాటి ప్రదర్శనా స్థితి మీద ఆధారపడి కొందరినే వరించును. విశ్వవ్యాప్తమైన మరియొక అంటువ్యాధి ఉన్నది. ఎందుకనగా దేవుడు "యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన ఒకని నుండి ప్రతిజాతి మనుష్యులను సృష్టించి, వారి నివాస స్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను" (అపొస్తలుల కార్యములు 17:26), మరణకరమైన ఈ కలుషిత అంటువ్యాధి మానవ జాతినంతటినీ దుఃఖ పెట్టినది. పరిశుద్ధ గ్రంథములో దాని మూలము క్రమానుసారముగా వచ్చు అన్ని తరముల పూర్వీకుడు అయిన ఆదాము వరకు వెనుకగా ఆచూకీ తీయబడినది.

మొదటి ఆదాము "ఆదాము మొదటి మనుష్యుడు" (I కొరంథీ 15:45) పాపము చేసిన దరిమిలా ఆ తర్వాతి తరముల శరీరము యొక్క రంగు, నివాస స్థానము లేక జీవిత దశ ఏమైనప్పటికీ మరణము యొక్క శిక్షావిధి క్రిందకు వచ్చిరి. పరిశుద్ధ గ్రంథము స్పష్టముగా వివరించు చున్నది. "ఆదామునందు అందరు ఎలాగు మృతి పొందుచున్నారో, అలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. అవును, కలుషిత రక్తము ద్వారా శరీరమునకు ఎయిడ్స్ మరణమును మోసికొని పోయినట్లుగానే ఆ కలుషితము కూడ ఆ కారణము చేతనే తరతరముల నుండి కొనసాగుతున్నది. ఒకవేళ అవి అలా కానట్లు అయినచో ప్రజలు శరీరక వ్యాధి మరియు మరణమనే లోయ గుండా వెళ్లక తిన్నగా పరలోకమునకు వెళ్ళి యుండెడి వారు. కాని ఆ స్థితి ఇలాంటిది కాదు.

యేసు జన్మించినపుడు రక్తమునకు జీవము ఇచ్చు ప్రవాహము మానవ జాతిలోనికి ప్రవేశపెట్టబడినందుకు వందనములు దేవా! అది ఈ విధంగా జరిగినది. గాబ్రియేలు దూత మరియకు చెప్పినదేమనగా ఆమె గర్భము ధరించి, కుమారుని కనును. మరియు అతని పేరు రక్షకుడు (యేసు) గా పిలువబడును. గాబ్రియేలు గాబ్రియేలు పెళ్ళికాని కన్యకయైన ఆమె గర్భధారణ ఎలా జరుగుననే ఈ పవిత్రను

కూడ విశధీకరించినది "దూత, పరిశుద్ధాత్మ నీ మీదకి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును" (లూకా 1:35).

పరిశుద్ధాత్మ యొక్క మూలము చేత స్త్రీ యొక్క మూలము ఫలవంతమైనపుడు ఒక అద్భుతము సంభవించినది. ఈ నాటకీయ సంఘటనలో దేవుని యొక్క జీవము (ప్రాణము) మానవ జాతిలోనికి ప్రవేశపెట్టబడినది. అపుడు మరియు అండములోనికి రక్తము ప్రవహించినది. అతని ప్రశస్తమైన రక్తము అనగా కలుషితము కానిది మరియు అపరిశుభ్రమైనది కాదు. నిజముగా ప్రభువైన యేసు రక్తమే జీవము.

తన పుస్తకము: ''రక్తము యొక్క రసాయన శాస్త్రము''లో, ఎమ్.ఆర్. డీహాన్, ఎమ్.డి., గుర్తింపబడిన అనేక శరీర – ధర్మ శాస్త్రము, ప్రసూతి సాధన శాస్త్రము మరియు సంరక్షణ శాస్త్రముల పచురణలను ఉదహరిస్తూ మరియు నిష్కర్ష ముగింపు నిచ్చెను.'' తల్లి తన రహస్య గర్భాశయములో ఆ చిన్న శరీరము యొక్క ఆకార నిర్మాణము కొరకు పుష్టికరమైన మూల ఆహార పదార్ధములను పిండము (అభివృద్ధి అవుచున్న జన్మించని శిశువు) నకు సిద్ధముగా ఏర్పాటు చేయును. కాని, దానిలో ఉత్పత్తి అగు రక్తము అంతయు కూడ అండములోనే ఉత్పత్తి అవుతుంది. గర్భాధారణ సమయమునుండి జన్మించు సమయము వరకు తల్లినుండి శిశువుకు ఒక్క రక్తపు చుక్క కూడ ఎప్పటికీ ప్రవేశింపదు''. ఏమైనప్పటికీ డీహాన్ యొక్క అభిప్రాయముపై వ్యాఖ్యానిస్తూ, డా. రాబర్ట్ ఇ. కోల్‌మాన్ తన పుస్తకములో వ్రాస్తూ, రక్తములో ఇలా వివరించెను: ఈ స్థితి (మానవ శరీర రక్తము పిండములోనే పురుష శుక్ర కణ ప్రవేశము వల్ల ఉత్పత్తి అగును, మరియు అందుచేతనే తల్లి శరీరముతో' సూటియైన స్పర్శ లేదు) అని అప్రతిష్ఠపర్చు ప్రయత్నము లేకుండ అని నా అభిప్రాయము అది ఇతర వైద్య సంబంధ

వైద్యులు తీవ్రముగా దాని బల సంయుక్తికత్వమును ప్రశ్నించుటను మాత్రము నిష్పక్ష పాత ఆలోచన అని నా అభిప్రాయము. ఏమైనా భౌతిక జీవ శాస్త్ర స్వభావ గుణస్థితిని లక్ష్య పెట్టక, అది ఎందుకు ఒక వివాదాంశముగా ఉండుట నేను ఏ కారణమును చూచుట లేదు. యేసు దేవుని చేత గర్భధారణ చేయబడెను. అనే వాస్తవమే యేసు రక్తము యొక్క పరిశుద్ధ గ్రంథ తాత్పర్యమును అవలోకించినపుడు పాపము వంశ పారం పర్యముగా పంపబడుటను త్రోచివేయును.

మానవ రక్తము ఒక అత్యాశ్చర్యకరమైన సంక్లిష్ట మిశ్రమ పదార్థము. ఈ రోజు వరకు కూడా వైద్య పరిశోధనలో ఉన్నవారు ఈ అద్భుత ద్రవ పదార్థము యొక్క జీవమును ఇచ్చే రహస్యములను మరి ఎక్కువగా కనుగొనుటకు కొనసాగించుచున్నారు. సాధారణ మాటలలో మానవ శరీరములోని రక్తము యొక్క కొన్ని పనులు ఈ విధముగా వివరింపవచ్చును. శరీరమును పరిశుభ్రము చేయుట, సరఫరా చేయుట మరియు వ్యాధులను ఎదురించుట, ఇది ఎంత అద్భుతమైనా కూడా, వీని కంటె మరి ఎక్కువ ఆశ్చర్యకరమైనది ఏమనగా దేవుడు అలాంటిదానిని పోలిన ఇంకా అధిక అద్భుతమైన ఉద్దేశములు కల్గిన ఒక రక్త ప్రవాహము నీకును, నాకును లభ్యమగునట్లు చేసెనని తెలుసుకొనుట. నిజమైన జీవమును వెదకు వారికి అందరికి ఆ రక్తము పాపమునుండి శుద్ధీకరించు దేవుని యొక్క కారకముగా ఉన్నది. అతని ప్రశస్తమైన రక్తము నిత్య జీవమును మార్పిడి చేయ ఎక్కింపబడుచున్నది. ఆత్మీయముగా జీవించుచున్న వారికి యేసు యొక్క రక్తము సాతాను పోరాటముల నుండి రక్షించుచున్న వారికి యేసు యొక్క రక్తము సాతాను పోరాటముల నుండి రక్షించు, కాపాడు దేవుని కారకము. ఈ ప్రశస్త రక్తమును గూర్చి మనము "పితృ పారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచి పెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును

నిష్కళంకమునగు గొఱ్ఱె పిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా" (I పేతురు 1:17,18) లో చదువుచున్నాము.

## రక్తము: దాని శుద్ధీకరించు శక్తి

కొంత కాలము క్రితము ఒక పిసినారి అయిన రవాణా చేయు వర్తక సంఘము ఆరోగ్య అవసరముతో రాజీపడినది. వారి లాభమును (వృద్ధి చేసికొనుటకు) ఎక్కువ చేసికొనుటకు ఈ వర్తక సంఘము ఒక టాంకు ట్రక్కును (తొట్టి బండిని) విష పూరిత ఉత్పత్తులను ఒక దిశ వైపు ఉపయోగించిన పిదప మరియు అది అనధికారముగా తిరుగు ప్రయాణములో ఒక ద్రవ ఆహార పదార్థమును అదే తొట్టిలో తీసుకొని పోవుటకు ఉపయోగించినది. దీని ఫలితముగా అనేక మంది ప్రజలు తీవ్ర అనారోగ్యవంతులు అయ్యారు.

ఏమైనా మానవ శరీరములో దేవుడు రెండు రకముల రవాణా చేయు అనగా ఆహారమును కణములకు తీసుకొనిపోవు మరియు అదే సమయములో తిరస్కరించిన నిరుపయోగమును శుభ్రపరచుటకు అద్భుతమైన రవాణా వ్యవస్థను చేసెను. దేవుని పరిపూర్ణ సృష్టిని బట్టి రక్త ప్రవాహములో ప్రతికూల కలుషితమునకు ఆస్కారములేదు. ఆశ్చర్యకరముగా మానవ శరీరములోని ఏ కణము కూడ రక్త నాళము వెంట్రుక యొక్క వెడల్పుకంటె ఎక్కువకాదు. ఈ కణముల నుండి విషపూరిత పదార్థములు తీసివేయబడనట్లు అయినచో అనివార్య ఫలితముగా వ్యాధి లేదా మరణమై ఉండును.

కచ్చితముగా ఇదే దేవుడు పాపపు కలుషిత ఉనికి నుండి మన జీవితములను తొలగించు అతని పద్ధతిని అతడు వివరించినపుడు స్పష్టము చేసినది. యేసు యొక్క ప్రశస్తమైన రక్తము ద్వారా మాత్రమే అలాంటి

శుద్ధీకరణ. "అయితె ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడచిన యెడల, మనము అన్యోన్య సహవాసము గల వారమైయుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును" (I యోహాను 1:7). ఇంకా దేవుడు చెప్పునది ఏమనగా మన పాపములు క్షమింపబడు వేరొక మార్గము లేనే లేదు, ఎందుకంటె "రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదు"( హెబ్రీ 9:22).

## రక్తము : దాని యొక్క జీవమునిచ్చు శక్తి

జీవమును కాపాడుట రక్తము యొక్క ఇంకొకపని శరీరము అంతటికీ అవసరమైన నీరు మరియు పోషణను తీసుకొని పోవుట. రక్తము శరీరపు కణములను మరియు జీవాణువులను చేర్చుటకు తప్పిపోయిన ఈ శరీర నిర్మాణము తక్షణమే మరణించును. అలాగే రక్త ప్రసరణ ఆగి పోయినపుడు శరీరము మరణిస్తుంది. జీవము రక్తములో ఉన్నది.

దీనిని గ్రహించిన మనకు ప్రభువైన యేసు అతని సొంత రక్తమును గూర్చి మాట్లాడినపుడు అతని శిష్యులను ఎంతో కలవర పెట్టిన అతని మాటలను జ్ఞాపకము చేసెను. అతడు దృఢముగా నొక్కి వక్కాణించి చెప్పెను, "యేసు ఇట్లనెను మీరు మనష్యకుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనే కాని, మీలో మీరు జీవము గలవారు కారు. నా శరీరము తిని, నా రక్తము త్రాగువాడే నిత్య జీవము గలవాడు అంత్యదినమున నేను వానిని లేపుదును. నా శరీరము నిజమైన ఆహారము నా రక్తము నిజమైన పానమునై యున్నది. నా శరీరము తిని నా రక్తము త్రాగువాడు నాయందును, నేను వాని యందును నిలిచి యుందుము.'' ( యోహాను 6:53-56).

కాని యేసు అతని నిజమైన భావమును తేటపర్చుచు కొనసాగించి

ఇలా చెప్పెను. "నా శరీరము తిని నా రక్తము త్రాగువాడు నాయందును, నేను వాని యందును నిలిచి యుందుము" ( యోహాను 6:56). ఆత్మీయ జీవితము యొక్క సత్య మూలాధారమును గ్రహించుట అది ఎంతో సంతోషకరము! పాపులను వారి పాపముల నుండి విమోచించుటకు యేసు యొక్క రక్తము చిందింపబడినది. మరియు చిందించబడిన అతని రక్తము వలననే ఇపుడు మనము పంచబడిన అతని జీవములో పాలుపంచుకొనగలము. ప్రభువైన యేసు, 'నేను అతనిలో! అని చెప్పినపుడు అతని రక్తమును త్రాగే సత్యమైన తాత్పర్య ఉద్ధేశమును అతడు స్పష్టముగా విశధీకరించెను! అద్భుతము!

మనలో నున్న క్రీస్తు ఉనికి యొక్క పునరుత్తాన శక్తిని వ్యక్తిగతముగా అనుభవించిన విశ్వాసులు "పునరుత్తానుడైన తిరిగి లేచిన యేసు ఇపుడు నాలో నివసిస్తున్నాడు" అని విజయోత్సాహముగా సాక్ష్యమివ్వగలరు. అలాంటి ప్రజలకు అన్యోన్య సంబంధ సహవాసబల్లవద్ద రొట్టెను మరియు ద్రాక్షారవములో పాలు పంచుకొనుట సులభమైన కపటవములేని స్పష్టమైనది, కృతజ్ఞత మరియు సాక్ష్యమునకు సంకేత చిహ్న కార్యము. ఆశ్చర్యము. విచారకరముగా, కొన్ని క్రైస్తవ మత మహాప్రసాదబల్ల వద్ద పంచి ఇచ్చు రొట్టె మరియు ద్రాక్షారసము నిజముగా క్రీస్తు యొక్క భౌతిక శరీరము మరియు రక్తములోనికి మార్చబడునని పట్టవిడువక ఇంకా నవ్ముు లక్షల ప్రజల ఉన్నారు. మన ప్రభువు ఉద్ధేశించి నిశ్చయించిన అంతరంగములో ఉండు అతని జీవము యొక్క సంకేత చిహ్నముగా గ్రహింపవలసినది. దుఃఖకరముగా, అలాగే మరియు భౌతిక ఒక విషయముగా గ్రహింపబడినది.

పరిశుద్ధాత్మ శక్తిచేత విశ్వాసి పైనుండి జన్మించినపుడు అతని జీవితమునకు అద్భుతముగా ఇవ్వబడిన యేసు ప్రశస్త రక్తము అంకుర మూలమైన జీవమిచ్చు శక్తి. అవును, జీవము కొరకు వెదకు ప్రతి వ్యక్తికి మూల హేతువుగా జీవమునిచ్చు "రక్త మార్పిడి" అవసరము ఉన్నది.

## రక్తము : దాని యొక్క రక్షించు శక్తి

మానవ రక్తపు అద్భుత పని మరి యొకటి ఉన్నది. రక్తము జీవపు శుద్ధీకరణ మరియు జీవమును ఇచ్చుట మాత్రమే కాక అది జీవమును కూడ కాపాడును.

బ్యూబోనిక్ అంటువ్యాధి భారత దేశములో కనుగొన్నపుడు ప్రపంచము అంతట భయము ఆవరించినది. ఆ దేశములో తయారు చేయబడి ప్రయాణించిన అంతర ఖండముల జెట్ విమానములు పొగతో శుద్ధీకరింపబడినవి, మరియు కొన్ని సంఘటనలలో ప్రయాణికులు తాత్కాలిక స్పర్శ రోగులుగా వైద్య పరీక్షల కొరకు ప్రత్యేకించబడ్డారు. ఇతర దేశములకు ఈ మరణకరమైన వ్యాధి వ్యాపింపకుండ, అపుడు భారత దేశము నుండి వచ్చు తర్వాతి విమానములన్నిటి మీద తాత్కాలిక నిషేధము పెట్టబడినది.

బ్యూబోనిక్ అంటువ్యాధి బెదిరింపుయే కాక మానవ శరీరపు ఇతర మరియు జీవమును భయపెట్టు వ్యాధి కారక క్రిముల నిరంతర ముట్టడి ఎల్లపుడు అక్కడ ఉంది. కాని రక్తమునకు భంగము చేసి నివారించు అద్భుత పనితనము ఉన్నది. అది వ్యవస్థకు వ్యతిరేకముగా సూక్ష్మ క్రిముల దండ యాత్రనుండి రక్షించుచు, జీవమును కాపాడే విష పరిహారణ పదార్థ ప్రవాహమును మరియు ఇతర ప్రత్యేకమైన విషపదార్థములను రవాణా చేయును. అలాంటి దండయాత్ర సంభవించినపుడు తెల్లరక్త కణములు (ప్రాథమికముగా అవి రక్షించు ఉద్దేశము కొరకు అక్కడ ఉన్నవి) నాటకీయముగా వాటి సంఖ్యలో అవి వృద్ధి అయి మరియు కపాడు స్థితిలోనికి దూకును.

ప్రభువైన యేసుక్రీస్తు రక్తము ఎక్కువగా మానవ రక్తము యొక్క అద్భుత శక్తి వలె జీవమును రక్షించు పరిచర్యవలె కూడ ఉన్నదని

తెలిసికొనుట ఎంత ఆశ్చర్యము. సాతాను శక్తుల నిరంతర ముట్టడి నుండి విశ్వాసులను రక్షించునది యేసుక్రీస్తు రక్తమే. దేవుని ప్రజలకు మరియు సాతాను మధ్య అంత్యకాల యుద్ధమును గూర్చిన ప్రవచనములలో మనము ఇలా చదువుచున్నాము. వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కాదు (ప్రకటన 12:11). నీవు కూడ యేసు యొక్క ప్రశస్త రక్తపు రక్షించు శక్తి చేత దుష్టుని వర్థిల్లు తప్పులను జయించగలవు.

సాతాను నాశనమునకు కారణ హేతువుగా స్త్రీ యొక్క విత్తనము అది అని తక్షణమే ప్రభువైన దేవుడు వాగ్దానమిచ్చెను. స్త్రీ యొక్క విత్తనము సాతాను యొక్క తలను చితకకొట్టను. కాని సర్పము క్రీస్తు యొక్క మడమను కొరికెను. అవును, ప్రభువైన యేసు క్రీస్తు ఎవరైతే తన ప్రశస్త రక్తమును చిందించిన తనే ఆ స్త్రీ యొక్క విత్తనము, అందువలననే "మరణము యొక్క బలముగల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపచేయుటకును, జీవిత కాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును ఆయన కూడ రక్త మాంసములలో పాలివాడాయెను'' (హెబ్రీ 2:14).

పారిస్‌లోని గారెసెయింట్ లజరే స్టేషను వద్ద మేము కలిసిన బ్రాంతిని వెంబడించు విద్యార్థులవలె కాక ఇతరులైన అనేకులు నిజమైన జీవిత మూలాధరమును కనుగొనిరి. కొంతకాలము క్రితము డారతి, నేను సత్య జీవితమును కనుగొన్నామని నిశ్చయముగా చెప్పు 100 మంది యుగాండ దేశపు ప్రజలను కలిసికొంటిమి. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ప్రశస్త రక్తములో వారు హృదయమును శుద్ధీకరించు, జీవమును ఇచ్చు మరియు దుష్టుని ఎదురించు శక్తిని కనుగొనిరి. వారి పాతవన్నియు గతించిపోయెను. మరియు సమస్తమును క్రొత్తగా చేయబడినవి అని వారు సత్యమైన నిశ్చయతతో సాక్ష్యమిచ్చిరి.

కెన్యా దేశపు రాయభార కార్యాలయపు అధికారులు మమ్ములను సమీపముగా పొంచియున్న ప్రమాదమును గూర్చి హెచ్చరిక అయిన సలహాకు వ్యతిరేకము అయినప్పటికీ డారతి, నేను దేవుని ఆత్మచేత ప్రేరెపింపబడి ఉగాండకు బయలుదేరి వెళ్ళితిమి. దేవుడు ఉగాండ క్రైస్తవ ఉపదేశకులు మరియు వారి భార్యలతో మా చర్చా సమయమును ఏర్పాటు చేసి ఆలస్యము అయినా అలాగే నిలిపిపెట్టెను. అతడు మా తిరుగు ప్రయాణమును ముందుగానే ప్రణాళికా పరచి ఉంచెనని, మేము తర్వాత తెలిసికొంటిమి. మరియొక ఆకస్మిక సైనిక ఘర్షణ సంభవింపక ముందే ఎంటిబ్బెను వదలిన చివరి విమానము మాది, అలా అది జరిగినది.

విమానాశ్రయము వద్ద నేను ప్రవేశించిన వెంటనే మేము మనో భారమైన స్థితి వారి భయము యొక్క వాతావరణమును గ్రహించితిమి. మేము ఎదుర్కొన్న కలవరము, అల్లకల్లోల స్థితి వర్ణించలేనివి. ఆ ప్రదేశము విమానాశ్రయము నుండి ఒక రోడ్డు మీదకు మా కొరకు ఉపయోగపడునట్లుగా చేసిన కొన్ని కారులలో ఒకటి ఇంకా బాంబులు చేసిన రంధ్రములు గొయ్యిలాంటి పల్లముగా ఉన్నది. కొద్ది దూరము తర్వాత ఫిరంగి స్థలము వద్ద అవిధేయులైన సైనికులు ఉన్నారని మేము తెలుసుకున్నాము. వారు ప్రభుత్వ సైనికులో ప్రభుత్వ వ్యతిరేక సైనికులో లేదా సైనిక వస్త్రధారణలో ఉన్న దారికాచి చంపు బందిపోటు దొంగలో మాకు తెలియలేదు. వారు మా డ్రైవరు వారి సొంత జాతికి సంబంధించిన వానిగా గుర్తించిన వెంటనే వారు అయిష్టముగానే మేము ముందుకు సాగిపోవుటకు మరియు మాకు సంబంధించినవి ఏ విధంగా దొంగిలింపబడకుండ, నష్టపరచబడకుండ వారు అంగీకరించిరి.

మేము గమ్యమునకు చేరిన తర్వాత నేను మరియు నా భార్య చర్చలకై కలిసికొను ప్రదేశము భయ విముక్తి చేయబడిన సంఘము మధ్య చీకటియైన మరియు ధూళితో నిండిన కట్టడము అని గ్రహించితిమి. ఏమి అయిన కూడ క్రైస్తవ బోధకులు మరియు వారి భార్యలు వచ్చినపుడు మేము ఈ చుట్టు ఉన్న పరిసరములను తొందరగానే మర్చిపోయితిమి. ప్రభువు తానే మమ్ములను అతని మహిమ యొక్క ఉపొంగే అనుభవము మరియు అతని ప్రత్యక్షతతో కటాక్షించి అనుగ్రహించెను. ఉగాండలో జరిగిన ఈ సమావేశములు జీవించుచున్న దేవునితో పర్వత శిఖర అనుభవమైన కూడికగా మా జ్ఞాపకములో ఎప్పటికీ ఉండునట్లుగా ముద్రింపబడినవి.

మేము పరిశుద్ధ గ్రంథము నుండి పంచుకొనుచున్న దేవుని యొక్క సత్యములను వినుటకు క్రైస్తవ బోధకులు మరియు వారి భార్యలు అసౌకర్యమైన బల్లల మీద ఆనందపరవశ శ్రద్ధాసక్తులతో రోజుకు 8 గంటలు కూర్చుండిరి. నేను బోధించుచుండగా నా భార్య నా సంక్షిప్త వర్ణనలను వినువారికి, ప్రోగుచేసి సహాయకారిగా వ్రాయుటకు ఉపయోగించు నల్లబల్లమీద వ్రాసెను. అకస్మాత్తుగా తలుపు వద్ద నుండి ఒక పోట్లాట వినిపించెను. మత్తుగా నున్న త్రాగుబోతు మనుష్యులలో ఒకడు తన తుపాకితో ప్రవేశ ద్వారము వద్ద ప్రత్యక్షమయ్యెను, గుంపులో నుండి అతని భాగస్వామి అతనిని త్రోసి దారి చూపెను. అతడు తుపాకిని ఝుళిపించి డారతి హృదయము వైపు గురిపెట్టునట్లుగా అతడు దానిని పట్టుకొనెను.

ఈ ప్రియమైన మనుష్యుడు యేసును తెలిసికొనునట్లు మనము అందరము ప్రార్థించుదము" అని ఆమె నెమ్మదిగా చెప్పినది.

కొన్ని క్షణముల తర్వాత అవి నాకు శాశ్వతముగా తోచినవి, నా వ్యాఖ్యాత సంపూర్ణ నిశ్చయ ఆశ్చర్యముతో నావైపు తిరిగి "ఆ త్రాగిన సైనికుడు, 'నేను ఈ స్త్రీ యొక్క దేవునిని తెలిసికొన గోరుతున్నాను' అని మాత్రము అతడు చెప్పిన దానిని నేను నమ్ముట లేదు" అనెను.

తర్జుమా చేయు ఆ వ్యాఖ్యాత ఇంకా మాట్లాడుచుండగా నేను ఎప్పటికీ మర్చిపోలేని ఒక దృశ్యమును చూచితిని. అది ఒక దూత చొరబడి అతనిని మోకరెల్లుటకు బలవంతము చేసినదా లేక అది మా సమావేశములలో ప్రభలముగా వ్యాపించిన దేవుని పరిశుద్ధత మరియు శక్తి యొక్క భయభక్తుల అనుభవము తాగిన సైనికునికి భరించలేనిదిగా అయినదా లేక అది హృదయపు లోతైన అవసరమును అతడు బహాటముగా వ్యక్తము చేయుటకు వినయపు స్వేచ్ఛ పూర్వక ప్రేరేపణా కార్యమా – కారణమేమైనది అది నాకు తెలియదు.

ఆ సరియైన కచ్చిత క్షణమున తుపాకీ మందుగొట్టము నెమ్మదిగా క్రిందకు జారిపోయినది మాత్రము నాకు తెలుసు మరియు ఆ సైనికుడు అతని మోకాళ్ళ మీద పడుచుండగా వినాశనమునకు ఉద్దేశించిన ఆ ఆయుధము నేల మీదకు విడిచి పెట్టబడినది. ఈ సమయము సరిగా తలంచి నిర్ధారించి పెట్టిన ఉపదేశము తర్వాత సమావేశపు నిశ్చయ సమయము కాదు! మరియు డారతి దానిని తెలుసుకున్నది. "ఈ ప్రార్థనను నేను చెప్పిన తర్వాత ప్రార్థించు" అని ఆమె చెప్పినది. అపుడు క్రమ క్రమముగా ఈ మోసగింపబడిన దీనమైన మరియు అక్కరగా అపేక్షించు ఆత్మను పాపులైన మనుష్యుల రక్షకుని సిలువ క్రింది భాగము చెంతకు ఆమె నడిపించినది. అతడు యేసు రక్తముద్వారా సమస్త సత్య జీవితపు మూలాధారమును కనుగొనెను.

ఇపుడు ఈ అనుభవమును నేను ఎందుకు పంచుకొనుచున్నాను? ఆ జ్ఞాపకార్థమయిన సమావేశములో తర్వాత ఏమైతే సంభవించినదో అది కేవలము ఆ కారణమును బట్టియే.

మా సమావేశములోనికి ఎవరైతే చాల దౌర్జన్యముగా వచ్చినట్టి ఆ చొరబాటు దారునికి భయపడు మరియు ద్వేషించుటకు కూడ కొంత కారణము ఉన్న అనేకమంది మా కూడికతో ఉండవచ్చును. ఇటీవల మాలో

కొందరి ప్రాణవములు బెధిరింపబడినవి. అలాంటి ఒక నిష్ఫల ప్రయత్నములో అతని చేతి వేళ్ళు పేల్చివేయబడినవి. అయితే వారు ప్రభువైన యేసును వ్యక్తిగతముగా తెలుసుకొని, ప్రేమించిన కారణమును బట్టి ఆ మనుష్యులే క్రీస్తులో వారి క్రొత్త సహోదరుడైన అతనిని కౌగలించి మరియు ప్రార్థన చేయుటకు అతని చుట్టు గుంపుగా కూడుకొనిరి.

అపుడు ఏ విధమైన సంగీత ఉపకరణము లేకుండ వారు దివ్యమైన ఆఫ్రికా సుమధుర శ్రావ్య స్వరముతో పాటను పాడిరి. పాడిన ఆ పాటను నేను తలపోసినపుడు ఇంకా నా హృదయమును భయభక్తులతో నింపుచున్న ఆ పదములు:

ఓ, యేసురక్తము

ఓ, యేసు రక్తము

ఓ, యేసు రక్తము

పాపము నుండి నన్ను అది శుద్ధీకరించును.

ఆ రోజు మన ప్రపంచ నాయకులు ఒకవేళ మాతోకూడ ఉన్నట్లుయినచో నిశ్చయముగా వారుకూడ కులాంతర, జాతి అంతర మరియు అంతర్జాతీయ పోరాటములకు దేవుని ఒకే ఒక్క సమస్య పరిష్కారమును గూర్చి సాక్ష్యమిచ్చి ఉండెడివారు. "ఆయనయందు సర్వ సంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తము చేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును.. ఆయనద్వారా తనతో సమాధాన పరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను'' (కొలస్సీ 1:19,20). మరియు గతకాలమందు దేవునికి దూరస్తులును, మీ దుష్క్రియల వలన మీ మనస్సులో విరోధ భావము గలవారునై యుండిన మిమ్మును... మరణము వలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను" (కొలస్సీ 1:21,22).

అవును, ఎవరైతె దేవునితో సరియైన సంబంధ సహవాసములోనికి తేబడుదురో వారు మాత్రమే "ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము. సమాధాన పరచబడిన వారమై ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము" (రోమా 5:9,10).

## తలంచుటకు స్వల్ప విరామము

1. నీవు నిజముగా "నిత్యమైన శాశ్వత జీవము"ను కోరుచున్నావా? ఈ జీవమును గూర్చి ప్రభువైన యేసు వివరించునపుడు ఇలా అన్నాడు "జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని" (యోహాను 10:10).
2. పరిశుద్ధ గ్రంథము ప్రకారము మానవశరీరములో జీవము (ప్రాణము)ను ఎక్కడ కనుక్కోవచ్చును? (లేవీ 17:11 చదువుము).
3. ప్రభువైన యేసు యొక్క అమూల్యమైన ప్రశస్త రక్తపు శాశ్వతమైన ప్రాముఖ్య భావతాత్పర్యము ఏమిటి? నీవు దాని శుద్ధీకరించు శక్తిని నమ్ముచున్నావా? నీవు దాని జీవమునిచ్చు శక్తిని నమ్ముచున్నావా?

ప్రభువైన యేసు ఇలా చెప్పెను: యేసు - పునరుత్థానమును జీవమును నేనే, నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును, బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు.

ఒక చిత్రకారుని ఛాయచిత్రము యొక్క సంపూర్ణత,
మానవ ముఖము యొక్క వైభవము, నిశ్చయముగా
వాటిలో ఏదీ కూడ కేవలము శబ్దము చేత చాలినంతగా
వర్ణించలేము. దృష్టి అవసరము.

అధ్యాయము 9

# ఏ విధముగా నేను దేవుని కుటుంబ భాగస్తునిగా అవుదును?

1940 సంవత్సరముల మొదటి భాగములో వైద్య విజ్ఞాన శాస్త్రము కంటి శస్త్ర చికిత్స పరిధిలో గొప్ప అభివృద్ధిని సాధించింది. వాస్తవముగా ఎంతగా అంటె అపుడే చనిపోయిన ఒక మనిషి యొక్క కళ్ళనుండి ఆరోగ్యవంతమైన శుక్లములను ఒక గ్రుడ్డి వ్యక్తి యొక్క కళ్ళకు మార్పిడికి సాధ్యము చేయగల అంతగా అభివృద్ధి అయినది. మొట్ట మొదటి విజయవంతమైన శుక్ల మార్పిడి యొక్క ఫలితమును గూర్చి డా. సాంగ్‌స్టర్ మాకు అతని సాక్ష్యమును చెప్పెను.

సూర్యోదయమునకు చాల సమయము ముందు డా. సాంగ్‌స్టర్ ఇంగ్లాండులోని అందమైన సగ్రిడౌన్సుకు ఇద్దరు మనుష్యులతోకూడ వెళ్ళెను. గ్రుడ్డిగా పుట్టిన స్త్రీ ఒకరు, ఇంకొకరు ఆమె కంటి శస్త్ర చికిత్స వైద్యుడు. ఆమె శస్త్ర చికిత్స తర్వాత పగటి వెలుగు నుండి గాయములకు కట్టె కట్టుల పలు వరుసలు ఆ రోగి కళ్ళను కాపాడు చుండెను. క్రమముగా ఇది తీసివేయబడినది. ఇప్పటికే ఆమె కాంతి యొక్క క్రొత్త ఇంద్రియ గ్రాహ్యమును తెలిసికొనుటచే బహుగా సంతోషించినది.

మరియు ఇపుడు సూర్యోదయమునకు ముందు ఎప్పుడూ చూచి ఉండని ఆ స్త్రీ కళ్లనుండి చిట్ట చివరగా మిగిలియున్న కట్టు కూడా తీసివేయబడినది. ఆ రోజు క్షితిజము వద్ద ఉదయపు సూర్యుడు తొంగి చూడని యెడల బహు దివ్యమైనదిగా ఉండెడిది కాదు. ఛాయ నీడలు పొట్టిగా అయినవి. మరియు ఆకుపచ్చని ఆకులు ఉషోదయపు వైభవ దృశ్యములో వాటి మీద సుకుమారమైన సున్నిత అందము ప్రతి ప్రకాశ చిత్రమైనది. పక్షులు మంచుతో తడిసిన పచ్చిక బయలులో వాటి ఉదయపు భోజన ఆహారపు అన్వేషణలో కుంటుతూ ఎగురుచుండెను. ఈ దృశ్యము అంతయును ఆమె జీవితములో మొదటిసారిగా చూడగలుగుచున్న ఆ స్త్రీకి మిక్కిలి పసందైన దివ్య వినోదవేడుకగా ప్రత్యక్ష పరచబడినది. ఆమె చెక్కిళ్ళమీదుగా ప్రవహిస్తున్న కన్నీళ్ళతో ఆమె ఆశ్చర్యముతో అరచినది "ఆహా! నీవు దీనిని నాకు వివరించుటకు ప్రయత్నించితివి కాని ఏదైన ఇంత రమ్యమైన అద్భుతముగా ఉండునని నేను ఎప్పుడూ ఊహించలేదు! తర్వాత దేవుని యొక్క సృష్టి ఘన వైభవము ముందు భయభక్తులతో నిశబ్దముగా కూర్చొనెను.

ఎప్పుడూ చూచి ఉండని వ్యక్తికి ఎరుపురంగును నీవు ఎలా వర్ణించి వివరించుటకు ప్రయత్నిస్తావు? లేకవెలుగుకు ఎప్పుడూ ప్రతిస్పందించని ఒక వ్యక్తి కన్నులకు సూర్యాస్తమయ ఘట్టమును ఎలా విశధీకరిస్తావు? నిశ్చయముగా అది అసాధ్యము ఎవరైతే దృష్టి కల్పించు ఆకార రూప అన్వయ సంబంధము లేని విను వాని చెవులలో దృగ్గోచర అందమును వర్ణించి చెప్పే పదములు వినపడినపుడు అవి కొద్ది అర్థమును కలిగి ఉండును. ఒక చిత్రకారుని వర్ణచిత్రము యొక్క సంపూర్ణత్వము మన ముఖము యొక్క ప్రకాశ వెలుగు ప్రకృతి దృశ్యము యొక్క శబ్దము చేత చాలినంతగా వర్ణించలేము. దృష్టి అవసరమై ఉన్నది.

అవిశ్వాసికి ఆత్మీయ అందమును తెలియజేయ ప్రతయత్నించి నపుడు విశ్వాసి ఇదే విధమైన కష్టమును ఎదుర్కొనును. ఒకసారి

లండనులోని గైస్ ఆసుపత్రిలో ఒక వైద్య విద్యార్థి తన చివరి పరీక్షలకై చదువుచుండగా నేను అతనితో మాట్లాడుచూ దేవుని ప్రేమ యొక్క అద్భుతమును వివరించుటకు ప్రయత్నించితిని. "నేను అసలు దానిని చూడలేను" అని జవాబిచ్చెను. నేను అది గ్రహించాను కాని ఆ సంభాషణను ఇంకా కొద్దిగా ముందుకు కొనసాగించి, లేదు నీవు చూడగలవు అని," నేను సంశయింపను, ఎందుకంటె నీవు ఒక చీకటి గదిలో నివసించుచున్న ఒక మనిషివలె ఉన్నావు. అది ఎలా ఉంటుందో నాకు తెలుసు. నేను నా ఆత్మీయ అంథకారములో నివసించాను కాని ఇపుడు నేను బయట దేవుని ప్రేమ సూర్యుడు ప్రకాశించు వెలుగులో ఉన్నాను!" చెప్పాను. "నీవు దేవుని ప్రేమను గ్రహించాలి అంటె నీవు ఆ చీకటియైన గది నుండి బయటకు మరియు అతని సూర్యుని ప్రకాశ వెలుగులోనికి రావాలి" అని వివరించాను. ఆ రోజు ప్రభువైన యేసును అతని పాపమును క్షమించమని మరియు అతని జీవితములోనికి ప్రవేశించమని అడుగుటకు డేవిడ్ మోకరించెను. అతడు మోకాళ్ళ మీద నుండి లేస్తూ "అది ఇంత అద్భుతముగా ఉండునని నేను ఎప్పుడూ తలంచలేదు" అని చెప్పిన మాటలను నేను ఎన్నటికీ మర్చిపోను.

మానవ అనుభవమునకు దేవుని సృష్టి యొక్క అందమును భౌతిక దృశ్యము తెలియజేసినట్లుగానే మానవ మనస్సునకు ఆత్మీయ దృశ్యము దేవుని ఉనికి, శక్తి, మరియు దేవుని ప్రేమ యొక్క సత్య వాస్తవమును చూపించును.

ప్రభువైన యేసు పరలోకమునకు ఆరోహణమై వెళ్ళిన తర్వాత అతడు అపొస్తలుడైన యోహాను ద్వారా మాట్లాడుతూ లవోదికయ పట్టణప్రజల ఆత్మీయ స్థితికి సంబంధించి ఉలికి పడే, భయంకరమైన రోగ నిర్ధారణను ఇచ్చెను. వారికి అతడు ఇలా చెప్పెను. "నీవు.. గ్రుడ్డివాడవు అయి.. యున్నావని యెరుగక' ( ప్రకటన 3:17). ఎవరైతే తన బాధకరస్థితిని గూర్చి తెలియని ఒక అంధ వ్యక్తిని మీరు ఊహించగలరా? ఆత్మీయ గ్రుడ్డితనపు

రోగనిర్ణయము తర్వాత ప్రభువైన యేసు తన పరిష్కార ఔషద నిర్ణయ విధినిస్తూ కొనసాగెను. "నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను" (ప్రకటన 3:18). మరియు ఔషధ నిర్ణయ విధి ఎంత ప్రధానమైనది! ఆత్మీయ అంధత్వమునకు ఆత్మీయ కన్నుల శస్త్ర చికిత్స అయిన పరిశుద్ధాత్మ యొక్క కార్యము అవసరము.

నీవు మొదటిసారి జన్మించినపుడు అది భౌతిక జన్మము కాని అది నీకు ఆత్మీయ దృష్టికి మరియు గ్రహింపును ఇవ్వలేదు. నీవు ఆత్మీయ గుడ్డి తనమునుండి బయటకు నీ మార్గమును తెలుసుకోవాలన్నచో "దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసు క్రీస్తునందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను" (II కొరింథీ 3:3) నీవు రెండవసారి జన్మించవలసిన అవసరము ఉన్నది "ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3:3).

**అయితే నీవు దేవుని రాజ్యమును చూడాలనుకొన్నచో నీవు కూడ మరియొకసారి నూతనముగా జనించవలసిన అవసరము ఉన్నది.**

ఇతర మానవ మాత్రులవలెనే మీరు జీవితములో దేవుని ఆకార రూపశూన్యము నింపబడునట్లు అది రోదించునట్లుగా జన్మించారు. ఈ ఆత్మీయ శూన్యము నీలోనుండు పునరుత్థానుడైన క్రీస్తు ప్రత్యక్ష ఉనికి మరియు లోపలికి వచ్చుట చేత మాత్రమే సంతృప్తిపడును. నీ జీవితము లోనికి నీ రక్షకునిగా అతనిని అంగీకరించినపుడు అతని మరణము యొక్క ఉద్దేశము మరియు అవసరము నీ జీవితములో ఫలభరితము అగునట్లు చేయబడును. అతడు నిన్ను మరియు నీ పాపములను క్షమించుటకు మాత్రమే మరణించలేదు. నీ హృదయము ఆత్మీయముగా అతడు నివసించుటకు ఒక పరిశుద్ధ స్థలముగా చేయబడునట్లు అతడు మరణించెను. అతడు నీ హృదయములోనికి వచ్చి నివసించుటకు ముందు నా పాపములు క్షమించబడి ఉండుట అది అగత్యమైనది.

ఒక యౌవన ఆఫ్రికా విశ్వాసితో మాట్లాడుచు, ఉండగా, అతని దేశ యౌవ్వన జనులకు క్రీస్తును గూర్చిన సువార్తను పంచుకొనుటకు అతనికి బలమైన మహాభారమును నేను తెలుసుకొంటిని. తర్వాత వచ్చే వారములో నేను 200 క్రైస్తవ బోధకులకు పరిశుద్ధ గ్రంథము ఉపదేశింపబోవు చుండగా నేను అతడు మాతో చేరునట్లు ఆహ్వానించితిని. క్రైస్తవ బోధకులు కూడుకొను ప్రదేశము నుండి మేము కొన్ని మైళ్ళ దూరములో ఉన్నప్పటికీ మమ్ములను కలిసికొనుటకు అతనిని పొడవైన ఎగుడు దిగుడు రోడ్డుమీద బస్సులో ప్రయాణించి రమ్మని నేను సలహానిచ్చితిని. విలియం ఆలసిసొలసి బడలికతో వచ్చాడు కాని, దేవుడు మరియు అతని వాక్యమును గూర్చి మరి ఎక్కువగా నేర్చుకొనగలిగినందుకు చాల సంతోషించెను. విలియం బహు జనులతో నిండిన ఆ ఆఫ్రికా బస్సులో సరదా సవారిగా ప్రయాణించలేదు. అతడు కూడికకు వచ్చుటకు స్పష్టమైన తన ప్రయాణ సాధనము ఆ బస్సు మాత్రమే. అతని ప్రయాణ అంతము వద్ద ఏమి అతనిని వేచి యుండునట్లు చేసినదో అది అతని నిజమైన ఉద్ధేశము.

అదే విధముగా ప్రభువైన యేసు ఎప్పటికైనా నీతో అతడు మరియు నీవు అతనితో సహవాసము చేయుటకు, జీవితములోనికి ప్రవేశించుటకు ఒకే ఒక్క దారి పాపము నుండి నీ హృదయము శుద్ధీకరింపబడే ఒక మార్గమును సిద్ధపరచుట అని అతనికి తెలుసు. నీ పాపముల క్షమాపణ అవసరమే అయినా, క్రీస్తులో నీ క్రొత్త జీవితము మరియు దేవునితో సహవాసము చేయుటకు నీ సామర్థ్య బలములు తుదకు నీ కొరకు అతని ఇష్టమైన కోరికలుగా ఉన్నాయి. నీవు ఏదైన తక్కువతో తృప్తి పొందగలవా? చివరగా క్రీస్తుతో ఈ వ్యక్తిగత సహవాసము కొరకే నీవు సృష్టింపబడిన ప్రధాన ఉద్ధేశము.

క్రీస్తు నీ హృదయములో నివసిస్తున్నాడు, ఇది తెలిసికొనుట శాశ్వత జీవితము ఇపుడే మరియు ఇక్కడే, ఇదివరకే ప్రారంభమైనది అని తెలిసికొనుటయే. నీలో ఉన్న క్రీస్తు యొక్క ప్రత్యక్ష సన్నిధి అతని జీవమును నీ జీవితములోనికి తీసుకొని వచ్చును, "దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను. ఈ జీవము ఆయన కుమారునియందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు, దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేని వాడే'' (I యోహాను 5:11-12).

ఈలాగున, నా స్నేహితుడు డేవిడ్ ప్రభువైన యేసును తన పాపమును క్షమించుమని మరియు అతని జీవితములోనికి ప్రవేశించమని అడుగుట అది విస్మయకరమైనది కాదు, అతడు ఆశ్చర్యముతో "అది ఇంత ఆశ్చర్యకరమైనది అని నేను ఎప్పుడునూ తలంచలేదు" అని బిగ్గరగా చెప్పెను.

## కాని ఎలా?

యేసు యొక్క జీవితము, మరణము మరియు పునఃరుత్థానమును గూర్చి పేతురు ప్రసంగించుట ప్రజలు వినినపుడు, దేవుడు వారికి రక్షకుని తెలిసికొనుటకు కోరికను ఇచ్చెను. యేసు ప్రభువు (క్యూరియోస్ – యావే) మరియు దేవుని మెస్సీయా అని వారికి చెప్పుట వారు ఆలకించారు. మరియు యేసు ఎవరు అనే ఈ క్రొత్త గ్రహింపు వారిని పశ్చత్తాపములో ముంచివేసిన భావన మరియు వారి రక్షణ యొక్క అవసరము కల్గించబడినది. వారు స్వయముగా నిరాకరించి, అలక్ష్యమైన ఉదాసీనత సిలువ వేయబడిన వారి రక్షకుడైన అతనినే అనే వీటిపై ఆలోచిస్తు తలంచారు. వ్రాయబడిన వృత్తాంతము మనకు తెలియజేయునది ఏమనగా వారు హృదయములో గ్రుచ్చబడిరి మరియు మనః పూర్వకముగా "మేము ఏమి చేతుము?" (అపొస్తలుల కార్యములు 2:37)లో అడిగిరి.

పేతురు యొక్క మొట్ట మొదటి జవాబుగా వారిని పశ్చత్తాపపడమని ఉద్భోదనతో హెచ్చరించెను. పశ్చత్తాపము లేని విశ్వాసము నిజమైన విశ్వాసము కాదు. అది కేవలము 'కపటమైనది' లేక 'విపరీత కల్పన' రక్షించు విశ్వాసము 'నమ్మకము యొక్క వైఖరి' మరియు 'అభిప్రాయ వైఖరిలో మార్పు' అను ఈ రెండింటిని కల్గి ఉండాలి.

నమ్రతమైన విశ్వాసములో నీవు యేసు సిలువ మీద మరణించినపుడు అతడు నీకొరకు చేసిన దానికి కృతజ్ఞత చెల్లిస్తూ దేవుని వైపు మరియు పాపము వైపు నీ వైఖరిలో నాటకీయ మార్పు వచ్చినది. అపుడు మాత్రమే పరిశుద్ధాత్మ తన ఆత్మీయ కంటి శస్త్ర చికిత్స చేయుట ఆచరణలో పెట్టును. మరియు నీ మనస్సు సంగతులను వేరైన దృక్పథము నుండి చూచుటకు ప్రారంబించును. వాస్తవముగా 'పశ్చత్తాపము' అను పదమునకు అర్ధము "మనస్సులో మార్పు". అందువలన యదార్థమైన క్రొత్త జన్మము అనుభవము దేవుడు మరియు పాపమును గురించి మనస్సు యొక్క మూల మార్పులో సంబంధము కల్గి యుండును.

**దేవుని గురించి:** పశ్చత్తాపము (మనస్సు యొక్క మార్పు) దేవుని గూర్చిన ప్రతి అబద్ధ కల్పనా భావనలను తిరస్కరించును. నేను ఎవరైతే వారి ప్రాచీన మార్గములు మరియు అన్యదేవతా ఆరాధన ఆచారపు అలవాట్లను యేసువైపు త్రిప్పబడిన తర్వాత వారి పూజా వస్తువులను బహాటముగా తగులబెట్టిన ప్రజలను నేను ఆఫ్రికాలో చూచాను. పరిశుద్ధ గ్రంథ దేవునికి సత్యము కాని మతపరమైన లేక సామాజిక వ్యవస్థల నుండి వారు త్రిప్పబడినపుడు గొప్ప సామాజిక ఒత్తిడులను ఎదురించవలసి వచ్చినది, బెదిరింపులను మరియు ఆపదలను కూడ ఎదుర్కొనవలసి వచ్చిన స్నేహితులు కూడ నాకు ఉన్నారు. రక్షించు విశ్వాసము యేసు యావే – రక్షించు ఒకే దేవుడని దృఢమైన పశ్చత్తాప ఒప్పుదల నాటబడి ఉండవలెను.

**పాపమును గూర్చి:** నీవు విశ్వాసములో నీ రక్షణ అనుభవములోనికి ప్రవేశించినపుడు దుఃఖబాధతో మరియు సిగ్గుతో నీ సొంత పాప

దోషత్వమును నీవు గుర్తిస్తావు. పాపములను గూర్చిన నీ మనస్సు యొక్క మార్పు (పశ్చత్తాపము) నీ పాపమును నీవు ఇక ఎంతో కాలము ఎరుగనట్లు దాటిపోవుటకు ప్రయత్నమును మరియు నీవు ఇక ఎంతోకాలము నీ నీతి నిన్ను రక్షించును అనే నిరీక్షణ అల్పమైనదిగా భావించుదువు. మానవుని యొక్క "మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డవలె ఆమెను" (యెషయా 64:6)లో ఉన్నట్లు నీతిక్రియలు పరిశుద్ధుడైన దేవుని యెదుట మురికి గుడ్డలు. కాని నీవు యేసువైపు త్రిప్పబడినపుడు నీ జీవితములో అతనికి అయిష్టమైన విషయముల నుండి దూరముగా మారి పోవుటకు నీకు ఒక ఇష్టము కలుగును.

ఒక సైనిక ఉద్యోగి తన సైన్య బర్కాసు నుండి సెలవు మీద ఉన్నట్లు ఊహించు. ఒక రోజు అతడు రెండు ఉత్తరములను అందుకొనెను. స్నేహితుని నుండి ఒకటి. అతని నాయకుడైన అధికారి నుండి మరొకటి వచ్చినది. మొదటి ఉత్తరములో అతని స్నేహితుని పెళ్ళికి అహ్వానము ఉన్నది కాని మరొకటి పై అధికారి నుండి విధులకు హాజరు కావాలనే ఆజ్ఞ నిశ్చయముగా ఒక ఆహ్వానమునకు మరియు ఒక ఆజ్ఞకు మధ్య భేదము ఉన్నది. ఒక ఆహ్వానమును మర్యాదగా తిరస్కరింపవచ్చు కాని ఒక ఆజ్ఞకు విధేయత లేక ఎధురించుట ద్వారా మాత్రమే జవాబు ఇవ్వబడును.

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు పాపము నీ జీవితమును నాశనము చేయునని తెలుసు కాబట్టి అతడు నిన్ను పశ్చత్తాప పడుటకు ఆహ్వానించడు, అతడు నీవు పశ్చత్తాపపడుటకు ఆజ్ఞాపించును. పౌలు గ్రీసు దేశ ప్రధాన విశ్వవిద్యాలయ తత్వజ్ఞానులకు మరియు దగ్గరగా నిలుచున్న వారికి సువార్త సమర్పణను ముగిస్తూ ఇలా అనెను. "ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపొస్తలుల కార్యములు 17:30). మరియు 'అందరు' అనగా నీవు కూడ వారిలో చేర్చబడ్డావు.

దేవుని గూర్చి నీ తప్పుడు అభిప్రాయ భ్రమలనుండి నీవు త్రిప్పబడిన మరియు అదే విధముగా నీ వ్యక్తిగత పాపము నుండి దూరముగా త్రిప్పబడిన మరియు విశ్వాసములో యేసువైపు త్రిప్పబడి అతనిని నీ

రక్షకుడైన దేవునిగా శ్లాఘించుటకు అలా దేవుని దృష్టిలో సరియైన దానిని చేయుటలో పరిశుద్ధాత్మ నీ హృదయములో పనిచేయును. ఎవరైతే దేవుని చిత్తమును చేయుటకు కోరిక కల్గి ఉండి మరియు నెరవేర్చుటకు శక్తి కలిగి ఉండి, రెండింటిని అంగీకరించి పశ్చత్తాపపడు వారికి దేవుడు ఈలాగున వాగ్ధానము చేయు చున్నాడు. అపుడు మాత్రమే నీ జీవితము మార్చబడి దేవుడు నియమించిన దాని శక్తిని చేరును.

ఒక స్నేహితునిగా ప్రభువైన యేసు క్రీస్తును ఆలస్యము చేయకుండ స్వీకరించుమని నేను ప్రాధేయపడుచున్నాను. దేవుని ఎదుట తలవంచి ప్రార్ధించు ఒక ప్రశాంత స్థలమును కనుగొనుము, నిశ్చయముగా నీవు పదములను చిలుక పలుకుల వంటి ప్రకారముగా మాత్రమే నీవు తిరిగి చెప్పినచో అవి నీకు ఏమియు చేయవు. ఎవరైతే "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" ( యోహాను 14:6) లో చెప్పినట్లు విశ్వాసములో యేసు వైపునకు నీవు ప్రతిస్పందించుట ప్రాముఖ్యమైన విషయము.

ఇపుడు నీవు కోరుకున్నచో నీ కన్నులను మూసికొని మరియు నీ హృదయ అప్రయత్న ప్రత్యుత్తరముగా లేక నీవు క్రింద సూచించిన ప్రార్ధన సహాయకరము అని తలంచినచో ప్రార్థించుము.

### నా ప్రార్ధనా ప్రత్యుత్తరము

ఓ దేవా, నేను నిన్ను కనుగొనలేదు మరియు నిన్ను ప్రేమించలేదు. కాని నీవు నన్ను కనుగొన్నావు మరియు నన్ను ప్రేమించావు. ఈ రెండింటి కొరకు నేను నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాను.

నేను ఒకపాపిని మరియు నా రక్షణను సంపాదించుటకు నేను స్వయముగా ఏమియు చేయలేను. ప్రభువైన యేసు, ఇపుడు నేను విశ్వాసములో నీవైపు త్రిప్పబడుచున్నాను, మరియు నీ క్షమాపణ కొరకు అడుగుచున్నాను. నేను ఒకపాపిని మరియు నా పాపమునకు పశ్చత్తాప పడుచున్నాను అని ఒప్పుకొనుచున్నాను. నా కొరకు మరణించినందుకు మరియు నీ ప్రశస్త రక్తము యొక్క శుద్ధీకరించు మరియు జీవమునిచ్చు

శక్తిని నాకు కానుకగా ఇచ్చినందుకు ప్రభువైన యేసూ నీకు వందనములు. విశ్వాసములో ఆ ప్రశస్త రక్తము యొక్క రక్షణ క్రింద ఇపుడు నేను నా జీవితమును పెట్టుచున్నాను.

ప్రభువైన యేసు, దయచేసి నా హృదయములోనికి రమ్ము, మరియు నా జీవితమును నీ స్వాధీనములోనికి తీసుకొనుము.

ప్రభువైన యేసు నీ పరిశుద్ధాత్మ ద్వారా నేను తిరిగి జన్మించినందువలన నీకు వందనములు. నీ పునరుత్థాన శక్తి ద్వారా నేను దేవుని బిడ్డను మరియు నీతో శాశ్వతముగా జీవించుదును అని తెలుసుకొనుట ఎంతో ఆశ్చర్యకరము! ‘‘ఆయన యందు విశ్వాసముంచువాడు ఏ మాత్రమును సిగ్గుపడడు’’ (I పేతురు 2:6).

ఇప్పుడు నీవు చేసిన దానిని ఎవరితోనైనా పంచుకొనుము. క్రీస్తు నీలో నివసిస్తున్నాడని జ్ఞాపకముంచుకొనుము, మరియు నీవు అతని కొరకు మాట్లాడగలుగుటకు మరియు అతని కొరకు జీవించుటకును అవసరమైన బలము సమస్తమును ఆయనే. "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" (రోమా 10:9-10).

## తలంచుటకు స్వల్ప విరామము

1. నీవు పుచ్చుకున్న ఉచిత బహుమతి కొరకు నీ కృతజ్ఞతను ఎంత మంచిగా వ్యక్తము చేయుదువు? ''దానిని దయచేసి నాకు ఇవ్వు" అని చెప్పుట ద్వారానా? ''దానిని 'నీకు వందనములు' అని చెప్పుట ద్వారానా?
2. నీవు దేవుని బిడ్డవు అనే నీ స్థిరమైన నమ్మకమును ఇచ్చినది నీ మనోభావమా లేక నీ విశ్వాసమా?
"మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే" (ఎఫెసీ 2:8).
3. ప్రభువైన యేసునందు నీ విశ్వాసములో పశ్చత్తాప పడు స్థితి, కృతజ్ఞతాపూర్వక వందన సమర్పణ స్థితి, అతని మీద సంపూర్ణముగా ఆధారపడు మనోవైఖరిలు కలిపి చేర్చబడినవా?
4. దేవుడు నిన్ను రక్షించినందుకు మరియు అతడు నీ కొరకు చేసిన దానికి మాత్రమే కాక అతడు ఎవరుగా ఏమయి ఉన్నాడో దాని కొరకు కూడ ఇపుడు నీవు కృతజ్ఞత చెల్లించి ప్రభువైన యేసును స్తుతించెదవా?

ఏ పరిస్థితి, ఏ ఆపద, ఏ పరీక్ష అయినా ఎప్పుడయినా నన్ను ముట్టుకోవాలి అంటె మొట్ట మొదటగా అవి దేవుని నుండి వెళ్ళి మరియు క్రీస్తు నుండి వెళ్ళునంత వరకు ఏమియు నా వద్దకు తిన్నగా రాదు, ఒకవేళ అది అంతదూరము వచ్చింది అంటె అది ఆ సమయములో నేను దానిని గ్రహించలేకపోయే ఒక గొప్ప ఉద్ధేశముతో వచ్చినది. కాని నా సొంత హృదయము కొరకైన ఆశీర్వాదపు గొప్ప ఉద్ధేశము దేవుని యొక్క సింహాసనము నుండి వచ్చినదిగా నేను నా కన్నులను అతనివైపు ఎత్తి మరియు దానిని అంగీకరించుట ద్వారా నేను దిగులు పడుటకు తిరస్కరించుదును. ఏ భాద ఎన్నటికీ నన్ను కలవర పరచలేదు, ఏ ఆపద నాకు నష్టము ఎప్పటికీ కలుగు చేయలేదు, ఏ పరిస్థితి కూడ నేను భయపడుటకు కారణము కాలేదు. ఎందుకంటె నా ప్రభువు ఏమై ఉన్నాడో ఆ సంతోషముతో నేను విశ్రాంతి పొందుదును. అది విశ్వాసము యొక్క విజయము!

*– అలెన్ రెడ్‌పాత్*

అధ్యాయము 10

# తర్వాత ఏమిటి?

నిశ్చయముగా రక్షణ ఉచితము! దానిని సంపాదించుటకు ఎవరైనను ఏమియు చేయనక్కరలేదు. దానిని ప్రభువైన యేసే సమస్తమును చేయును.

నీవు మనఃపూర్వకముగా సూచించిన ఆ ప్రార్థనను (లేక అదే విధమైనది) ప్రార్థించి ఉంటె క్రీస్తులో నీ విశ్వాసము నిన్ను నిజమైన దేవుని బిడ్డగా చేసినది. "తన్ను ఎందరంగీకరించెదరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12).

ఇపుడు నీవు "తర్వాత ఏమిటి?" అనే ప్రశ్నను అడుగుట సంభవమే.

యేసు మరణమును జయించుటకు మరియు తర్వాత పరలోకమునకు తిరిగి వెళ్ళు అతని కార్యము ముందు తన శిష్యులను విడిచివెళ్ళుటకు ముందు ఇతడు ఇలా అనెను: "నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును" (యోహాను 15:4). ఈ పదములలో ప్రభువైన యేసు క్రైస్తవ జీవితము

ప్రాధాన్యమును వివరించెను. దేవుని యొక్క దృష్టినుండి చూచిన విశ్వాసి అతని కుమారునితో నివసించును, అక్కడ పరలోకమునకు క్షేమముగా వచ్చు వరకు ఇక్కడ ఉంచబడి కాపాడబడును. ఏమైనా మానవుని దృక్పథము నుండి పునఃరుత్తానుడైన ప్రభువు కూడ నిజమైన విశ్వాసులలో నివసించును. కాబట్టి నాణ్యమైన మంచి జీవితము వారి కుటుంబమునకు, స్నేహితులకు మరియు సహ పనివారికి పరిచయము చేయబడిన అది నీలోనున్న క్రీస్తు యొక్క ఏర్పాటులలో మాత్రమే విశధీకరించబడును.

నీవు అగ్నిలో ఒక ఇనుపకోలను పెట్టినట్లు ఊహించుము. నీవు దానిని చూచినపుడు "ఇనుపకోల అగ్నిలో" ఉన్నదని చెప్పెదవు, కాని నీవు ఇంకా దగ్గరగా గమనించి చూచిన ఆ ఇనుపకోలనే ఎర్రగా వేడిగా ఉండును. అపుడు 'అగ్ని ఆ ఇనుపకోలలో ఉన్నది' అని కూడ చెప్పుట సరియైనది. లేకపోయిన అలాగే నీటితోనున్న బకెట్టులో ఒకకప్పు మునిగి ఉన్నది అని ఊహించుము. కప్పు నీటిలో ఉన్నది కాని నీళ్ళు కప్పులో కూడ ఉన్నాయి!

నీవు తిరిగి జన్మించినపుడు వాస్తవముగా పరిశుద్ధాత్మ నిన్ను క్రీస్తు యొక్క శరీరములో (మునుగునట్లు) బాప్తీస్మము ఇచ్చును.

ఇప్పుడు పరిశుద్ధ గ్రంథము దానిని నీకు స్థిరపరచును. "మీ జీవము క్రీస్తుతో కూడ దేవుని యందు దాచబడి యున్నది". (కొలసీ 3:3). అవును నీవు తిరిగి జన్మించినందువలన ఇపుడు నీవు క్రీస్తులో ఉన్నావు. ఆశ్చర్యము! నీవు తిరిగి జన్మించినపుడు అంతరంగములోనున్న పునఃరుత్తానుడైన క్రీస్తు జీవము వ్యక్తిగతముగా మరియు దివ్యమైన సత్యముగా పరిశుద్ధాత్మ శక్తి ద్వారా చేయును. ఇపుడు క్రీస్తు నాలో ఉన్నాడని సంతోషించగలవు. "మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడను..." (కొలసీ 1:27). అవును, నీవు తిరిగి జన్మించుట వల్ల పునఃరుత్తానుడైన క్రీస్తు ఇపుడు నీలో నివసిస్తూ ఉన్నాడు. ఎంత అద్భుతము!

నేను క్రీస్తులో ఉన్నాను మరియు క్రీస్తు నాలో ఉన్నాడు. ఈ విడుదల

సంధియైన జోడి సత్యములను గూర్చి ఇపుడు పరిశుద్ధ గ్రంథము నిజముగా చెప్పుదానిని మనము ఇంకా ముందుకు విచారించుదము.

## నేను క్రీస్తులో ఉన్నాను.

"మనమందరము ఒక్క శరీరములోనికి ఒక ఆత్మయందే బాప్తీస్మము పొందితిమి" (I కొరంథీ 12:13).

"క్రీస్తు యేసులోనికి బాప్తీస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఎలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తీస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" ( రోమా 6:3,4).

"ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవుని యందు దాచబడియున్నది" ( కొలస్సీ 3:3).

అనేక సంవత్సరముల క్రితము, లుకేమియా ( రక్త కాన్సరు) ఉన్న ఒక చిన్న బాలుడు నాకు తెలుసు. ఆ సమయంలో అతడు ఏడు సంవత్సరములవాడు మాత్రమే, మరియు అతడు వెన్నుపూస ఇంజక్షను కొరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యుని వద్దకు వెళ్ళాలి. ఒకసారి డరిల్ వైద్యుని దర్శించినపుడు అతడు ఇతర అబ్బాయిలు మరియు అమ్మాయిలవలె తన వెన్నుపూసలో సూదిని గుచ్చినపుడు నీవు ఎందుకు ఏడ్వలేదు అని అడిగెను. "నొప్పిగా ఉండదా?" అని వైద్యుడు అడిగెను. ఓ! అవును, అది నొప్పి పెట్టును అని జవాబిచ్చి డరిల్, కాని వైద్యుడా, ఆ సూది నన్ను తాకుటకు ముందు యేసు యొక్క హస్తముల ద్వారా అది వెళ్ళాలి, నీవు దానిని గ్రహించవు" అని అనెను. క్రీస్తులో నీవు ఉన్నందువల్ల నీ జీవితమును పరీక్షించు మరియు తాకు ప్రతిదానిని అతడు సంభాళించుటకు చాలినంతవాడు, అది తెలుసుకొనుట ఎంత అద్భుతము! అదీ విశ్వాసము!

విశ్వాసము ద్వారా నీవు ప్రభువైన యేసును స్వీకరించినట్లుగానే, విశ్వాసపు అదే సూత్రము నీ జీవితపు ప్రతి అవసరమును తీర్చుటకు ప్రత్యేకముగా ఉపయోగించుటకు ప్రభువైన యేసు క్రీస్తు సమృద్ధి నీకు శక్తిని ఇచ్చును. అనగా నీ విశ్వాసపు మొదటి కార్యము నీ కొరకు విశ్వాసపు నిరంతరమైన వైఖరిని అవలంబించటకు తలుపును తెరచినది, "కావున మీరు ప్రభువైన క్రీస్తు యేసును అంగీకరించిన విధముగా ఆయన యందు నడుచుకొనుడి" (కొలస్సీ 2:6).

నీవుతిరిగి జన్మించినప్పటికీ యేసు యొక్క జీవితమును నీవు అనుకరించవలెనని మాత్రమే దేవుడు ఆశించడు. కాని దేవుడు మనకు మన క్రైస్తవ జీవితముల కొరకైన అతని అద్భుత ఏర్పాటును తెలియజేయుచున్నాడు. క్రీస్తులో మనము ఇదివరకే హక్కులు మరియు శిక్షలకు మనము అందరము మరణించినవారము. అందువలన గతములో ఉన్నట్లుగా ప్రస్తుతము మరియు భవిష్యత్తులో సొంత ప్రయత్నము చట్టపు హక్కులను తీర్చుటకు సరియైనది అనే ఏ నిరీక్షణకు మనము మరణించము. అవును, ఆత్మీయ జీవితము జీవించుటకు మనలోని ప్రతి నిబ్బరనమ్మకపు గురుతులకు మనము మరణించావము. కాని పునఃరుత్తానుడైన ప్రభువైన యేసుక్రీస్తు కాపాడు మరియు సాధ్యము చేయు సమస్త సమృద్ధి వద్ద మనము దివ్యముగా జీవించుచున్నాము! దేవునికి స్తోత్రములు!

మనంతట మనమే జీవితపు శోధనలను మరియు ఒత్తిడులను సంభాళించుటకు మనము ప్రయత్నించినచో సమస్య ఉదయించును. క్రొత్త విశ్వాసి అతడు తన సమస్తము ద్వారా అనగా అతడు పూర్వము జీవించుటకు ఎలా అసమర్ధుడో, అతని క్రొత్త జన్మము తర్వాత క్రైస్తవ జీవితమును అలాగే అని తెలిసికొనును. ఈ భావ దృక్పథమును గూర్చి మనలను హెచ్చరిస్తూ ప్రభువైన యేసుక్రీస్తు స్పష్టముగా ఇలా చెప్పెను. "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" (యోహాను 15:5).

నిశ్చయముగా సొంత ప్రయత్నపు బుద్ధిహీనతను గూర్చి ప్రసంగిస్తూ అపొస్తలుడైన పౌలు నిజముగా గలతీ ప్రాంతములోని విశ్వాసులకు చెప్పుటకు కఠిన పదములను ఉపయోగించెను. వారు విశ్వాసము ద్వారా జీవించు దేవుని సూత్రము మరియు కేవలము విశ్వాసము నుండి దూరముగా త్రిప్పబడుటను సరిచేస్తూ పౌలు స్పష్టమైన సొంత వివరణ జవాబుగా నడిపింప ఉద్ధేశించిన సాహిత్య ప్రశ్నను అడిగెను. "ఇది మాత్రమే మీ వలన తెలిసికొనగోరుచున్నాను. ధర్మ శాస్త్ర సంబంధ క్రియల వలన ఆత్మను పొందితిరా లేక విశ్వాసములో వినుట వలన పొందితిరా? మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మాను సారముగా ఆరంభించి, ఇప్పుడు శరీరానుసారముగా పరి పూర్ణులగుదురా?" ( గలతీ 3:2,3).

"మరణము ఒకని అపరాధ మూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును, నీతి దానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తును ఒకని ద్వారానే యేలుదురు" ( రోమా 5:17).

గలతీలో ఆధారపడు విశ్వాసము యొక్క ప్రాణము చట్టబద్దమైన సొంత ప్రయత్నము యొక్క వంధ్యత్వము చేత దుఃఖకరముగా మార్చబడినది. కాని దేవునికి వందనములు, నీవు క్రొత్తగా కనుగొన్న ప్రభువు మీద ఆధారపడి జీవించుటకు నీవు కొనసాగించినచో గలతీలో ఉన్న ఆ బాధకర స్థితి కార్యములు నీ అనుభవములుగా ఉండనవసరము లేదు.

## క్రీస్తు నాలో నివసించును.

"నేను క్రీస్తుతో కూడ సిలువ వేయుబడియున్నాను. ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" ( గలతీ 2:20) "క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది, గాని మీ ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది. మృతులలో నుండి యేసును లేపిన వాని ఆత్మ మీలో నివసించిన యెడల,

మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావుకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును" (రోమా 8:10,11). "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించినట్లు.." (ఎఫెసీ 3:18).

నీలోనుండు క్రీస్తు యొక్క జీవితము మీద ఆధారపడు నీ విశ్వాసమును నీవు ఇలా చెప్పుట ద్వారా వ్యక్తము చేయువచ్చు, ''ప్రభువైన యేసు నీకు వందనములు, నేను కాని, సమస్తము నీవై ఉన్నావు. ఏమైతే నీవు నాలో మరియు నా ద్వారా ఉన్నావో దానికి నేను నీకు అనుమతి ఇచ్చుచున్నాను" నీ క్రైస్తవ జీవితము యొక్క విస్మయపర్చు సత్యము ఏమనగా దేవుడు నీకు విజయము కొరకైన బాధ్యతను మరొకరైన ప్రభువైన యేసుక్రీస్తుకు మార్చివేయబడినది! నీవు నిశ్చయముగా ఎదుర్కొను జీవితపు శోధనలు మరియు అవకాశములను తీర్చగలగుటకు యేసు మాత్రమే తగినవాడు. క్రీస్తు లేకుండ నీవు ఒక వేదాంతిగా ఉండుట సాధ్యమే, క్రీస్తులేకుండ నీవు ఒక మతప్రచారకునిగా (సువార్తీకునిగా) ఉండుట కూడ సాధ్యమే, కాని క్రీస్తు నీ హృదయములో జీవించకున్నచో నీవు క్రైస్తవునిగా ఉండుట అసాధ్యము.

యేసు మాత్రమే సత్యమైన క్రైస్తవ జీవితమును జీవించగల వ్యక్తి. ఇపుడు తన ఆత్మ ద్వారా అతడు అద్భుత ఆశ్చర్యముగా నీ హృదయములో తన నివాసము ఏర్పరచుకొనెను. నీ కొరకు ఎప్పుడునూ చేయని దానిని అతడు ఇపుడు నీ ద్వారా మరియు నీ కొరకు చేయును. దుర్నీతి ప్రపంచములో నీ నీతిగా అతడు నీతిమంతుడుగా ఉన్నాడు, ఈ శోధనల ప్రపంచములో విజయుడైన అతడు నీ విజయముగా ఉన్నాడు, స్వార్థ ప్రపంచములో ప్రేమయై ఉన్న అతడు నీ ప్రేమగా ఉన్నాడు. విధిగా పునఃరుత్థానము మరియు జీవము అయిన అతడు ఇపుడు నీ సొంత క్రైస్తవ జీవితముగా ఉన్నాడు.

నీ జీవితమును నీవు వినయముగా ప్రభువైన యేసుకు

లభించునట్లు చేసిన అతడు తప్పిపోయిన దానిని వెదకి రక్షించుటకు వచ్చెను. "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" (లూకా 19:19). నీ ద్వారా తప్పిపోయిన ఆత్మలను వెదకి, రక్షించుటకు నీవు ఇపుడు కూడ తనిని విశ్వసించుము. విశ్వాసులు ఇతర ప్రజలకు అతని జీవము యొుక్క ద్వారముగా ఉన్నారని వారు కనుగొన్నపుడు జీవితము నిజముగా ప్రేరేపింపబడి ఆనందమయము అగును.

యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళినప్పటికీ, అతడు నిస్సందేహముగా నీనుండి అతడు తొలగింపబడలేదు అని జ్ఞాపకము ఉంచుకొనుము. భూమి మీద తన శిష్యులను విడిచి వెళ్ళినపుడు అతడు వారికి ఇలా చెప్పెను. "కొంతకాలమైన తర్వాత లోకము నన్ను మరి యెన్నడును చూడదు, అయితె మీరు నన్ను చూతురు, నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు. నేను నా తండ్రియందును, మీరు నాయందును, నేను మీయందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు" (యోహాను 14:18-20).

"నా జీవితములో సత్యమైన మరియు ఆచరణ అగునట్లు దేవుడు క్రీస్తులో నాకు సమస్త ఆధార సాధనములు ఎలా ఇచ్చెను" అని నీవు ఇపుడు అడుగవచ్చు. అది ఒక మంచి ప్రశ్న. అది ఒక మానసిక విశ్వాసము మరియు ఒక అనుభవ విశ్వాసము మధ్య విశాల అగాధమును గుర్తించును. పనిచేయు విశ్వాసము కొరకు నీ లోతైన కోరికను కూడ ఆ ప్రశ్న సూచించును. సాధారణ జవాబు ఏమనగా "క్రీస్తు యొుక్క జయ జీవితము విశ్వాసి ద్వారా వందన సమర్పణ ప్రతి స్పందనలో విడుదల చేయబడినది. సత్యమైన విశ్వాసము ఎల్లప్పుడూ "నీకు వందనములు" అని చెప్పెను.

ఉదాహరణకు క్రీస్తులో నీ రక్షణ విశ్వాసమును నీ పాపములు క్షమింపబడిన దానికి అతనికి కృతజ్ఞతలు చెల్లిస్తూ నీవు వ్యక్తము చేయుట బహుమంచి మార్గము. నీ అవసర సమయములో నీ ఖచ్చిత అవసరముగా అతడు ఉన్న విషయము కొరకు కూడ నీవు అతనికి వందనములు చెల్లించు.

"విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము" (హెబ్రీ 11:6). నీవు అతనిని సంతోషపరచుటకు ఇష్టపడిన సమస్త విషయములలో అతని సమృద్ధి కొరకు ప్రభువైన యేసుకు నిరంతర వందన సమర్పణ కృతజ్ఞతతో నీ విశ్వాస జీవితమును జీవించుము.

ప్రభువైన యేసు క్రీస్తు కొరకు వారి భక్తివలన శ్రమ, హింసలలో భాదింపబడు క్రైస్తవులకు పేతురు రాస్తున్నపుడు అతడు ఇలా హెచ్చరించెను. "నిర్మలమైన మనఃస్సాక్షి కల్గినవారై, మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్టించుడి" (I పేతురు 3:15,16). నీ విశ్వాసము కొరకు హింసలను ఎదుర్కొన్నపుడు ఎలా సహించాలి అనే దేవుని బహిరంగ రహస్యము అక్కడ ఉన్నది. యేసు నీ జీవిత ప్రభువుగా ఉన్నాడని నిశ్చయముగా ఉండుము.

నీవు జ్ఞాపకమునకు తెచ్చుకున్న పాత నిబంధనలోని దేవుని యొక్క పేర్లలో ఒకటి అదోనై. అదోనై అనగా ప్రభువు నా యజమానిగా అతడు ఉన్న భావన. పేతురు విశ్వాసులకు మీ హృదయములలో ప్రభువుగా క్రీస్తును ఉంచుకొనుమని చెప్పి గద్దించునపుడు అతడు నా యజమాని అయిన ప్రభువైన దేవుడు అను ఈ ఉద్దేశ భావనను ఉపయోగించెను.

ప్రభువైన యేసు నీ జీవిత యజమానిగా ఉన్న నీవు అతని నిలకడయైన సహవాసమును ఆనందిచెదవు. అప్పుడు మాత్రమే నీ జీవిత దినదిన అవసరములు మరియు అవకాశములకు నీవు నిజమైన స్వేచ్ఛతో అతనిని విశ్వసించుదువు. పాటల రచయిత జార్జి మాతెసన్ ఇలా వ్రాసెను:

ప్రభువా నన్ను ఒక ఖైదీగా చేయుము,
మరియు అపుడు నేను స్వతంత్రుడిగా ఉందును;
నా కత్తిని నేను బద్దలు చేయుటకు బలవంతము చేయుము, మరియు నేను విజయుడను అవుదును.

ప్రఖ్యాత స్వేచ్ఛా ఉద్దేశమునకు విరుద్ధముగా, నిజమైన స్వేచ్ఛను నేను కోరిన దానిని చేయునా హక్కులో కనుగొనలేము. దానికంటె మేలుగా అది నేను చేయవలసిన దానిని చేయు నా శక్తిలో కనుగొన వచ్చును. అపొస్తలుడైన పౌలు చెప్పిన పదములను గుర్తుచేసికొనుము. "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీ 4:13).

1859 లో దక్షిణ ఐర్లాండులో ఉజ్జీవ సమయమున వేలాది ప్రజలు క్రీస్తు వద్దకు వచ్చిరి. ఆ మారినవారు, పరివర్తన మార్పు చెందినవారు. "విశ్వాసపు తీర్మాణ ఒప్పందము" అను దానిలో సంతకము చేయుటు ద్వారా క్రీస్తుకు వారి వ్యక్తిగత మరియు దృఢ ఒప్పందమును ప్రకటించిరి. ఆ సమయములో అనేక మంది ప్రజలు అలాంటి పునఃరుత్తానుడైన ప్రభువు ద్వారా మారిన జీవిత అనుభవమును కలిగిన ఆ దేశపు నైతిక వాతావరణము నిజముగా మార్చివేయబడి రూపాంతరము పొందినది.

అలాంటి దస్తావేజు పత్రములో సంతకము చేయుట శ్లాఘనీయమైనది. ఏమియులేనప్పటికీ ఒకవేళ ఈ సమయములో అదినీకు సహాయకరముగా ఉన్నది. తరవాతి పేజీలో ఉన్న ఆ దస్తావేజు పత్రము మీద సంతకము చేయుటద్వారా దేవునికి నీ సొంత ప్రత్యుత్తరమైన జవాబును రూఢిగా స్థిర పరచుదువు. "గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమును బట్టి మృతులలో నుండి లేపిన సమాధాన కర్తయగు దేవుడు, యేసు క్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూలమైన దానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోనూ తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగును గాక'' ఆమెన్. (హెబ్రీ 13:20-21).

ఇపుడు నీ సొంత

## విశ్వాస తీర్మాన ఒప్పందము

చేయుటకు సహాయకారిగా దేవుని వాక్య భాగములు ఇవ్వబడినవి.

# నా విశ్వాస తీర్మాన ఒప్పందము

**నేను తండ్రియైన దేవునిని నా దేవునిగా అంగీకరించుచున్నాను.**

"మీరు విగ్రహములను విడిచిపెట్టి, జీవముగలవాడును, సత్యవంతుడునగు దేవునికి దాసులగుటకు దేవుని వైపునకు తిరిగితిరి."

(I థెస్సలోనిక 1:9)

**నేను యేసుక్రీస్తును నా ప్రభువుగా, రక్షకునిగా ఉండుటకు తీర్మానించుకొనుచున్నాను.**

"దేవుడాయనను అధిపతినిగాను, రక్షకునిగాను తన దక్షిణ హస్తబలము చేత హెచ్చించియున్నాడు" ( అపొస్తలుల కార్యములు 5:31)

**నేను పరిశుద్ధాత్మను దేవుని ప్రేమతో నన్ను నింపుటకు స్వీకరించుచున్నాను.**

"ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడి పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది"

( రోమా 5:5)

**నేను దేవుని యొక్క వాక్యమును నన్ను పాలించుటకు అధికారముగా అంగీకరించుచున్నాను.**

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది".

(2 తిమోతి 3:16,17)

**నేను దేవుని ప్రజలను నా ప్రజలుగా ఉండుటకు తీర్మానించు చున్నాను.**

"నీ జనమే నాజనము. నీ దేవుడే నా దేవుడు"

( రూతు 1:16)

## నా విశ్వాస తీర్మాన ఒప్పందము

**నన్ను నేను సంపూర్ణముగా ప్రభువునకు సమర్పించుకొనుచున్నాను.**

"మనలో ఎవడును తన కోసమే బ్రదుకడు, ఎవడును తన కోసమే చనిపోడు. మనము బ్రదికినను ప్రభువుకోసమే బ్రదుకు చున్నాము. చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము"

( రోమా 14:7,8)

**మరియు నేను దీనిని ఉద్దేశపూర్వకముగా చేయుచున్నాను.**

"మీరు ఎవని సేవించెదరో.. నేడు మీరు కోరుకొనుడి. మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము"

( యెహోషువ 24:15)

**మరియు మనః పూర్వకముగా చేయుచున్నాను**

"మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానముననుసరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోనూ, నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు మా మనఃస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే" (I కొరంథీ 1:12)

**మరియు స్వేచ్ఛా స్వాతంత్ర్యముగా చేయుచున్నాను**

"యుద్ధ సన్నాహ దినమున నీ ప్రజలు ఇష్టపూర్వకముగా వచ్చెదరు"

( కీర్తనలు 110:3)


**మరియు శాశ్వతముగా చేయుచున్నాను.**

"క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? "

( రోమా 8:35)

సంతకము : ______________________________

తేదీ : ______________________________




ఇప్పుడు మీరు ఈ పుస్తకానికి
కొనసాగింపుగా వ్రాయబడిన

# విశ్వాసము కొరకైన ఆహారము

అను మరో పుస్తకాన్ని కూడ
చదవాలని మిమ్మల్ని
ప్రోత్సహిస్తున్నాం.

వంటల పుస్తకంలో ఆహార పదార్థాలను తయారుచేసే విధానాన్ని (రెసిపి) చూస్తూ మురిసిపోయి కూడ ఒక వ్యక్తి ఆకలితో చనిపోవడం ఎంత సహజమో, జయజీవితం కోసం బైబిలులో ఇవ్వబడిన రకరకాల పద్ధతులు చూచి మురిసిపోతూ కూడ ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా పోషకాహార లేమితో బాధపడవచ్చు!

మీ చేతినుంచి - తలకు - అక్కడినుంచి హృదయానికి చేరిన దేవుని వాక్యాన్ని జీర్ణంచేసుకోడానికి సహాయపడేందుకు వ్రాయబడిన వాక్యానుసారమైన మార్గదర్శి “విశ్వాసము కొరకైన ఆహారము”

**www.ccim-media.com**